RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17 వసంతంలోకి వ దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239



కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 21 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, మే. 5, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## మాయం కానున్న మూసీ మురుగు..!?

### రూ. 3,100 కోట్లతో రెండు దశల్లో ట్రంక్ లైన్లు..

**హైదరాబాద్,మే,4, తెలంగాణ పత్రిక:** మూసీ నదిలోకి మురుగు ప్రవాహాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ ప్రాజెక్టును చేపట్టింది. రూ. 3,100కోట్లతో రెండు దశల్లో ట్రంక్ లైన్లు నిర్మించనున్నారు. 80 శాతం మురుగు మూసీలోకి చేరుతుండటంతో.. 39 అదనపు ఎస్టీపీలను నిర్మించనున్నారు. నిధుల సమీకరణకు ప్రయత్నిస్తున్నారు. ఉత్తరం, దక్షిణం వైపు ట్రంక్ లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం మూసీ నదిలోకి నేరుగా మురుగు నీరు వదలడం వల్ల శుద్ధి కేంద్రాల లక్ష్యం నెరవేరడం లేదు. ట్రంక్ లైన్లు నిర్మించడం ద్వారా మురుగు నీటిని సేకరించి.. శుద్ధి కేంద్రాలకు తరలించి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతా రు. హైదరాబాద్ నగరవాసులకు ఇబ్బందికరంగా మారిన మూసీ నది మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుం బిగించింది. మూసీ నదిలోకి మురుగు ప్రవా హాన్ని పూర్తిగా నిలిపివేయాలనే లక్ష్యంతో మూసీ నది పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ (ఎంఆర్డీసీఎల్) విస్తృత ప్రణాళికను సిద్ధం చేస్తోంది.



## ప్రధానితో భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ

### ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో సమావేశం

ప్రధాని నరేంద్ర మోదీతో భారత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక, ఉగ్రదాడి అనంతరం దాయాది దేశాన్ని భారత్ అన్ని వైపుల నుంచి దిగ్బంధనం చేస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో పాక్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. దీంతో భారత్ ఎప్పుడు దాడి చేస్తోందనని పాక్ వణికిపోతోంది. మరోవైపు, భారత్ చర్యలపై ప్రధాని మోదీ వరుసగా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్‌తో భేటీ అయ్యారు. శనివారం నాడు నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠితో కూడా మోదీ సమావేశమైన విషయం తెలిసిందే.

## తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని మృతి..

ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో అనారోగ్యంతో తుది శ్వాస
2022 మార్చి 24న హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరణ
సోమవారం జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు
తాత్కాలిక సీజే, న్యాయమూర్తులు, న్యాయవాదుల సంతాపం



**హైదరాబాద్,మే,4, తెలంగాణ పత్రిక:** తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ మాటూరి గిరిజా ప్రియదర్శిని (61) ఆదివారం ఉదయం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఆమె వయసు 61 సంవతరాలు. జస్టిస్ ప్రియదర్శిని భౌతికకాయాన్ని హఫీజ్‌పేటలోని ఆమె నివాసంలో ఉంచారు. అంత్యక్రియలు సోమవారం నాడు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. జస్టిస్ ప్రియదర్శిని మృతి పట్ల హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. 1995లో న్యాయవాదిగా తన వృత్తిని ప్రారంభించిన జస్టిస్ ప్రియదర్శిని, విశాఖపట్నంలో సివిల్, క్రిమినల్, లేబర్ లా, వైవాహిక వివాదాలకు సంబంధించిన కేసులను వాదించారు. 2008 నవంబర్‌లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా జిల్లా జడ్జిగా ఎంపికై న్యాయ సేవలో చేరారు.

## ఆపరేషన్ 'కగార్' ఆగదు...

మావోయిస్టులతో మాటల్లేవ్: తేల్చి చెప్పిన బండి సంజయ్
మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్
ఆపరేషన్ కగార్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టీకరణ
తుపాకీ వీడితేనే మావోలతో చర్చలు సాధ్యమంటున్న తేల్చిచెప్పిన కేంద్రం



**హైదరాబాద్, మే,4, తెలంగాణ పత్రిక:** దేశంలో మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'ను నిలిపివేయాలంటూ కొన్ని రాజకీయ పక్షాలు,పౌర సమాజం నుంచి డిమాండ్లు వస్తున్న వేళ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ఆపరేషన్‌పై స్పందించిన తర్వాత నెలకొన్న రాజకీయ చర్చల నేపథ్యంలో బండి సంజయ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కరీంనగర్‌లోని కొత్తపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్ కుమార్, ఆపరేషన్ కగార్ మరియు మావోయిస్టులతో చర్చల అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు. "తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నవాళ్లతో చర్చలు ఉండవు. వారితో మాటలు లేవు... మాట్లాడుకోవడలు లేవు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. మావోయిస్టులను చట్టవిరుద్ధ సంస్థగా ప్రకటించిందే కాంగ్రెస్‌పార్టీ అని ఆయన గుర్తు చేశారు. నక్సల్స్ హింసాత్మక చర్యల వల్ల ఎంతో మంది రాజకీయ నాయకులు, అమాయక గిరిజనులు ప్రాణాలు కోల్పోయారని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. "కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ సహా ఎన్నో పార్టీల నేతలను మందుపాతరలు పెట్టి చంపారు. అమాయక గిరిజనులను ఇన్‌ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మావోయిస్టులు తీరని శోకాన్ని మిగిల్చారు" అని ఆయన తెలిపారు. ఆయుధాలు వీడితే తప్ప మావోయిస్టులతో చర్చలు జరపబోమని ఆయన తేల్చిచెప్పారు. కొన్ని రాజకీయ పక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌పార్టీలు మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీ పడుతున్నాయని బండి సంజయ్ ఆరోపించారు.రాష్ట్రంలో ఆరుగ్యారంటీలఅమలులో వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ఇలాంటి అంశాలను తెరపైకి తెస్తోందని విమర్శించారు. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డీఎస్ఏ నివేదిక ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.

## మాల్దీవుల అధ్యక్షుడి ప్రపంచ రికార్డ్

### ఏకంగా 15 గంటల పాటు ప్రెస్ మీట్..



ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా ముయిజ్జు ప్రెస్ మీట్
గతంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేరిట రికార్డు
2019లో 14 గంటల పాటు విలేకరులతో సమావేశమైన జెలెన్ స్కీ
ఇప్పుడా రికార్డును బద్దలు కొట్టిన మాల్దీవుల అధ్యక్షుడు


**న్యూఢిల్లీ, మే,4:** ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘ విలేకరుల సమావేశం నిర్వహించిన దేశాధినేతగా మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు సరికొత్త రికార్డు సృష్టించారు. శనివారం జరిగిన ఈ మారథాన్ సమావేశం దాదాపు 15 గంటల పాటు నిర్విరామంగా కొనసాగింది. ఈ అరుదైన ఘనత సాధించిన తొలి ప్రపంచ నేతగా ఆయన నిలిచారు. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం, మధ్యలో ప్రార్థనల కోసం స్వల్ప విరామాలు మినహా ఏకధాటిగా సాగిందని అధ్యక్ష కార్యాలయ వర్గాలు తెలిపాయి. మొత్తం 14 గంటల 54 నిమిషాల పాటు అధ్యక్షుడు ముయిజ్జు విలేకరులతో మాట్లాడారని వారు పేర్కొన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సుదీర్ఘ సమయంలోఎక్కువ భాగం అధ్యక్షుడు వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చారని అధికారిక వర్గాలు వివరించాయి.

## జమ్మూ కశ్మీర్ రాంబన్ జిల్లాలో ప్రమాదం...

## లోయలో పడిన సైనిక వాహనం..

### - ముగ్గురు జవాన్ల మృతి

- అదుపుతప్పి 700 అడుగుల లోయలో పడిన ట్రక్కు
- ఘటనలో ముగ్గురు సైనిక సిబ్బంది అక్కడికక్కడే మృతి
- జాతీయ రహదారి 44పై బ్యాటరీ చష్మా వద్ద దుర్ఘటన



**జమ్మూ,మే,4:** జమ్మూ కశ్మీర్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ముగ్గురు సైనిక సిబ్బంది ప్రయాణిస్తున్న ఆర్మీ వాహనం అదుపు తప్పిలోతైన లోయలో పడిపోవడంతో వారు దుర్మరణం పాలయ్యారు. ఈ దుర్ఘటన రాంబన్ జిల్లాలో ఆదివారం ఉదయం జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళుతున్న సైనిక కాన్వాయ్‌లోని ఒక ట్రక్కు, జాతీయ రహదారి 44పై ప్రయాణిస్తోంది. ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో బ్యాటరీ చష్మా సమీపంలోకి రాగానే డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో ట్రక్కు రోడ్డు పక్కనే ఉన్న దాదాపు 700 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. సమాచారం అందుకున్న వెంటనే సైన్యం, స్థానిక పోలీసులు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం బృందాలు, స్థానిక వాలంటీర్లు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టారు. అయితే, లోయలో పడిన వాహనంలో ఉన్న ముగ్గురు సైనికులు అప్పటికే మరణించినట్లు గుర్తించారు. ప్రమాద తీవ్రతకు వాహనం పూర్తిగా నుజ్జునుజ్జయినట్లు అధికారులు తెలిపారు. మరణించిన వారిని సిపాయిలు అమిత్ కుమార్, సుజీత్ కుమార్, మన్ బహదూర్‌గా గుర్తించారు. వారి మృతదేహాలను లోయ నుంచి వెలికితీసే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు.

## సైబర్ ఉచ్చులో చదువుకున్నవాళ్లే ఎక్కువ..!



**హైదరాబాద్, మే,4, తెలంగాణ పత్రిక:** హైదరబాద్ మియాపూర్‌కు చెందిన 40 ఏళ్ల ఐటీ ఉద్యోగి, ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఓ యాడ్ ద్వారా ట్రేడింగ్ స్కామ్‌కు గురై 38.62 లక్షలు కోల్పోయాడు. వ్యాపారంలో 1.3 కోట్లు లాభాలుగా చూపించినా, అతని ఖాతాలో జమయిన మొత్తం కేవలం 200 మాత్రమే. ఈ కేసును సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.బాధితుడు మొదట ఓ వాట్సాప్ గ్రూప్‌లో చేరాడు. ఈ గ్రూప్‌లో "ప్రియా శర్మ"గా తాను పరిచయం చేసుకున్న యువతి అతనికి ట్రేడింగ్ గురించీ, అధిక లాభాలు పొందే పద్ధతుల గురించీ వివరించింది. ఆమె అతనికి "యాఐ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ" అనే యాప్ ఉపయోగించమని సూచించింది. దీనివల్ల బ్లాక్ ట్రేడ్స్, అప్పర్ సర్క్యూట్ స్టాక్స్ వంటి విషయాల్లో మోహపూరితమైన వ్యూహాలతో అతన్ని పెట్టుబడి పెట్టించేందుకు ప్రోత్సహించిందివాట్సాప్ గ్రూప్‌లో వేరే సభ్యుల ద్వారా ఇచ్చిన టెస్ట్‌మోనియల్స్, స్క్రీన్‌షాట్‌లతో ఆకర్షితుడైన బాధితుడు తొలుత ?50,000 పెట్టుబడి పెట్టి, తరువాత నెమ్మదిగా పెంచుతూ మొత్తం ?14.87 లక్షలు పెట్టాడు. మొత్తంగా అతను తన ఖాతా మరియు భార్య ఖాతా ద్వారా ?38.62 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశాడు.ట్రేడింగ్ జరుగుతున్న సమయంలో ప్రియా అతనికి ?1 కోటి లాభాలు వచ్చాయని చెప్పింది.

## అంబరాన్నంటిన ఎమ్మెల్యే... పుట్టినరోజు వేడుకలు

12లో..

- మిర్యాలగూడ డివిజన్లో పండగ వాతావరణం నెలకొల్పింది
- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కనీవినీ ఎరగని రీతిలో మంగ్లీ టీమ్స్ చే కల్చరల్ ప్రోగ్రామ్స్
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు...సేవా కార్యక్రమాలు స్వీట్, నిత్యవసర సరుకులు,పండ్ల పంపిణీ





## అసమర్థతా.. అసంతృప్తా..?

### మరో 30 మంది అధికారుల బదిలీలు..!

**హైదరాబాద్, మే,4, తెలంగాణ పత్రిక:** పరిపాలన విభాగంలో ఐఏఎస్ లు అత్యంత కీలకపాత్ర పోషిస్తారు. విధానాల రూపకల్పన, వాటిని అమలుచేయ డంలో ఐఏఎస్‌లు ఎంతో ముఖ్యం. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ పరిపాలనలో అనేక మార్పులుచోటు చేసుకుంటున్నాయి. కీలకమార్పు లకు సీఎం రేవంత్ రెడ్డి సర్కారు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవల 20 ఐఏఎస్ అధికారులను ఒకేసారి బదిలీచేయడం ఇందులో భాగమేనని భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిన్నర కావొస్తున్న సందర్భంగా పరిపాలన విభాగంలో ప్రక్షాళ నకు పూనుకున్నట్టు పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనికితోడు త్వరలో నే మరో 30మంది ఐఏఎస్ అధికారులను కూడా బదిలీ చేస్తారని సమాచారం. ఇందులో భాగంగా రాష్ట్రంలోని సగం జిల్లాల కలెక్టర్లకు స్థానచలనం కల్పించే అవకాశం ఉన్నట్టు అధికారవర్గాల నుంచి వస్తున్న సమాచారం. సమర్థత ఆధారంగానే ఐఏఎస్ పోస్టుంగులను ఇవ్వనున్నట్టు ప్రభుత్వం యోచిస్తున్నది.

## యుద్ధం వస్తే 4 రోజుల్లో పాకిస్థాన్ వద్ద.. మందుగుండు ఖాళీ..!

- పాకిస్తాన్ సైన్యంలో తీవ్రంగా తగ్గిన శతఘ్ని ఆయుధ నిల్వలు.
- భారత్‌తో యుద్ధం వస్తే కేవలం 4 రోజులు మాత్రమే పోరాడే సామర్థ్యం
- ఉక్రెయిన్‌కు మందుగుండు ఎగుమతి చేయడంతో పాక్ కు ఈ దుస్థితి
- తగ్గిన నిల్వలతో పాక్ సైనిక వ్యూహాలపై, సంసిద్ధతపై తీవ్ర ప్రభావం




**న్యూఢిల్లీ, మే,4:** పాకిస్తాన్ సైన్యం వద్ద శతఘ్ని ఆయుధాల (ఆర్టిలరీ) నిల్వలు అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోయాయని, ఒకవేళ భారత్‌తో పూర్తిస్థాయి యుద్ధం సంభవిస్తే కేవలం నాలుగు రోజులు మాత్రమే పోరాడగలిగే పరిస్థితి నెలకొందని ఏఎన్ఐ వార్తా సంస్థ నివేదించింది. ఈ పరిణామం పాకిస్తాన్ సైనిక సంసిద్ధతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. పాతబడిన ఆయుధ ఉత్పత్తి కేంద్రాలు, పెరుగుతున్న ప్రపంచ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి చేయలేకపోవడం, ఇటీవల ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున ఆయుధాలను ఎగుమతి చేయడం వంటి కారణాల వల్ల పాకిస్తాన్ ఆయుధ కర్మాగారాలు నిల్వలను తిరిగి భర్తీ చేయడంలో విఫ లమవుతున్నాయని సమాచారం. ముఖ్యంగా, అధిక తీవ్రతతోకూడిన పోరాటం జరిగితే, ప్రస్తుత నిల్వలు కేవలం 96 గంటలకు మాత్రమే సరిపోతాయని అంచనా వేస్తున్నారు. ఈ ఆయుధ నిల్వల కొరత, పాకిస్తాన్ సైనిక సంసిద్ధతపై తీవ్ర ప్రభావం చూపుతో ందని, ముఖ్యంగా భారత్ నుంచి ఎదురయ్యే దాడు లను ప్రతిఘటించే సామర్థ్యాన్ని ఇదిదెబ్బతీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. 2024 మే 2న జరిగిన ప్రత్యేక కార్ప్స్‌కమాండర్ల సమావేశంలో కూడా ఈ విషయంపై చర్చించినట్లు సమాచారం. గతంలోమాజీ ఆర్మీచీఫ్ జనరల్‌ఖమర్ జావేద్ బాజ్వా కూడా భారత్‌తో సుదీర్ఘ కాలం పోరాడేందుకు పాకిస్తాన్‌కు తగినన్ని ఆయుధ నిల్వలు,ఆర్థికస్థోమత లేవని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇప్పటికే పాకిస్తాన్ అధిక ద్రవ్యోల్బణం, పెరుగుతున్నఅప్పులు,తగ్గుతున్న విదేశీ మారక నిల్వలు వంటి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది.



ప్రతి రైతుకు

12లో..

## ఫార్మర్ ఐడీ కార్డు..! నేటి నుంచే రిజిస్ట్రేషన్లు



బిసి కమ్యూనిటీలోని..

12లో..

## ఆరు కులాల పేర్లు మారనున్నాయి..?

# మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేద్దాం: సయ్యద్ రన్ మియా



మఠంపల్లి, మే 4(తెలంగాణ పత్రిక)కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో మేడే వారోత్సవాల సందర్భంగా ఆదివారం సిఐటియు జెండా కోళ్ల,గురువారెడ్డి ఎగరవేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ .రన్‌మియా మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కేంద్రం 4 లేబర్ కోడులను ప్రవేశపెట్టిందని తద్వారా కార్మికులకు నష్టం చేకూర్చిందని మేడే స్ఫూర్తితో లేబర్ కోడుల రద్దుకై మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధ్యక్షుడు భాక్యా సైదా,నరసింహారెడ్డి, ఆకారపు బిచ్చాలు ,దేవదానం, హమీద్,సువార్త, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన కుటుంబ సభ్యులు పరామర్శించిన మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి



తెలంగాణ పత్రిక మే 5 జగిత్యాల జిల్లా ప్రతినిధిఈరోజు జగిత్యాల పట్టణ పరిధిలోని టిఆర్ నగర్ లోని మొన్న రోడ్డు ప్రమాదంలో మరణించిన కొడిత్యాల కృష్ణమూర్తిగారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేసిన మాజీ మంత్రివర్యులు టీ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా వారి వెంట తారకరామా నగర్ 47 మరియు 48 వార్డు ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జెల్ల రవీందర్, షేక్ సిరాజ్, కొండ నాగేంద్ర, కొండ వేణుగోపాల్,చంటి ప్రశాంత్, షేక్ ఇమ్రాన్ ధరూర్ మాజీ ఎంపీటీసీ సురేందర్ మన నేస్తం సభ్యులు, ప్రాంతవాసులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో సహకరించనందున, ఎస్ఐ విధులకు ఆటంకపరిచిన నిందితుడు- అరెస్టు రిమాండ్ తరలింపు




తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 04 :– ఆదిలాబాద్ పట్టణంలో విధులలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్న ఎస్ఐ కి ఆటంకపరచి నా వ్యక్తి గటిక ముఖేష్ ను అరెస్టు చేయడం జరిగిందని. ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్ తెలియజేశారు. మే రెండవ తారీఖున రాత్రి రవీంద్ర నగర్ నందు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్న ఎస్ఐ తో వాగ్వాదానికి దిగి పోలీస్ స్టేషన్లో ఎస్సై విధులు నిర్వర్తించకుండా ఆటంకపరిచిన కేసులో వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఇతనిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 219/25తో అండర్ సెక్షన్ 121 132 బి ఎన్ ఎస్ సెక్షన్లతో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## మే 11న జరిగే మహాసభను విజయవంతం చేయాలి

నర్సంపేట మే 04 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణం యందు సివిల్ సప్లై హమాలీ గోదాం ప్రాంగణం యందు సివిల్ సప్లై హమాలీ కార్మికుల అధ్యక్షులు కొత్తగట్టు నరసింగం ఏఐటీయూసీ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ మే 11 వ రోజు ఉదయం 11 గంటలకి ఏనుమాముల మార్కెట్ ప్రాంగణం యందు ఏర్పాటు చేసిన ఏఐటియుసి జిల్లా మహాసభలకు ప్రతి కార్మికుడు యూనిఫామ్ తో పూర్తి బాధ్యతగా మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు కొత్తగట్టు నరసింగం బక్కెర కిషోర్ ముద్ర బోయిన మహేందర్ మిట్టపల్లి మహేందర్ గండ మల్ల యాగ స్వామి ఇప్పటి కుమారస్వామి కావటి మల్లయ్య రాయరాకుల సతీష్ తుప్పటి వీరస్వామి మిట్టపల్లి వెంకటేశ్వర్లు ఎల్ల బోయిన శ్రీను హనుమకొండ యశోద తదితరులు పాల్గొన్నారు




# కఠోర శ్రమ చేసి లక్ష్యసాధన చేయాలి

## -సమీకృత కలెక్టరేట్ లోభగీరథ మహర్షి జయంతి-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి 04 మే (తెలంగాణ పత్రిక)కఠోర శ్రమ చేసి లక్ష్యసాధనతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహర్షి భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.భగీరథ మహర్షి జయంతి ని పురస్కరించుకొని ఆదివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బీసీ సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు. భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన భగీరథ మహర్షి జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధిస్తే.. వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశారని కొనియాడుతారని కలెక్టర్ అన్నారు.భగీరథుడు, కష్టపడి ఏదైనా సాధించగల మనిషి, ఆయనను ఆదర్శంగా తీసుకుని, మనం కూడా కఠోర శ్రమ చేసి లక్ష్యసాధన చేయాలి. ఆయన దీక్ష, సహనం, పట్టుదల మనందరికీ భగీరథుడిని ఆదర్శంగా తీసుకుని, మనం కఠోర శ్రమ చేసి, పట్టుదల కలిగి, మన లక్ష్యాలను సాధిద్దాం అని



వివరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం, బీసీ సంఘం నాయకులు పోచమ్మల నగేష్, జిల్లా కార్యదర్శి మార్కు నరేష్ సగర, రాష్ట్ర కార్యదర్శి మార్క్ దత్తాత్రి సగర, సంఘ నాయకులు సిద్ధి రాములు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మానేరు తీరాన ఫన్… ఫన్ గా నవ్వుల దినోత్సవం



సిరిసిల్ల టౌన్ మే 4(తెలంగాణ పత్రిక):ప్రపంచ నవ్వుల దినోత్సవం వేళ సిరిసిల్ల మానేరు తీరం హాయిగా నవ్వేసింది. సిరిసిల్ల ఫన్ క్లబ్ ఆధ్వర్యంలో ఫండే ఫ్యామిలీ డే ను ఆదివారం ఉల్లాసంగా ఉత్సాహ భరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.మానేరు తీరం బతుకమ్మ ఘాట్ వద్ద ఆది యోగి యోగ సాధనాలయం, ఇందిరా పార్క్ యోగ సాధన సేవా సమితి, విజ్ఞాన వర్ధిని యోగసాధకులు మహిళ నిత్య యోగ సాధన, బాలల వ్యక్తిత్వ వికాస యోగ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో వేడుక రూపుమున నిర్వహించిన ఈ కార్యక్రమంకు ఉరుకులు, పరుగుల జీవితాలకు భిన్నంగా యోగ సాధకులు ఆరోగ్యాభిలాషులు కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా మానసిక శారీరక సామర్థ్యాన్ని పెంచే విధంగా జట్టు ఆటలు అలాగే వివిధ ఆటలు ఆడారు నాట్యం చేసుకుంటూ , పాటలు పాడుకుంటూ గడిపారు. యోగ ఆచార్యులు మాట్లాడుతూ ఫన్ క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి ముఖము కండరాళ్ళు విశ్రాంతి దొరికేలా, మెదడులో నరాలకి చనిపోయిన ఆక్సిజన్ అందుకునేలా, భావోద్వేగాలను నియంత్రించబడేలా ఉపయోగపడుతుందన్నారు. నవ్వడం వల్ల బిపి, షుగర్ వంటివి అదుపులో ఉంటాయన్నారు. జ్ఞాపకశక్తి ధైర్యము లాంటివి పెరుగుతాయి అన్నారు. వృద్ధాప్యపు ఛాయలు తగ్గుతాయని పేర్కొన్నారు. చిన్న వయసులో రోజుకు 300 సార్లు నవ్వితే యుక్త వయసులో 407 సార్లు మాత్రమే నవ్వుతామని వృద్ధాప్యంలో ఆరుసార్లు మాత్రమే నవ్వుతున్నామని పేర్కొంటూ ప్రపంచంలోనే నవ్వడంలో ఫిన్ ల్యాండ్ మొదటి స్థానంలో ఉందని భారతదేశం వెనుకబడి ఉందన్నారు. అందుకే నవ్వుదాం నవ్విద్దామని సమస్యలను సైతం నవ్వుతూ స్వీకరిద్దామని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ ఆచార్యులు రమేష్, ఉప్పల శ్రీనివాస్, బిల్లా శ్రీకాంత్, లావణ్య, చంద్రకళ, రమేష్, విజయ్, శ్రీకాంత్, రణధీర్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతుంటే విమర్శలా ?

# బిజెపి పై సిరిసిల్ల కాంగ్రెస్ నేతల కౌంటర్

సిరిసిల్ల టౌన్ మే 4 తెలంగాణ పత్రిక జిల్లాలో ఇప్పటివరకు 75 వేల 485 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయని కానీ బిజెపి నేతలకు ఇది కనిపించడం లేదని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు తో కలిసి పేర్కొన్నారు. సిరిసిల్లలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు లు మాట్లాడారు. జిల్లాలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని వారు వివరించారు. ప్రతి మండలంలో ఉన్న మార్కెట్ కమిటీలు ఐకెపి కేంద్రాల ద్వారా వడ్ల కొనుగోలు జరుగుతోందన్నారు. దాదాపు అన్ని గోదాములు కొనుగోలు చేసిన ధాన్యం తో నిండిపోయాయన్నారు. ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సమాచారం సేకరిస్తూ జిల్లా కలెక్టర్ ను సంప్ర దిస్తున్నారని , పర్యవేక్షణ చేస్తున్నారని వెల్లడించారు. బిజెపి నేతలు ఇవేవీ చూడకుండా ఇష్టా రీతిన విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిం చారు. బీసీ కుల గణన గురించి బిజెపి నేతల వ్యాఖ్యలను తిప్పికొట్టారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అభీష్టమైన కుల గణన, ఆ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం దేశవ్యాప్తంగా దీనికి మద్దతు కూడగట్టి జంతర్ మంతర్ వద్ద చేసిన ధర్నా తో బిజెపి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిం దన్నారు. రాహుల్ గాంధీకి ఎక్కడ క్రెడిట్ దక్కుతుందో అనే భయంతో




కుల గణన ను ప్రకటించారే తప్ప వేరొకటి కాదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇప్పటికైనా దేశవ్యాప్తంగా కుల గణనను చేసి చూపెట్టాలని, తాము ఆహ్వానిస్తామని స్పష్టం చేశారు. ఆకునూరు బాలరాజు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెక్ డ్యామ్ నిర్మించిందని, ఆ చెక్ డ్యాములు ఇప్పుడు ఎక్కడ ఉన్నాయో చెప్పాలని నిలదీశారు. రైతుబంధు తమ సామాజిక వర్గ ప్రయోజనం కోసమే ఏర్పాటు చేసుకున్నదని ఆరోపించారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలని, ఇద్దరు కలిసి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడాన్ని ఖండించారు.

# 15 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

**రూరల్ సీఐ కె ఫణిదర్ - రూ 89,160/- నగదు, 13 మొబైల్ ఫోన్లు, ఆరు ద్విచక్ర వాహనాల స్వాధీనం- విశ్వసనీయ సమాచారం మేరకు దాడి, ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 04 :–ఆదిలాబాద్ జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ అసాంఘిక కార్యకలాపాలను నిర్వహించకూడదనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, గత రాత్రి ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మినీ బాలాజీ ఫంక్షన్ హాల్ వద్ద పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయగా పేకాట ఆడుతూ 15 మంది నిందితులు పట్టుబడ్డారని ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్ తెలియజేశారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుండి పేకాట ముక్కలు, రూ 89,160/– నగదు, 13 మొబైల్ ఫోన్లు, ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారి పేర్లు



1. మంద ఆడెల్లు
2. శ్రీరామ్ సంతోష్
3. బరకుంటి రాజు
4. చిట్యాల సంజీవ్
5. బొంగిరి గంగన్న
6. ఎకోండి గంగారెడ్డి
7. కోలా భోజన్న
8. మెంటపు మహేష్
9. కిరణ్
10. బొల్లు నరేష్
11. అంగినేని దినకర్
12. తింగేని పోచన్న
13. ఆకుల సాయి
14. గుంజెలా ప్రద్యుమన్
15. రూట్ల సతీష్

పట్టుబడ్డారని తెలిపారు. వీరిపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు యువత అసాంఘిక కార్యకలాపాలకు, చట్ట వ్యతిరేక పనులకు, వ్యసనాలకు పాల్పడకూడదని విజ్ఞప్తి చేశారు.

# పోతారంలో ముందస్తు బడి బాట

కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 4 :జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం గోతారం గ్రామంలోని పీఎంశ్రీ ప్రాథమిక పాఠశాల పోతారం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతారంలో గ్రామ పెద్దలు,కుల పెద్దలు,మహిళా సంఘ సభ్యులు అందరూ ముందస్తు బడిబాటలోపాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, అందుబాటులో మంచి విద్య ఉండగా ప్రైవేటు పాఠశాలలకు పంపి అనవసరమైన ఆర్థికభారం కలిగించుకోవద్దని అందరం కూడా ప్రభుత్వ పాఠశాలకే మన పిల్లలను పంపుదాం,అని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శ్రీమతి పులి శిరీష హరి ప్రసాద్, మాజీ సర్పంచ్ ధర్మపురి జలంధర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లావణ్య, వివో ఏ తిరుమల ,



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నరహరి, పిఎస్ హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 03: శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ఈ వేడుకలకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధ్యక్షత వహించగా, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆనాడు భగీరథుడు ఘోర తపస్సు ద్వారా అవిశ్రాంతంగా కృషి చేసి ఆకాశ గంగను ఆకాశం నుండి భూమికి తెచ్చాడని పురాణ ఇతిహాసాలలో పేర్కొనబడిందని అన్నారు. ఏదైనా కష్టమైన కార్యం సాధించాలంటే మహర్షి భగీరథుడి కృషిని ప్రస్తావిస్తూ, ఆ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందిగా ఇప్పటికీ పెద్దలు సూచిస్తారని గుర్తు చేశారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో సమాజ హితానికి పాటుపడేందుకు వీలుగా ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా మహనీయుల ఆలోచనా విధానాలతో నేడు మనమంతా ముందుకు సాగితే సమాజం సత్వర అభివృద్ధి సాధించేందుకు, రుగ్మతలు దూరం అయ్యేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సుందరీకరణ పనులకు శంకుస్థాపన



వేములవాడ,మే,4, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ బస్టాండ్ నుండి చెక్ డ్యామ్ వరకు, మిగిలిన బండ్ అభివృద్ధి, సుందరీకరణ పనులకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ. తిప్పాపూర్ నుంచి మూలవాగు ఎడమ వైపు రూ.80 లక్షల తో సుందరీకరణ పనులను ప్రారంభం చేయడం జరిగిందన్నారు.ఒక ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు నేడూ శంకుస్థాపన చేయడం జరిగిందని వివరించారు. రాజన్న ఆలయ అభివృద్ధికి పెద్ద పీట వేశామని ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించామని తెలిపారు. శృంగేరి పీఠాధిపతి సలహాలు సూచనల మేరకే పనులకు శ్రీకారం చేశాము అని వివరించారు. రాజన్న గుడి చెరువులోకి మురుగు నీరు కలవకూడ ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రాకేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించారా? మాజీ మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి… తెలంగాణ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ పై బి ఆర్ ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు సంగారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు స్పందించారు. బడా



కాంట్రాక్టర్లకు వేల కోట్లు బిల్లులు చెల్లిస్తారు కానీ, విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించరా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డిగ్రీ కళాశాలకు దాదాపు రూ. 800 కోట్ల బకాయిలు చెల్లించకపోవడంతో 6 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ఆగన్న కోపంగా మారడంతో విద్యార్థులు మండిపడుతున్నారు. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు వేడుకునే పరిస్థితికి వచ్చిందని ఆయన తెలిపారు. విద్యార్థులు డిగ్రీ కళాశాలలో జైన్ కావాలంటే భయపడుతున్నారని ఆయన తెలియజేశారు. ఇలాంటి అప్పుడు గవర్నమెంట్ స్పందించి తక్షణమే డిగ్రీ విద్యార్థులకు రియంబర్స్మెంట్ చెల్లించాలనిసిందిగా ఆయన కోరారు.

## రాజీవ్ పార్కు సమస్యలు పట్టని అధికారులు



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి….. సంగారెడ్డి లోని రాజు పార్కును అధికారులు పట్టించుకోవడంలేదని సిఐఎం ఏరియా కార్యదర్శి యాదగిరి ఆరోపించారు. సంగారెడ్డి పట్టణంలో కొత్త బస్టాండ్ సమీపంలోని రాజీవ్ పార్కును సమస్యలను ఆదివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పార్కు అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఒకటే పార్కు కాకుండా సంగారెడ్డి పట్టణంలో సుమారుగా 18 పార్కులు ఉంటాయని వాటి సమస్యలు పట్టించుకోకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. సాయి నగర్ 28వ వార్డు లో కూడా హనుమాన్ పార్కు దీనస్థితిలో పడిపోయి ఉన్నాయి పరికరాలు కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎటు చూసినా పార్కులను నిరుపయోగంగా మున్సిపల్ అధికారులు చూడటం లేదని ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ అధికారులు స్పందించి పార్కులు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిని ఉపయోగంలోకి తేవాలని యాదగిరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం ఎక్కడ?

రాజ్యాంగం ఎంత గొప్పదైనా, ఉత్తమమైనదైనా దానిని అమలు చేసే పాలకులు ఉత్తములు కాకపోతే రాజ్యాంగ లక్ష్యాలు నెరవేరవు' అన్నారు డా. బి.ఆర్.అంబేద్కర్. స్వాతంత్రం వచ్చిన తొలినాళ్లలో పాలకులు స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో పాలన సాగించారు. అందుకే మొదటి పంచవర్ష ప్రణాళిక విజయవంతం అయింది. సాగునీటి ప్రాజెక్టులు, కొన్ని భారీ పరిశ్రమలు దేశంలో నెలకొల్పబడ్డాయి. తర్వాతి పదేళ్ల పాటు కూడా కొంత సానుకూల వాతావరణం కొనసాగినా, రాను రానూ అధికారమే లక్ష్యంగా సాగిన రాజకీయాల కారణంగా పాలన గాడితప్పుతూ వచ్చింది. ఎన్నికల్లో గెలుపు కోసం కుల, మత, ధన ప్రభావాలను నాయక శ్రేణి పెంచి పోషిస్తూ వచ్చింది. దీంతో రాజ్యాంగం అనేది అప్రస్తుతమనే భావన పాలక వర్గాలలో బలంగా ఏర్పడిపోతూ వచ్చింది.రాజ్యాంగం అంటే పెత్తనం చెలాయించే సాధనం కాదని అది కేవలం సమాజంలో అసమానతలను చట్టబద్ధంగా తొలగించి నవ జీవనాన్ని క్రమ పద్ధతులలో నడిపే ఒక మార్గదర్శిగా ఉండాలని' అంబేద్కర్ కోరుకున్నారు. కానీ, ఇన్నేళ్ల స్వతంత్ర పాలనలో అత్యధిక సంఖ్యాకులైన సామాన్య ప్రజానీకం ప్రాథమిక అవసరాలైన నివాసం, విద్య, వైద్యాలకు దూరంగా ఉండిపోయారు. ఈ వర్గాల ప్రజల ప్రభుత్వ దయాదాక్షిణ్యాల మీదనే ఆధారపడుతూ అత్యంత దీన స్థితిలో తమ జీవితాలను వెళ్లదీస్తూ రావటం మనం చూస్తున్నాం. మరోవైపు దేశంలోని రాజకీయ పక్షాలు కుటుంబ పాలన, కుల, మత, వర్గ రాజకీయాల పేరుతో రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మలచుకుంటూ ఇప్పుడున్న పరిస్థితిని మరింత దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీల నేతలు భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలు, దేశపు వాస్తవిక స్థితి, బహుళత్వపు విలువల కంటే.. తమ పార్టీ నేతల మనోభావాలకే పెద్దపీట వేస్తూ వారికి పూర్తి విధేయులుగా మారిపోవటం విషాదం. దీంతో ప్రజల సమస్యలను చర్చించాల్సిన చట్టసభలలో ఎలాంటి చర్చలు లేకుండానే దేశ భవిష్యత్తును నిర్ణయించే బిల్లులు అలవోకగా చట్టాలుగా మారిపోతున్నాయి. తమ కళ్లముందే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నప్పటికీ, తాము ఓటు వేసి గెలిపించిన ప్రభుత్వాలను, పార్టీలను సామాన్య ప్రజలు నిలదీయలేకపోవటం ప్రపంచపు అతిపెద్ద ప్రజాస్వామ్యపు బలహీనతగా మారిపోయింది. స్థానిక పాలనలోనూ ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాల్సినంతగా మన పౌరుల చైతన్యం పడిపోవటంతో.. లోకల్ బాడీ ఎన్నికల్లోనూ సీఎం రాజకీయ ప్రచారం చేయాల్సి వస్తోంది. దీంతో కింది స్థాయిలో.. కొత్త నాయకత్వం రావటం లేదు. ఇదీ మన ప్రజాస్వామ్యం.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు నిండినా, రాజ్యాంగంలో పేర్కొన్న స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం వంటివి పేదలు, దిగువ వర్గాలకు అందని ద్రాక్షగానే మిగిలాయి. మరోవైపు, పాలక వర్గాల ఒంటెత్తు పోకడలు, ఏకపక్ష నిర్ణయాలతో.. రాజ్యాధికారంలో తమకు న్యాయమైన వాటా దక్కటం లేదనే అసంతృప్తి దిగువ వర్గాల యువతలో పెరుగుతూ పోతోంది. దేశపు ఉమ్మడి వనరులలో తమ వాటాను తమ కళ్లముందే కార్పొరేట్లకు కట్టబెడుతున్న పాలక వర్గాలను నిలదీయటానికి వారికి వేదికలూ లేకుండా పోతున్నాయి. ఆర్టికల్ 14 సమాజంలో పౌరులందరూ సమానమేనని, ఈ విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి వివక్షత చూపరాదని చెబుతోంది. కానీ, ఇప్పట్లో ఇవేవీ బలహీన వర్గాలకు అందేలా కనిపించటం లేదు. సమాజంలో నేటికీ వారు ఏ హక్కులూ లేని, ద్వితీయ శ్రేణి పౌరులుగానే బతుకుతున్నారు. విద్య, ఉద్యోగాల్లో వివక్షత, ఆదివాసీ, గిరిజనులు హక్కుల విషయంలో గళం విప్పిన కార్యకర్తలను అరెస్టు చేసి జైల్లో పెట్టడం జరుగుతోంది. దీంతో రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛ దిగువ వర్గాల ప్రజలకే లేదా? అనే అనుమానం కలుగుతోంది. ప్రైవేటీకరణ కారణంగా ప్రభుత్వ రంగ సంస్థలు మూతబడటం, అందిన కాడికి అమ్మేసే ప్రక్రియ కారణంగా ప్రభుత్వ ఉద్యోగాలే లేకుండా పోవటంతో విద్య, ఉద్యోగాల్లో న్యాయమైన వాటా కోరే వాతావరణమే నేడు లేకుండా పోతోంది. ఉన్న ఉద్యోగాలనూ ఏళ్ల తరబడి భర్తీ చేయకుండా ఎన్నికల ముందు హడావుడి చేయటమే జరుగుతోంది. దీంతో దిగువ వర్గాలనుంచి చదువుకుని పట్టా పుచ్చుకున్న తొలితరం యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఉపాధి లేని విద్య వారి కుటుంబాలను ఆర్థికంగా మరింత కుంగదీస్తోంది.మరోవైపు మనదేశంలో ఎన్నికలు అనేది అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారుతోంది. చట్టసభలు ధనికుల అడ్డాలుగా మారుతున్నాయి. దర్యాప్తు సంస్థలు నిష్పాక్షికతపై నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రభుత్వ బ్యాంకులనుంచి కార్పొరేట్లు తీసుకున్న రూ. 10.72 లక్షల కోట్ల ఋణాన్ని కేంద్రం మాఫీ చేసిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఎకానమీ రెండేళ్ల నాడు వెల్లడించింది. వీటిలో 85 శాతం రుణాలు కార్పొరేట్ కంపెనీలు చెల్లించాల్సినవే కావటం గమనార్హం. మరోవైపు, 2020–21లో బడా కార్పొరేట్స్ లాభం 5.5 లక్షల కోట్లు, 2021–22లో 9.3 లక్షల కోట్లతో దేశంలో గుప్పెడు మందితో కూడిన ప్రభుత్వ అనుకూల సూపర్ రిచ్ వర్గం బలపడింది. దేశంలోని ఒక శాతంగా ఉన్న ధనిక కుటుంబాల చేతిలో 42.5 శాతం, పది శాతం మంది చేతిలో 74.3శాతం, తొంభై శాతం చేతిలో 25.7 శాతం దేశ సంపద కేంద్రీకృతమైంది. విచిత్రంగా దేశంలో సగం జనాభా మొత్తం సంపద విలువ 2.8 శాతానికే పరిమితమైంది. గత రెండేళ్ల నుంచి ఈ సంపద కేంద్రీకృతం కావటం నిలకడగా సాగుతూనే ఉంది. ఈ ఆర్థిక గణాంకాలు భారత ప్రజాస్వామ్య వ్యవస్థల పనితీరుకు అద్దం పడుతున్నాయి. ధేశ జనాభాకు సరిపడా ఉద్యోగాల కల్పన జరగక నిరుద్యోగం పెరిగిపోతుండగా, ఉన్నత విద్యా సంస్థల్లో చదువుకున్న యువత దేశం విడిచి, శాశ్వతంగా విదేశాలకు వలస పోతోంది. ఈ పరిణామాలను చూసినప్పుడు మన స్వాతంత్ర్యోద్యమం, మనం రాసుకున్న రాజ్యాంగపు లక్ష్యాలు నెరవేరలేదనే నిర్వేదం కలుగుతోంది.చట్టసభల్లో గణనీయమైన మెజారిటీ సాధించిన తర్వాత పార్టీలు, అవి ఏర్పరచే ప్రభుత్వాల వైఖరి సామాన్యులను నివ్వెరపరుస్తోంది. ఒకవైపు అంతులేకుండా సాగుతున్న అధికార దుర్వినియోగం, చాపకింద నీరులా సాగే అవినీతి కారణంగా మన రాజ్యాంగం నిర్మించిన వ్యవస్థలను ఒక్కొక్కటిగా కుప్పకూలి పోయే వాతావరణం దేశంలో ఏర్పడుతోంది. ఈ కీలక సమయంలో మరోసారి రాజ్యాంగం, దాని లక్ష్యాల మీద దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారుతున్న పరిణామాల కారణంగా రాబోయే రోజుల్లో సంభవించబోయే పరిణామాల మీద విద్యాధికులు, సామాజిక కార్యకర్తలు, మేధావులు, విశేషించి పౌర సమాజం సమన్వయంతో కలిసి పనిచేయటమే గాక వర్తమాన సమాజంలో సంభవిస్తున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులపై లోతైనఅధ్యయనం జరగాల్సి ఉంది. రాజ్యాంగ వ్యవస్థల మీద దాడి చేస్తున్న శక్తులను ప్రతిఘటించేందుకు, రాజ్యాంగ వ్యవస్థల జవాబుదారీతనాన్ని పెంచేందుకు.. ఇప్పుడు దేశంలో మరిన్ని కొత్త వేదికలు, సరికొత్త కార్యాచరణల అవసరం మరింతగా ఉంది.

## మహర్షి భగీరథుడు జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్



ఏటూరునాగారం(ములుగు) మే4 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ' శ్రీ మహర్షి భగీరథుడు"హో జయంతి పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రం లో ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో """ శ్రీ మహర్షి భగీరథుడు" జయంతి ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ భగీరథ శ్రీ మహర్షి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగానివాళులర్పించినారు. అనంతరం మంత్రులు పొన్నం, సీతక్క మాట్లాడుతూహో అసాధ్యంహో కానీ పనిని సాధ్యం చేసే ప్రతి మనిషి భాగీరతుడే అని ,పవిత్ర మైన గంగా నదిని స్వర్గం నుండి భూమికి తపస్సు చేసి తిసుకువచ్చిన గొప్ప మహర్షి అనికోనియాడరు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు నలువల శ్రీధర్, జిల్లా ప్రసిడెంట్ కోడిపక రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కురిమిల్ల మహేందర్, కార్యదర్శి కోడిపక మహేందర్, స్టేట్ కమిటి మెంబర్ సోమ వంశీ, జెట్టి పున్నం చందర్, గౌరవ అధ్యక్షులు కోడిపక కట్టయ్య, కనుగల సుధాకర్, నలువల నర్సయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.హో

## మెరుగైన సౌకర్యాలు, వైద్యం అందించడమే ధ్యేయం

### -ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.-శాత్రాజ్ పల్లిలో కోటి 43 లక్షల తోహో ఆర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన



వేములవాడ, మే, 4, తెలంగాణ పత్రిక. ప్రజలకు మెరుగైన కనీస సౌకర్యాలు, వైద్యం అందించడమే ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రాజ్ పల్లిలోహో రూ. కోటి 43 లక్షల తోహో ఆర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ యు పి హెచ్ సి నిర్మాణానికి ఆదివారంహో ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి శంకుస్థాపన చెసి అనంతరం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. శాత్రాజ్ పల్లి చాలా చైతన్య వంతం కలదని, .ఎందరో ప్రభుత్వ ఉద్యోగులను అందించిన చరిత్ర దీనికి గలదని గుర్తు చేశారు. అనాడు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చెస్తూ ముందుకూ పోతున్నామని స్పష్టం చేశారు. శాత్రాజ్ పల్లిలో 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని,హో ఈ ప్రాంతం వైద్యానికి హబ్ గా ఏర్పడుతుందని వివరించారు. ఎవరు అడగకున్నా ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు.హో సైడ్ డ్రైన్ నిర్మాణానికి రూ. 12 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని విప్ తెలిపారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో హెల్త్ సెంటర్ ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంఘు స్వామి, లింగంపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వల్బాపూర్ లో ఘనంగా సాగిన పోచమ్మ బోనాలు... బోనాలతో ఊరేగింపుగా కదిలిన మహిళలు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక,మే 4. వీణవంక మండలం వల్బాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. గౌడ సంఘం మహిళలు ప్రతి ఇంటి నుండి బోనంతో, కుటుంబ సభ్యులు సంతోష సంబరాలతో ఊరేగింపుగా కదిలారు. పోచమ్మ బోనాల ఉత్సవాలతో ఊరిలో పండుగ వాతావరణం తలపించింది. అనంతరం గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ.. మే 11 తేదీన జరగబోయే శ్రీ కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన, కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ గా జరగబోతుందని,గీత కార్మికులందరూ పోచమ్మ బోనాలను ముందస్తుగా జరుపుకోవడం జరిగిందని, గీత కార్మికులందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖశాంతులతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రెసిడెంట్ పెరుమాండ్ల సమ్మయ్య, ఉపాధ్యక్షులు పల్లె స్వామి, దొమ్మటి రాజమల్లు, తాళ్ల పెల్లి సమ్మయ్య, మోటపోతుల లక్ష్మయ్య, బుర్ర రాములు, తాళ్ల పెల్లి శ్రీనివాస్ ( ఆర్టీసీ ), తాళ్లపల్లి మహేందర్, దొమ్మటి శ్రీనివాస్, రావుల రాజు, కొయ్యడ సదానందం, దోమ్మటి రాజు,మోట పోతుల సమ్మయ్య., తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, దొమ్మటి మధుసూదన్, మహిళలు కుటుంబ సమేతంగా సంతోషంగా పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు..!

### - గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారుల పేర్లను డిస్ ప్లే చేయాలి - రెండు నెలల్లో రెండవ విడత ఎంపిక జరుగుతుంది.. ఎవరు నిరాశ చెందవద్దు-రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ ప్రతినిధి, మే 4 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్లు ..ఇల్లు లేని నిరుపేదలకు అర్హులుగా ఎంపిక చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొదటి విడత ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఎవరైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వస్తె తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆదివారం హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి విడతలో ఎంపికైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక లో అవినీతి ఆస్కారం జరిగి అనర్హుల ఎంపిక చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకటికి రెండు సార్లు పరిశీలించిన తరువాత ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక జరగాలని పేర్కొన్నారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పేర్లను గ్రామాల్లో డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. గత పది సంవత్సరాల్లో ఏ గ్రామానికి డబుల్ బెడ్ రూమ్ రాలేదని, ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు ప్రతి గ్రామానికి వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఇళ్లు రాని వారు నిరాశపడాల్సిన అవసరం లేదని రెండు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారుల ఎంపిక ప్రారంభమవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక లో గ్రామాల్లో సయోధ్య లేక ఇబ్బందులు పడవద్దని గ్రామాల్లో అందరూ కూర్చొని అర్హతలో అతిపెదవాడికి ఇల్లు రావాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

## కొనుగోలు సెంటర్ ను సందర్శించిన రాములు యాదవ్



శ్రీరంగాపురం మండలం తెలంగాణ పత్రిక ప్రతినిధి కె మద్దిలేటి మే 4 మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలోని వడ్ల కొనుగోలు సెంటర్ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ సందర్శించారు. ట్రాన్స్పోర్ట్ వాహనాలు రాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని వారితో మాట్లాడారు. అనంతరం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య ను వివరించారు. గత ప్రభుత్వంలో వెయ్యిల కొన్ని మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టిందని తెలిపారు. మండల పరిధిలో రైతుల ప్రతి గింజ కొనుగోలు చేయడం, ట్రాన్స్పోర్ట్ సమస్య రాకుండా చూస్తామన్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలకు రూ. 500 బోనస్ అందిస్తుందని అన్నారు. గత సీజన్లో అందరికీ బోనస్ పైసలు అందాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రేషన్ షాపుల్లో సన్న బియ్యం అందిస్తుందని గుర్తు చేశారు.

## ఘనంగా ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కవంపల్లి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 4:తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని శ్రీ భవాని చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవాలకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు మంత్రోచ్ఛారణల మధ్య దీవెనలిచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్ తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ మాజీ అధ్యక్షుడు మోరపెల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరులో కబ్జాకు గురైన ప్రభుత్వ పాఠశాల స్థలం పై విచారణ...

### కరీంనగర్ జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్ కుమార్..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 4.చల్లూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు ఏర్పాటు చేసిన చిరువ్యాపారుల దుకాణాల విషయంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ పవన్ కుమార్ విచారణ చేపట్టారు. మండలంలోని చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణాన్ని ఆక్రమించి కొందరు వ్యక్తులు షాప్స్ ఏర్పాటు చేసుకున్నారని, దానిపై విచారణ చేపట్టాలని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు రఘునాథరెడ్డి సీఎంఓ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వగా శనివారం జడ్పీ డిప్యూటీ సీఈఓ పవనకుమార్ మండల అధికారులతో కలిసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు దుకాణదారులను విచారించి, 1996వ సంవత్సరంలో జరిగిన ( షాపుల నిర్మాణాల) విషయాలను తెల్సుకున్నట్లు ఉన్నతాధికారులకు నివేదికను అందించనున్నట్లు జడ్పీ డిప్యూటీ సీఈఓ పవన్ కు మార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మేరుగు శ్రీధర్, ఎంఈఓ ఎస్.శోభారాణి, ఎంపీఓ సురేందర్, చిరువ్యాపారులు, పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ పోతుల నరసయ్య...

### మృతుడి కుటుంబానికి 2 వేల ఆర్థిక సహాయం..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 4.వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండి సమ్మయ్య అనారోగ్యం తో మరణించగా విషయం తెలిసిన,మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతిపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి, నివాళులు అర్పించి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తక్షణ సహాయం నిమిత్తం మృతుడి కుమారుడు పవన్ కు 2వేల రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు, ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోతుల సురేష్, బండి శ్రీను, రాచర్ల శ్రీను, కాంగ్రెస్ నాయకులు చింతల హరీష్ రెడ్డి, అనిల్ రెడ్డి,పోతుల మాణిక్యం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా దేశిదారు రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్... ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ విజేందర్

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 04 :– అదిలాబాద్ జిల్లా లోని భోరజ్ మండలం డోల్లర గ్రామ శివారం లో గాంధీనగర్, ఓడ్డెర కాలనీలకు అదిలాబాద్ కు చెందిన సూర. రవి ఎస్/ఓ వెంకటి , చింతల సుజాత భర్త సాయిరాం లు సుమారు 45,720/–విలువ కల్గిన 90 మి.లా పరిమాణం గల (1270) అనుమతిలేని దేశిదారు మద్యం సీసాలను ఆటోలో రవాణా (మహారాష్ట్ర నుండి ) చేస్తూ డోల్లర గ్రామశివారు పట్టుబడినారు. సదరు వ్యక్తులను అరెస్ట్ చేసి జైలుకు తరలించినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రెండ్ల విజేందర్ తెలిపారు. ఈ దాడులలో డి.టి.ఎఫ్ ఇన్స్పెక్టర్ ముత్యం, ఎన్ ఫ్రో ర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ అక్బర్ హుస్సేన్ మరియు సిబ్బంది పాల్గోన్నారు. ఎవరైనా దేశిదారు విక్రయాలు, రవాణా తదితర చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రౌండ్లు, విజేందర్ తెలిపారు.



# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది..!

- గతంలో ఆర్టీసీ వ్యవస్థ నిర్వీర్యమైంది..!!- కార్మికులు సమ్మె బాట పట్టొద్దు- చర్చలకు రండి సమస్యలను పరిష్కరించుకుందాం.- హుస్నాబాద్ లో మీడియాతో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





హుస్నాబాద్ ప్రతినిధి , మే 4 (తెలంగాణ పత్రిక) ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులు సమ్మె జోలికి వెళ్లి ప్రభుత్వానికి నష్టం కలగకుండా చూడాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు తో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులతో కాసేపు ముచ్చటించారు అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని సమస్యల పరిష్కారం కోసం నాతో మాట్లాడవచ్చునని ఆర్టీసీ సంస్థ పరిరక్షణ ,కార్మికుల సంక్షేమం ,ప్రయాణికుల సౌకర్యం మూడింటి పై ప్రధాన్యత ఇస్తున్నామని, ఆర్టీసీ మా కుటుంబం. కుటుంబ పెద్దగా సమస్య పరిష్కారం చేసుకుంటామని సమస్య పరిష్కారానికి మా తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి తెలిపారు ఆర్టీసీ ఉద్యోగులు కూడా మేము చర్చలకు సిద్ధం అన్నారు.ఈనెల 5,6 తేదీల్లో హైదరాబాద్ లోనే ఉంటా ఆర్టీసీ ఉద్యోగులు ఎవరైనా, ఎప్పుడైనా కలవచ్చు మీ సమస్యల పై చర్చించుకోవచ్చునని తెలిపారు. ప్రజా పాలన రేవంత్ రెడ్డి నాయకత్వంలో రవాణా వ్యవస్థ బాగుండాలని కొత్త బస్సులు కొనుగోలు చేశాం , నియామకాలు చేపట్టాం , బాండ్స్ ఇచ్చాం,కారుణ్య నియామకాలు చేపట్టామన్నారు. గత 10 సంవత్సరాలుగా నిర్వీర్యం ఐపోయి ,సమ్మెతో అనేక మంది చనిపోయినా పట్టించుకోకుండా ఒక్క ఆర్టీసీ బస్సు కొనుగోలు చేయకుండా ,ఒక్క నియామకం చేయకుండా ఆర్టీసీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఇప్పుడు ఆర్టీసీ సమ్మె చేస్తామని చెప్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు ఇది ప్రజా పాలన ప్రభుత్వం మీరు మా మంత్రిని ఎప్పుడైనా కలిసి చర్చించి సమస్య పరిష్కారం చేయవచ్చు అని చెప్పారు. ఆర్టీసీ లాభాల బాట పోతున్న సందర్భంలో పాత అప్పులు పాత పీఎఫ్,సి సి ఎస్ బకాయిలు తగ్గిస్తూ రిటైర్మెంట్ రోజు వారి నిధులు వాళ్ళకి ఇచ్చే ప్రయత్నం జరుగుతుందని, ఆర్టీసీ వాళ్లు ఎవరు వచ్చిన చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని, ఆర్టీసీ ఇప్పుడిప్పుడే ముందుకు వెళ్తుండడంతో సమ్మె చేస్తే మూలిగే నక్క పై తాటి పండు పడిన విధంగా చేయవద్దు.కష్టాల నుండి ఆర్టీసీ బయటపడుతుంది. ఇప్పుడిప్పుడే మన సమస్యలు తొలగుతాయని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్న ఆర్టీసీ మనది మన సంస్థను మనమే కాపాడుకోవాలని మీరు ఎప్పుడు వచ్చిన నేను చర్చలు సిద్ధంగా ఉన్నామని మంత్రి తెలిపారు.

# సదాశివపేట లో జైబాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో పాల్గొన్న టిజిఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి

సదాశివపేట, మే 4, (తెలంగాణ పత్రిక): ఈ రోజు సదాశివపేట పట్టణం లోని బసవేశ్వర విగ్రహం వద్ద నుండి బయలుదేరి అంబేద్కర్ విగ్రహం వరకులిజై బాపు జై భీమ్ జై సంవిధాన్‌లి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిటిజిఐఐసి చైర్మన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి రెడ్డి, సి డి సి చైర్మన్ లిగడీల రాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ లు పట్లూరి నాగరాజు, కోవూరు శంకర్ గౌడ్, గుండు రవి, పిల్లోడు విశ్వనాథం పాల్గొని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల ఈరోజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సోదరులకు, అలాగే మహిళలకు రాజకీయ ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తున్నాయని ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్దన్న,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది క్రిష్ట, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, ఆత్మ కమిటీ డైరెక్టర్ లు రాములు గౌడ్, ఆనీస్ సాబేర్, తుల్జారాం,సునంద్ రావు, బిట్ల ప్రేమ్ కుమార్, తుకారాం,కళ్యాణ్ రాజ్, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాహిళా కార్యకర్తలు మైనారిటీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది



# ఉప్పల్ లో ఐఫోకస్ మిషన్ ఆధ్వర్యంలో సూపర్ సండే

## రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 4 (తెలంగాణ పత్రిక) ఉప్పల్ బాగా యాత్ లో ఐఫోకస్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూపర్ సండే కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ తో పాటు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మిక గురువు సద్గురు శివానంద మూర్తి మార్గనిర్దేశంలో వసుదేవ శర్మ నాయకత్వంలో నవంబర్ 21, 2005 నాడు ప్రారంభమైన ఐ ఫోకస్ మిషన్ దిగ్విజయంగా సంతోషకరం. అభినందనలు. విద్యార్థుల్లో ఏకాగ్రత, మహిళల్లో ఆత్మవిశ్వాసం, ఉద్యోగుల్లో సమర్థత, యువతలో చైతన్యం, వ్యాపారుల్లో నైపుణ్యం, మొత్తం మీద సమాజ సాధికారతకు మీరు చేస్తున్న కృషి ఎంతో గొప్పది. ఇక్కడ చెబుతున్న ఏడు అంశాలు.. ఫిట్ నెస్, లర్నింగ్, కెరియర్ ఫ్యామిలీ, స్పిర్చువాలిటీ,పవర్ సర్కిల్ అండ్ పర్సనల్ వెల్ బీయింగ్ అనేవి ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యం. పవర్ ఫుల్ లైఫ్ లీడ్ చేయడానికి, పవర్ ఫుల్ సొసైటీ రూపుదిద్దుకోవడానికి దోహదం చేస్తాయి. ఏవైనా సమస్యలు వస్తే అందరూ రాజకీయనాయకుల వైపు చూస్తున్నారు. రాజకీయ నాయకులకు బాధ్యత ఉన్నట్లే ప్రతి పౌరుడికి బాధ్యత ఉంటుంది.మన రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కుల గురించే అందరూ మాట్లాడుతారు కానీ, ప్రాథమిక విధుల గురించి ఎవ్వరూ మాట్లాడరు. ఎందుకంటే అవి తాను పాటించాల్సి వస్తుంది కాబట్టి. కండ్ల ముందు కనిపించే సమస్యలే.., ఒక్క ప్రయత్నం చేస్తే పరిష్కారం లభించేవే కానీ చాలా మంది మనకు ఎందుకులే అని వెళ్లిపోతారు అని ఆయన అన్నారు.

# పూజారి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందచేత

కామారెడ్డి ,మే 4 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )పూజారి అంత్యక్రియల కోసం వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు ఆర్థిక సహాయం అందజేశారు. దోమకొండ మండల కేంద్రానికి చెందిన మఠం సిద్ధిరాములు మండలంలోని రామేశ్వరపల్లి గ్రామంలో గడ చౌడమ్మ దేవాలయంలో పూజారిగా పనిచేస్తున్నారు. ఆయన అకస్మాత్తుగా మృతి చెందారు. ఆదివారం దోమకొండ మండల కేంద్రంలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. విషయం తెలుసుకున్న రామేశ్వర పల్లి గ్రామానికి చెందిన వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు వారి ఇంటికి వెళ్లి పూజారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం తెలియజేశారు. అనంతరం తమ వంతుగా అంత్యక్రియల కోసం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పూజారి సిద్ధిరాములు మృతి చెందడం ఎంతో బాధాకరమని వారు అన్నారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.



# ఎన్ ఏం డీ సీ పున ప్రారంభించాలని కేంద్ర సహాయ మంత్రిని కలిసిన జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 04 మే( తెలంగాణ పత్రిక)ఈ రోజు (ఆదివారం)హైదరాబాద్ లో కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ ని బీజేపీ తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తో కలసి పాల్వంచ లో ఉన్న ఎన్ ఏం డీసీ (సుల్) ని తిరిగి పునరుద్దరించి కార్మికులకు ప్రత్యక్ష పరోక్షంగా ఉపాధి కల్పించాలి అని వినతి పత్రం ఇవ్వటం జరిగింది.. ఈ దరఖాస్తులు చూసి కేంద్రమంత్రి వెంటనే ఎన్ ఏం డీసీ అధికారులకి ఫోన్ చేసి పునరుద్దరణ కి సాధ్యసాధ్యాలని అడిగి తెలుసుకున్నారు తప్పకుండ పునరుద్దరణ కి కృషి చేస్తాను అని హామీ ఇచ్చిన మంత్రివర్యులు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాకు ప్రాణవాయువు వంటిది ఎన్ఎండిసి ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడానికి భారతీయ జనతా పార్టీ ప్రయత్నిస్తుందని తెలియజేశారు.

# కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే శ్రీ చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల, మాజీ మంత్రి వనమా



కొత్తగూడెం ఆర్ సి మే 4 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే, గురుదక్షిణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ప్రారంభించి, అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు , మాజీ మంత్రివర్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు, మరియు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ చేకూరి కాశయ్య గారు నిబద్ధత గల నిజాయితీ గల నాయకుడని, వారితో కలిసి పనిచేయడం నాకు చాలా సంతోషం అనిపించిందని వారి విగ్రహాన్ని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఏర్పాటు చేసేందుకు నా సహకారం ఉండటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అందరికీ సుపచరితుడు శ్రీ చేకూరి కాశయ్య ని, కొత్తగూడెం నడిబొడ్డులో శ్రీ చేకూరి కాశయ్య, విగ్రహ ప్రతిష్ట ఏర్పాటుకు మాజీ మంత్రి వనమా కృషి అమోఘమని, అధికారులు వద్దన్నా కూడా పట్టు పట్టి శ్రీ చేకూరి కాశయ్య విగ్రహ ప్రతిష్ట కు వనమా, ఈ స్థలాన్ని కేటాయించడం చాలా సంతోషమని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు రుక్మందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగబాబు, గౌస్, హుస్సేన్, మజీద్, బొమ్మిడి రమాకాంత్, బంధుగుల శ్రీధర్, బి . శీను, హైమత్ వినోద్, సురేందర్, ఆవునూరు చంద్రయ్య, దూడల కిరణ్, జానీ, అశోక్, నగేష్, వాసు మల్ల గౌతం తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి సర్కార్ కృషి

## - మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 4: మత్స్యకారుల సంక్షేమం, ముదిరాజుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం దిగువ మానేరు డ్యామ్ (ఎల్.ఎం.డి) తీర ప్రాంతానికి ఉదయం నడకకు వెళ్లినప్పుడుమత్స్యకారులతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా మత్స్యకారుల రోజువారీ దినచర్య, చేపలవేట,అమ్మకాలు, కుటుంబ పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలు, చేపలు పడుతున్నప్పుడు తీసుకుంటున్న జాగ్రత్తలు తదితర విషయాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. చేపల పెంపకం కోసం ప్రభుత్వం జలాశయాలు, చెరువుల్లో చేప పిల్లల్ని వదలడం జరిగిందన్నారు. జల ఆశయాలు చెరువులు కుంటల్లో నీరు ఉండడం వల్ల చేపల సంపద పెరిగిందని ఆయన చెప్పారు. ఆదాయం పెంచుకునే మార్గం మెండుగా ఉన్న చేపల పెంపకంపై మత్స్యకారులు దృష్టి సారించాలని ఆయనకు కోరారు. అలాగే వివిధ వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా మత్స్యకారులు లబ్ధి పొందాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆరోపించారు.గత ప్రభుత్వం పథకాల పేరిట రాష్ట్ర ఖజానను కొల్ల గొట్టిందని, గత పాలకులు చేసిన అప్పులు తీర్చేందుకు తిరిగి అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ వారి సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతున్నదని ఎమ్మెల్యే వివరించారు.

# కోదాడలో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది - రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే జాతీయ కులగణన -- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఆదర్శం - వడ్డెర కులస్తులకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తాం - వడ్డెర కులస్తుల స్మశాన వాటికకు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి - వడ్డెర కులస్తులు చేసిన సహాయం మరిచిపోలేను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి -



కోదాడ : మే 04 (తెలంగాణ పత్రిక ) తెల్లదొరలను ఎదురొడి నిలిచిన తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా వడ్డెర కులస్తులు ఏర్పాటు చేసినటువంటి వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు తమ నాయకుడు రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే నేడు కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో కులగణనకు ఆమోదముద్ర వేసింది అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లపై శాసనసభలో మొట్టమొదటిసారిగా చర్చించింది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ విషయంలో దేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. తాను బీసీ సబ్ కమిటీ చైర్మన్ గా బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేశానన్నారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం తనకు చేసిన సహాయం మర్చిపోలేనని గుర్తు చేసుకున్నారు కోదాడలో వడ్డెర కులస్తుల స్మశాన వాటికకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు తప్పకుండా వడ్డెర కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఓబన్న విగ్రహం కోదాడలో ఏర్పాటు చేయడం అభినందనీయమని విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన నాయకులు ఒంటి పులి గోపయ్య, ఒంటి పులి వెంకటేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, ఎమ్మెల్సీ ఏసు రత్నం, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరీ పేటి జైపాల్, వడ్డెర సంఘం జాతీయ నాయకులు కృష్ణయ్య, రాష్ట్ర నాయకులు ఒంటి పులి గోపయ్య, ఒంటి పులి వెంకటేష్, నాయకులు ఒంటి పులి శీను, బత్తుల ఉపేందర్, చింతల నాగేశ్వరరావు, లింగయ్య, బండ్ల దాసు, చింతల నాగేశ్వరరావు తదితరులున్నారు.

# మోడీ పాలనలో ప్రమాదపు అంచున ప్రజాస్వామ్యం

## - ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా ఉద్యమాలే శరణ్యం

## - ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్




నర్సంపేట మే 04 (తెలంగాణ పత్రిక) బిజెపి మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదం అంచున నిలిచిందని భారత రాజ్యాంగ పరిరక్షించి దేశాన్ని కాపాడడానికి, వినాశనకర విధానాలను వ్యతిరేకిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు కార్యకర్తల కృషి చేయాలని ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కార్యదర్శి పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో వచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలను సమీకరించి ఎక్కడికక్కడ పోరాటాలు చేపట్టాలని కోరారు. ఎంసిపిఐ(యు నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి నియంతృత్వ పోకడలతో మతం పేరుతో రాజకీయాలు చేస్తూ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజలపై భారాలు వేస్తున్నారని నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని దేశభద్రతను ప్రజలను కాపాడడం విఫలం చెబుతున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే పహెల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల దాడి అని అలాగే వ్యవసాయక దేశాన్ని కార్పొరేట్ దోపిడీ దేశంగా మార్చి వేశారని రైతుల కూలీల కార్మిక హక్కులు కాల రాశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో బిజెపి మోడీ పాలన నుంచి దేశాన్ని కాపాడడానికి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని ఎక్కడికి అక్కడ ఆందోళనలు చేపట్టాలని కోరారు. అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంభ బాబురావు నాగెల్లి కొంరయ్య డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం గాజుల వెంకటయ్య ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మాసుక్ ఏఐఎఫ్డిఐఎస్ జిల్లా నాయకుడు మార్త నాగరాజు లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిని శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్యం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 4 (తెలంగాణ పత్రిక)ఉప్పల్ మినీ శిల్పారామం లో శ్రీ నటరాజ నృత్య కళానిలయం గురువు గోకరా శ్రీలత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, స్వాగతం, ఏకదంతాయ,ముద్దుగారే యశోద, జతిస్వరం, జయ జనార్ధన కృష్ణ, అయిగిరి నందిని, పలుకే బంగారమాయెనా , పంచభూతాలు, బ్రహ్మమొక్కటే, అదివో అల్లదిగో, గరుడ గమన, శివ తాండవం, తరంగం జానపద నృత్యాలను కళాకారులూ తనిష్క శర్మ, ధన్విని, వర్షిత, మనోజ్ఞ , లాస్య, హైతిక్ష సాయి, నందిత, శివాని, తన్వి, జోషిక, లక్ష్మి ప్రసన్న, అక్షర, రుత్విక, హైందవి, నిత్య, రాజేశ్వరి, ప్రతియ రెడ్డి, జస్విత, అధ్య మొదలైన వారు ప్రదర్శించారు.

# రైతు కళ్ళలో ఆనందమే షబ్బీర్ అలీ లక్ష్యం

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**



కామారెడ్డి,మే 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా ప్రజలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పెండింగ్ పనుల కోసం ఇరిగేషన్,ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సమీక్ష సమావేశం నిర్వహించడం హర్షణీయమని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల (కాళేశ్వరం ) 20,21,22 ప్యాకేజీ ద్వారా జిల్లాలో సాగు నీరు అందించేందుకు చివరి శ్వాస వరకు పోరాటం చేసైన దాన్ని పూర్తి చేస్తానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ స్పష్టం చేయడం యావత్ రైతాంగం కళ్ళల్లో ఆనందం కలిగించే అంశమన్నారు. కామారెడ్డి జిల్లా రైతులకు సాగునీరు అందించే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్సార్ హయాంలో ప్రారంభించిన పనులు గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 20,21,22 ప్యాకేజీ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తయితే షబ్బీర్ అలీకీ,కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని నిధులు కేటాయించలేదన్నారు.జిల్లాకు చెందిన రైతులకు శాశ్వతంగా సాగు నీటి పరిష్కారం చూపిస్తానని రైతుల కుటుంబాల్లో ఆనందం చూడాల్సిందేనని పట్టుబట్టి జిల్లా రైతాంగం పై మక్కువతో ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇరిగేషన్, అర్థిక శాఖల మంత్రుల సహాకారంతో భూసేకరణ , తదితర బిల్లుల చెల్లింపు కోసం 23 కోట్ల రూపాయలు మంజూరు చేయించి రైతంగానికి తీపి కబురు అందించారన్నారు. ఎత్తిపోతల పథకం పై రైతుల ఆశలు చిగురిస్తున్నాయని జిల్లా సస్యశ్యామలంగా మారుతుందని ఆ ఘనత ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకే దక్కుతుందన్నారు. జిల్లా రైతాంగం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారూ

# ఘనంగాశ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు



వనపర్తి జిల్లా పెబ్బేరు 04 మే (తెలంగాణ పత్రిక) పెబ్బేరు మున్సిపల్ పట్టణ కేంద్రంలో సగర సంఘ కమిటీ, టౌన్ సగర సంఘ కమిటీ ఆధ్వర్యంలో సగరుల కులదైవం అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది . పెద్దలు మాట్లాడుతూ మీ భూమి పైకి గంగను తేవడంలో కఠోర తపస్సు చేసి పరమశివుని మెప్పించి భూమిపైకి తెప్పించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కన్వీనర్ మోడల తిరుపతయ్య, సగర రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక సత్యం, జిల్లా ఉపాధ్యక్షులు మోడల వెంకటేష్, పాల్గొన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో పెబ్బేరు సంఘము కమిటీ అధ్యక్షులు గుంటి రాములు, కోశాధికారి వేముల రాజు, మండల కమిటీ అధ్యక్షులు గుంటి శ్రీనివాసులు, మహిళా సంఘం అధ్యక్షురాలు దమయంతి, కార్యదర్శి సునంద, వారి కార్యవర్గము సంఘ పెద్దలు, బిజెపి రాష్ట్ర నాయకులు వేమారెడ్డి , కాంగ్రెస్ నాయకులు సత్యం , సత్యానంద రెడ్డి , హిందూ జాగృతం సభ్యులు మహిళలు పిల్లలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఇల్లంతకుంట మే 4 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. పాఠశాలలో 2004-2005 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఏకమయ్యారు. పాఠశాలలో తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు తూముకుంట్ల మోహన్ రెడ్డి, సార్ మల్లేశం, ప్రధానోపాధ్యాయులు తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు అంతగిరి బాల పోచయ్య, ఎర్రోజు బ్రహ్మాచారి, చేరాల రాజు, మద్దికుంట కనకయ్యలతోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 10నుండి శ్రీ స్వామి వారి తిరు కళ్యాణమహోత్సవాలు



మఠంపల్లి, మే 4(తెలంగాణ పత్రిక) శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం, సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహా క్షేత్రం నందు శ్రీ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవములు తేదీ 10-05-2025 నుండి 15-05 2025 వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడును. ఇట్టి కల్యాణోత్సవములు సందర్భంగా దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయ్ కుమార్, అర్చకులు, సిబ్బంది శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవముల వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది.

# వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మట్టా దయానంద్



వేంసూరు, మే 04 (తెలంగాణ పత్రిక) వేంసూరు మండలం, లచ్చన్నగూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం 12వ వార్షికోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దళిత యువకుడిపై దాడి అమానవీయం

**- దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ**



చేర్యాల, మే 04 (తెలంగాణ పత్రిక): దేవాలయంలోకి ప్రవేశించాడనే నెపంతో యువకునిపై హిందుత్వవాదులు దాడి చేయడం అమానవీయమని దళిత జర్మలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ అన్నారు. చేర్యాల మండలం వేచరేణి గ్రామ శివారులోని ఎల్లదాసు నగర్ లోని మతిస్థితం లేని అజయ్ కుమార్ అనే యువకుడు తమ ఇండ్ల పక్కనే ఉన్న హనుమాన్ గుడిలోకి ప్రవేశించి స్వామి విగ్రహాన్ని మలినపరిచాడని, విశ్వహిందూ పరిషత్ నాయకులు తమ కార్యకర్తలతో కలిసి ఆ యువకుడి బట్టలూడదీసి రోడ్డుపై ఊరేగించడం దుర్మార్గమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, బిసి, ఎస్టీలు ఆధిపత్య వర్గాలకు వంతపాడే బానిసత్వంలోకి దిగజారుతున్నారని ఈ దాడిలో పాల్గొన్న యువకులే అందుకు సాక్ష్యమన్నారు. ప్రపంచంతో పోటి పడవలసిన యువత మతం మత్తులో మునిగిపోడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మతవిద్వేశాలు భారత జాతిని విడదీసి అంతర్గత యుద్దానికి దారి తీస్తాయేమోనని ఆమే ఆందోళన వ్యక్తం చేశారు. దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి, యువవిజ్ఞాన కార్యక్రమంకు ఎంపికైన విద్యార్థిని

**- కొలకాని అశ్వినికి జ్ఞాపిక,బహుమతి,నగదును అందజేసి. సత్కరించిన 1983-84 కొడిమ్యాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్**



కొడిమ్యాల మే 04.తెలంగాణ పత్రిక. .కోడిమ్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల నుండి ఇస్రోకి ఎంపికైన 9వ తరగతి విద్యార్థిని కోలకాని అశ్వినీ 1983-84 కొడిమ్యాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇస్రో వారి ప్రతిష్టాత్మక యువ విజ్ఞాన కార్యక్రమం-2025కు ఎంపికైన స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థిని కొలకాని అశ్వినిని వారి స్వగ్రామం నాచపల్లిలో ఆదివారం మధ్యాహ్నం అశ్వినికి జ్ఞాపిక,బహుమతి,నగదును అందజేసి..సత్కరించిన 1983-84 కొడిమ్యాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యంను సాధించాలంటే తప్పని సరిగా పాఠశాల స్థాయి నుండే క్రమశిక్షణ,విలువలతో కూడిన విద్యనభ్యసించాలని 1983-84 కొడిమ్యాల పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి %డ% పెద్దపల్లి జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో సైన్స్,గణితం పట్ల మరింత ఎక్కువ శ్రద్ధ చూపి సమాజహిత వినూత్న ఆవిష్కరణలను చేసి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.దేశ వ్యాప్తంగా వేలాది మంది 9.వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ యంగ్ సైంటిస్టు కార్యక్రమానికి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగా వారి నుండి 350 మందిని ఎంపిక చేయగా అందులో మన రాష్ట్రం నుండి ఈ సారి 12 మంది ఎంపికవగా ఇందులో కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి 4 గురు విద్యార్థినిలు ఉండడం హర్షదాయకమన్నారు. ఈ నెల 19 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ హైదరాబాద్ లో అంతరిక్ష సాంకేతికత అనువర్తనాలపైన జరిగే శిక్షణా కార్యక్రమంలో అశ్వినితో పాటుగా పెద్దపల్లి జిల్లానుండి ముగ్గురు విద్యార్థినిలు పి.సాత్విక,పి.సిరివెన్నెల,టి.సాయివర్షితలు కూడా పాల్గోనున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు చెన్నమనేని మహేందర్ రావు మాట్లాడుతూ భవిష్యత్తులో అశ్విని ఉన్నత చదువులకు తనవంతు సహాయ సహకారాలందించనున్నట్టు తెలుపుతూ తక్షణమే కొంత నగదును విద్యార్థినికి అందజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జి.భూమేశ్వర్ కార్యవర్గ సభ్యులు,మహేందర్ రావు,ఎ.జనార్ధన్,కె.గంగాచారి,ఎం.లక్మణాచారి,ఎం.శ్రీనివాస్,కె.గంగరాజం,బి.రమేశ్, విద్యార్థిని తల్లిదండ్రులు లక్ష్మి,లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# జలగం విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



సత్తుపల్లి, మే 04 (తెలంగాణ పత్రిక) సత్తుపల్లి పట్టణంలో గల జలగం పార్క్ నందు మాజీ ముఖ్య మంత్రివ సర్దార్ జలగం వెంగళ రావు జయంతి సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదివారం ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్ సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జలగం అభిమానులు పాల్గొన్నారు..

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- తోటి మిత్రుని కూతురుకి క్యాన్సర్ అని తెలిసి 25 000,రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 04)రాజన్న సిరిసిల్ల బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి హైస్కూల్లో ఈరోజు 2007-2008 సంవత్సరం పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది చాలా రోజుల తరువాత కలుసుకున్న స్నేహితులు స్కూల్ లో చదువుకున్న రోజులు గుర్తు చేసుకొని ఇప్పుడు ఒక్కరికి ఒక్కరు ఎలా ఉన్నారు ఏం చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి సత్యనారాయణ, స్కూల్ యాజమాన్యం, ఆధ్వర్యంలో ఎర్ర నాగార్జున, బూర్గుల మహేందర్, నల్లాల అజయ్, కొండ రోజా, వసుంధర,మనోహర్,నాగరాజు, శ్రవణ్, కుస నాగరాణి, వెంకటేష్, సంతోష్, ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో తోటి విద్యార్థి కొత్తపేట గ్రామం కళ్లెం కాశీరాం, కూతురుకు క్యాన్సర్ తో బాధ పడుతుందని తెలిసి హాస్పిటల్ ఖర్చుల కోసం తోటి విద్యార్థులు అందరు కలిసి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం గా ఇవ్వడం జరిగింది అలాగే క్యాన్సర్ తగ్గి స్నేహితుని కూతురు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాము అన్నారు.

# జీళ్ళచెరువులో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన భూక్యా సురేష్ నాయక్





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 4): కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్ అర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవలే కొద్ది రోజుల క్రితం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన వేముల వినోద్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. అత్యంత నిరుపేద కుటుంబం కావడంతో జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య కోరిక మేరకు అంత్యక్రియలు నిమిత్తం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ స్పందించి క్వింటా బియ్యం, కొంత అర్థిక సహాయం చేశారు. ముందుగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందించారు. వారికి మనోధైర్యం కల్పించి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంద్ర అంజయ్య,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,కూసుమంచి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, జిల్లా నాయకులు పంజాల రాజేష్,కళ్లెం.శేష్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, గ్రామస్థులు వేముల యాదగిరి, అద్దంకి ప్రభాకర్, మాదారపు వీరబాబు, మామిళ్ళపల్లి రామాచారి, వల్లెపు సంగయ్య, కుమ్మరికుంట్ల గురవయ్య, యలమంచి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 4): ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్ కు చెందిన పాల్వాయి సీతారామారావు గారి నూతన గృహప్రవేశం నిన్న రాత్రి జరిగింది. ఈ సందర్భంగా శనివారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి నివాసానికి ప్రత్యేకంగా వెళ్లి వారి కుటుంబ సభ్యులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబం ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నామ వెంట తాళ్లూరు జీవన్ కుమార్, మోరంపూడి ప్రసాదరావు, దనాల శ్రీకాంత్, వడ్డే లెనిన్ చౌదరి, గుడిపూడి సుధాకర్, తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సూతగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి భూమి పూజ



ఇల్లంతకుంట మే 4 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ కోసం నిర్మించతలపెట్టిన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం భూమి పూజ చేశారు. గాలిపెల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్స్ లాబ్ దోహద పడుతుందన్నారు. విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే సైన్సు పట్ల ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. అంతేకాకుండా తల్లిదండ్రులు కూడా ఈ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంత విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ఏ సమస్య ఉన్నా యాప్ ద్వారా తన దృష్టికి వస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తారని ఆయన చెప్పారు.

## రాజుపేటలో నూతన యాదవ సంఘ భవనం ప్రారంభోత్సవం



**- ముఖ్య అతిథిగా యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ హాజరు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 4రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో ఆదివారం రోజున నూతన యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇటీవల నూతనంగా ఎన్నికైన యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ హాజరయ్యారు ఆయనకు రాజుపేట యాదవ సంగం కుల బాంధవులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు అనంతరం దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు ఐక్యతతో ఉండి మనకు కావాల్సిన హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యాదవ కుల బాంధవులు పాల్గొనడం జరిగింది

# కమ్యూనిస్టు యోధుడు 'గురుప్రసాదరావు'కు ఘన వీడ్కోలు

**- భారీగా తరలివచ్చిన సిపిఐ శ్రేణులు, అభిమానులు**

**- జనసందోహం నడుమ గురుప్రసాద్ అంతిమ యాత్ర**

**- వైద్యవిద్యార్థుల పరిశోధనకు భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత**

**- నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, మంత్రి తుమ్మల**

**- ఉత్తమ కమ్యూనిస్టు, మానవతావాది గురుప్రసాద్ : కూనంనేని అమరనేతల ఆశలకు అనుగుణంగా నడుచుకోవాలి : తుమ్మల**







కొత్తగూడెం టౌన్ మే 3 ( తెలంగాణ పత్రిక)సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు యోధులు, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావుకు సిపిఐ, ప్రజాసంఘాల శ్రేణులు, అభిమానులు, న్యాయవాదులు ఘన వీడ్కోలు పలికారు. 93 ఎడ్ల గురుప్రసాద్ వృద్ధాప్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని తన బంధువుల గృహంలో మృతి చెందాగా అయన భౌతికకాయాన్ని ఆదివారం పార్టీ శ్రేణులు, ప్రజల సందర్శనార్థం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'కు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు బి అయోధ్యతోపాటు పలువురు ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వై ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కూనంనేని మాట్లాడారు. గురుప్రసాద రావు ఉత్తమ కమ్యూనిస్టు అని, తన తుది శ్వాస వరకు ప్రజా సేవకే అంకితమయ్యారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని, ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణం, విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేశారని, అనేక మందిని నాయకులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టు పార్టీకి అందించారన్నారు. న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని, మానవతా వాదిగా నిస్వార్థంగా పేదవర్గాల సేవలందించాడని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కొత్తగూడెం, పరిసర మండలాల్లో రాజాకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి గురుప్రసాద్ అని, ప్రజాఉద్యమాలతో కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను, జిల్లా ప్రతిష్టను పెంచిన వ్యక్తి గురుప్రసాద్ అని, ఎలాంటి పదవులను ఆశించకుండా కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి చేశారని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలను తీరని లోటని, అమర నేతల ఆశయాల సాధన దిశగా ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. అనంతరం శేషగిరిభవన్ నుంచి కొత్తగూడెం వైద్య కళాశాల వరకు జనసందోహం నడుమ అంతిమయాత్ర జరిగింది. కుటుంబ సభ్యుల కోరిక మేరకు గురుప్రసాద్ భౌతికకాయాన్ని వైద్యవిద్యార్థుల పరిశోధన నిమిత్తం కొత్తగూడెం వైద్య కళాశాలకు అప్పగించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, తాటి వెంకటేశ్వర్లు, పాకలపాటి పెద్దబ్బాయి, ప్రముఖ వైద్యులు రమేష్ బాబు, రామ్మోహనరావు, పట్టాభి, లాయర్స్ అసోసియేషన్ నాయకులు లక్కినేని సత్యనారాయణ, రాధాకృష్ణ, కోటం రాజు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జున్ రావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వి పూర్ణదందర్ రావు, కందుల భాస్కర్, భూక్యా దస్రు, గెడ్డాడు నగేష్, కొమారి హన్మంతరావు, మునిగడప వెంకటేశ్వర్లు, రాహుల్, ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, కె రత్నకుమారి, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు వున్నారు.

# శ్రద్ధ డి అడిక్షన్ - రిహాబి లిటిషన్ సెంటర్ ను తనిఖీ చేసి సీజ్ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే4 ( తెలంగాణ పత్రిక నల్గొండ జిల్లాకు చెందిన 33 సంవత్సరాల పాండు నాయక్ అనే రోగి మరణించిన సంఘటన నేపథ్యంలో వచ్చిన వార్తల ఆధారంగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఉమా గౌరీ మరియు జిల్లా మహిళా అభివృద్ధి మరియు బాలల సంక్షేమ శాఖలకు చెందిన అధికారుల బృందం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని పర్వతాపూర్, మేడిపల్లి (వి %డ% ఎం), మల్లికార్జున నగర్‌లోని డోర్ నం. 1-83 వద్ద ఉన్న శ్రద్ధా డీ-అడిక్షన్ సెంటర్ %ఢ% రిహాబిలిటేషన్ సెంటర్‌ను తనిఖీ చేసింది. ఈ కేంద్రాన్ని అనుమతులు లేకుండా శ్రీ మధు కుమార్ కొర్లపాటి నిర్వహిస్తున్నట్లు తేలింది. ఇతనికి ఎటువంటి వైద్య అర్హతలు లేవు. తనిఖీలో ఈ కేంద్రం అవసరమైన అనుమతులు లేకుండా నడుస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. తనిఖీ సమయంలో కేంద్రంలో మొత్తం 17 మంది రోగులకు అనధికార వ్యక్తులచే చికిత్స జరుగుతున్నట్లు గుర్తించారు. వెంటనే వారి తల్లిదండ్రులు/సంరక్షకులను సంప్రదించి, రోగులను వారికి అప్పగించారు. అందులో ఇద్దరిని వారి కుటుంబ సభ్యుల సమ్మతితో ఇతర అనుమతిప్రాప్త కేంద్రాలకు తరలించారు. అర్హత కలిగిన వైద్యులు ఉన్నారని తప్పుడు ప్రచారం చేస్తూ, వ్యసనం, మానసిక ఆరోగ్య సమస్యలు లేదా శారీరక గాయాల నుండి కోలుకోవడానికి పేషెంట్లకు మందులు, ఇంజెక్షన్లు ఇవ్వడం ద్వారా బెడ్‌లతో కూడిన సౌకర్యంలో చికిత్స అందిస్తున్నట్లు గుర్తించారు. ఇది అనధికారికంగా క్లినిక్/ఆసుపత్రిగా నడుస్తోంది.లి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రూల్స్, 2013లోని రూల్ 8(2)(9) (%+.ా.వీ.ా%. నం.129, తేదీ: 08.08.2013)లి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టంలోని సెక్షన్లు 9, 11, 12(2) ఉల్లంఘించి, రిజిస్ట్రేషన్ లేకుండా డీ-అడిక్షన్ సెంటర్ నడపడం, అర్హత కలిగిన వైద్య నిపుణులు లేకపోవడం, అలాగే శిక్షణ పొందిన డాక్టర్లు లేదా నర్సింగ్/పారామెడికల్ సిబ్బంది లేకుండానే ఈ కేంద్రం నిర్వహించడం జరిగింది. పై వాస్తవాల ఆధారంగా, అనధికార మరియు చట్టవిరుద్ధ వైద్య పద్ధతుల వల్ల ప్రజా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు, శ్రద్ధా డీ-అడిక్షన్ సెంటర్ %ఢ% రిహాబిలిటేషన్ సెంటర్‌ను, శ్రీ మధు కుమార్ కొర్లపాటి నిర్వహణలో ఉన్న ప్రాంగణాన్ని తక్షణమే సీజ్ చేయడం జరిగింది. ప్రజలు ఇలాంటి అనధికారిక కేంద్రాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అర్హత కలిగిన వైద్యులు మరియు రిజిస్టర్డ్ సంస్థలను మాత్రమే ఆశ్రయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఉమా గౌరీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (కీసర డివిజన్) డా. సత్యవతి, జిల్లా మహిళా అభివృద్ధి మరియు బాలల సంక్షేమ శాఖ సీడీపిఓ స్వాతి, సూపర్వైజర్ వెంకటేశ్వర రెడ్డి , సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో పర్యటించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

**- పలు శుభకార్యాలకు హాజరు తో పాటుగా పలు కుటుంబాలకు ఆత్మీయ పలకరింపు**





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 4): ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా ఆయన స్థానిక నాయకులతో కలసి పలు శుభకార్యాలకు హాజరు కావడం తో పాటుగా పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామం లో జరిగిన మండల పార్టీ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు మనవడు పంచకట్టు వేడుకకు హాజరై చిన్నారి టనిష్ ను ఆశీర్వదించారు అలానే ఖమ్మం నగరం లో ఓ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కిలారి రాంబాబు, కనకమేడల సత్యనారాయణ మనవడు, కిలారి ఉదయ్, రమ్యకృష్ణ ల కుమారుడు కిలారి వేద విక్షిత్ పంచకట్టు వేడుకకు ఎంఎల్సీ తాతా మధుసూదన్ తో కలసి హాజరై చిన్నారి వేద విక్షిత్ ను ఆశీర్వదించారు అనంతరం గొల్లగూడెం రోడ్డు హనుమాన్ నగర్ లో వనమా రమాదేవి నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు అలానే ఇటీవల మరణించిన యూటీఎఫ్ వ్యవస్థాపక సభ్యులు రావెల రాఘవయ్య నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యా రంగం లో ఆయన చేసిన సేవలను నామ గుర్తు చేసుకున్నారు. అక్కడ నుండి నెహ్రూ నగర్ కు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు కేవీ రత్నం నివాసానికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. వారి నివాసానికి వచ్చిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ను కేవీ రత్నం పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, తాళ్లూరి జీవన్ కుమార్, కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, కమల, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల ప్రసాద్, రావూరి శ్రీనివాసరావు, మొండితోక జయకర్, కనుమూరి వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, స్వామి, బాణాల వెంకటేశ్వర్లు, కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, గారపాటి సూర్యనారాయణ అనురాధ, మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, ముత్యాల వెంకట అప్పారావు, నంబూరు సత్యనారాయణ, దనాల శ్రీకాంత్, దనాల శ్రీను, వడ్డే లెనిన్ చౌదరి, గుడిపూడి సుధాకర్, తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, కొడకంటి ఆంజనేయులు, ముదిగొండ మీగడ శ్రీనివాస్ యాదవ్, దానియాకుల వీరాస్వామి, పోట్ల రవి, పంది శ్రీను, భిక్షం, వెంకటేశ్వర్లు, నవీన్తన్నీరు రవి, బత్తుల శ్రీనివాసరావు, వాకదాని కోటేశ్వరరావు, సుధాకర్ చారి చిత్తారు ఇందుమతి, బిఆర్ఎస్ యువజన నాయకులు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారూక్, రాజా మౌర్య చంద్ర తదితరులు పాల్గొన్నారు


## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితురాలికి రేషన్ పంపిణీ

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మే 4నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నరసయ్యగూడెంలో నివసిస్తున్న క్యాన్సర్ బాధితురాలు నన్నేపంగ కమలమ్మకు లయన్స్ క్లబ్ నేరేడుచర్ల తరఫున మానవతా దృక్పథంతో సహాయం చేయడం జరిగింది. క్లబ్ సీనియర్ సభ్యులు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి ఆర్థిక సహకారంతో కమలమ్మకు నెలకు సరిపడే కిరాణా మరియు బియ్యం అధ్యక్షులు జీలకర్ర రామస్వామి గారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి జోన్ చైర్ పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు పేదలకు తోడుగా నిలుస్తుంది. కమలమ్మ కుటుంబానికి అవసరమైనంతవరకు మేము అండగా ఉంటాం,అని వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, సుంకరి క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, సభ్యులు లాయర్ విశ్వనాథం, చిలక రాజు, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు..



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల ప్రతినిధి, మే 04, ( తెలంగాణ పత్రిక): సప్తమి తిథి (భాను సప్తమి) పర్వదినం పురస్కరించుకొని ఆదివారం శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ భాను సప్తమి చాలా దివ్యమైన రోజుని ఆదివారం సూర్యునికి సంబంధించిన పర్వదినం సందర్భంగా సూర్యుని కొలిచిన వారికి గొప్ప యోగవంతమైనదిగా భావిస్తారు. ఈ రోజు స్నానం, దానం, జపం, హెూమం లక్ష రెట్ల ఫలితం ఇస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయన్నారు. ఆవుపాలతో చేసిన పరమాన్నం సూర్య దేవుడికి నివేదన సమర్పించారు. నవగ్రహాలకు అధిపతి సూర్య భగవానుని అనుగ్రహం ఉంటే ఎవరికైనా అసాధ్యమైనది ఉండదని, సూర్యారాధనతో విద్యా, వ్యాపారాభివృద్ధి, ఉద్యోగం, వివాహం, సంతానం, మనఃశ్శాంతి కలుగుతుందని లభిస్తుందనీ ఆలయ అర్చకులు భాను సప్తమి యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఫౌండర్ , ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర్ పెద్ది శ్రీనివాస్, శ్రీధర్, శశిభూషణ్, నాగేశ్వర్, రమేష్, పురుషోత్తం పలువురు పాల్గొన్నారు.



# పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం విడిచిపోవాలి

**- అక్రమంగా ఉన్న పాకిస్తాన్, జాతీయులపై కార్డన్ సెర్చ్ నిర్వహించాలి.**

పెద్దపల్లి ప్రతినిధి మే 04 ( తెలంగాణ ప్రతినిధి ) భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని కమాన్ చౌరాస్తాలో పాకిస్తానీ దిష్టిబొమ్మ దగ్ధంచేశారు అనంతరం.బిజెపి పట్టణ అధ్యక్షులు పేంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ, గత నెలలో కాశ్మీర్ లోని పాహల్గామ్ లోపాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసింది మరియు వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరింది. ఈ నిర్ణయం 2025 ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చింది. పర్యాటక వీసా, వ్యాపార వీసా మరియు ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది.ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని భారతదేశం ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులను కోరింది.భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసినది కావున భారతదేశం నుండి వెళ్ళిపోవలసి ఉంటుంది, ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా,అలాగే మన



పెద్దపల్లి ప్రాంతంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే పోలీస్ వారు గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని పెద్దపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కోరుకుంటున్నమన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగేడా రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్ రాజాం మహంత కృష్ణ కలవల శ్రీనివాస్ రెడ్డి ఎర్రోళ్ల శ్రీకాంత్ పడాల శ్రీధర్ గుడ్ల సతీష్ పడాల శ్రీను మామిడి ఉమేష్ బొడ్డుపల్లి అంజి మోడీ సతీష్ వేణు మధుకర్ అంజి శివ సాయి సురేందర్ మహేష్ కుమార్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేత కార్మికుల ఆత్మహత్యలు బాధాకరం

**- బత్తుల విఠల్ కుటుంబాన్ని ఈ ప్రభుత్వం ఆదుకోవాలని**

**- బీ ఆర్టి యు జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ డిమాండ్**

సిరిసిల్ల టౌన్ మే 4 (తెలంగాణ పత్రిక) మాది ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకొనే కాంగ్రెస్ ప్రభుత్వం మరి నేతన్నల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయో చెప్పాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేత కార్మికులకు ఉపాధి కరువై ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. నేత కార్మికులకు నిరంతరం ఉపాధి కల్పిస్తామని గొప్పలు చెప్పడం తప్ప చేసింది ఏమీ లేదని అన్నారు. సిరిసిల్లలో ఇంతమంది ఆత్మహత్యలు చేసుకుంటే చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిరిసిల్లకు వచ్చి కూడా నేతన్నల కుటుంబాలను పరామర్శించకపోవడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో నేతన్నలకు నిరంతర ఉపాధితో పాటు వారి సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి కుటుంబాలకు అండగా నిలిచి నేతన్నలకు మనోధైర్యం కల్పించిన



గొప్ప మనసున్న నాయకులు కెసిఆర్. కేటీఆర్ నని అన్నారు. ఆకలి చావులు ఆత్మహత్యలు లేకుండా చేసిన ఘనత కెసిఆర్ కేటీఆర్ దేనని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నేత కార్మికులకు నిరంతరం ఉపాధి కల్పించి మెరుగైన కూలి వచ్చే విధంగా కూలీ నిర్ణయించి ఆత్మహత్యలు లేకుండా చూడాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిన్న అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న బత్తుల విఠల్ కుటుంబాన్ని పరిమర్శించి వారి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలుపడం జరిగింది. వీరివెంట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దూస వినయ్. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బత్తుల రమేష్ ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల అ"పూర్వ" కలయిక...

**- 15 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు**

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మే 4తల్లీ,తండ్రీ,గురువు దైవంతో సమానమని అంతటి గురువులను కలుసుకోవడం సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బిక్షమయ్య, కరీం,ఉమాశంకర్,చిన్నయ్య, చంద్రశేఖర్,వెంకట్ నారాయణ నాయక్,సువర్ణ,కాటయ్య, వెంకట మహేష్,శ్రీనివాస్,శ్రీను, శంకర్ నాయక్,ఎండి హసీన్, విజయ్ కుమార్,చైతన్య, లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా తల్లిదండ్రులు మొదటి గురువులైతే,విద్యను బోధించిన గురువు రెండవ గురువని,నవ మాసాలు మోసి కనీ పెంచితే,భాహ్య ప్రపంచానికి క్రమశిక్షణ,మంచి నడవడిక ఎలా ఉండాలో తెలియజేసేది గురువు అని, జీవితంలో మరపురాని రూపం బాల్యం అని అలాంటి బాల్యంలో చదువు చెప్పిన గురువులను సన్మానించడం గొప్ప విషయమని అన్నారు.పదిహేను సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు చిరునవ్వులతో,ఆత్మీయ



పలకరింపులు,ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.వివిధ వృత్తులలో ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు.తమ విద్య, వైవాహిక,ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి తెలుసుకొని, ఆనందోత్సాహాలతో గడిపారు.ఈ కార్యక్రమములో అధ్యాపకులతో పాటు 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాల గొప్పతనాన్ని గుర్తుచేసుకున్న విద్యార్థులు

మందమర్రి టౌన్ మే 04 (తెలంగాణ పత్రిక) ఆత్మీయ కలయికతో పూర్వ విద్యార్థులు ఘనంగా సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ . సింగరేణి పాఠశాల గొప్పతనాన్ని గుర్తు చేసుకున్న విద్యార్థులు మందమర్రి పట్టణంలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో చదువుకొని 1999 -2000 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు తమ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ ను అత్యంత ఘనంగా ఆదివారం రోజున మందమర్రి సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించుకున్నారు. ఎక్కడెక్కడో ఉన్న విద్యార్థులు తమ ఆత్మీయులను కలవడానికి ఆత్రుతగా ఆదివారం రోజున వారి పాఠశాలకు చేరుకున్నారు. గురువులు కూడా వారి విద్యార్థుల బాగోగులు తెలుసుకోవడానికి వారికి ఆశీస్సులు అందించడానికి పాఠశాలకు చేరుకున్నారు. గురువులకు వందనాలు తెలుపుతూ వారిని ఘనంగా సత్కరించారు. సింగరేణి పాఠశాలలో చదువుకొని 25 వసంతాలు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించారు .సింగరేణి పాఠశాల




గొప్పదనాన్ని,వారు చదువుకున్న నాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ అందరూ ఆహ్లాదంగా ఆనందంగా గడిపారు. వీలున్న ప్రతిసారి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవాలని వారు తీర్మానం చేసుకున్నారు.

# నర్సంపేట మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

నర్సంపేటమే 04 (తెలంగాణ పత్రిక) జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గల పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఇటీవల అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసినట్లు తెలిపిన నేపథ్యంలో, మార్కెట్‌లో అధికారులు, రైతులు తీసుకుంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు రైతులు టార్పాలిన్ కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి, పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ధాన్యం నాణ్యత, రైతుల అవసరాలు, డబ్బు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారుల కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలలో ప్యాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు, తాగునీరును అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను,



ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, కార్యదర్శి జి.రెడ్డి, తహసీల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మట్టా దయానంద్..

వేంసూరు, మే 04 (తెలంగాణ పత్రిక) వేంసూరు మండలం, కల్లూరుగూడెం గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర లక్ష్మణ హనుమ, వినాయక,లక్ష్మీ నృసింహ ధ్వజ నాభిశిల, ముత్యాలమ్మ, జీవయంత్ర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# గో మహా హారతి కార్యక్రమానికి హాజరైన మద్దిశెట్టి

సత్తుపల్లి, మే 04 (తెలంగాణ పత్రిక) విశ్వ హిందూ మహాసంఘ్ ఆధ్వర్యంలో జరిగే గో మహా హారతి కార్యక్రమానికి విశ్వ హిందూ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు తన టీమ్ తో హాజరైనారు.



# సిపిఐ సీనియర్ నాయకుడు ఆళ్ల గురు ప్రసాద్ రావు మృతికి సిపిఎం సంతాపం

**- నివాళులర్పించిన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్**

కొత్తగూడెం టౌన్ మే 4( తెలంగాణ పత్రిక)ప్రముఖ న్యాయవాది సిపిఐ సీనియర్ నాయకులు ఆళ్ల గురు ప్రసాద్ రావు మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలియజేసింది. గురు ప్రసాద్ రావు భౌతిక కాయానికి పూలమాలవేసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతప సభలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదిగా పేదల పక్షాన పని చేశాడని ఆయన కొనియాడారు. సిపిఐ రాష్ట్ర నాయకులు పనిచేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారని ఆయన అన్నారు. గిరి ప్రసాద్ రావు మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి పేదలకు నష్టమని ఆయన అన్నారు.నివాళు




లర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు రామ్ చరణ్ ఉప్పెర్ల ప్రశాంత్ ఉన్నారు.

# ప్రతి మహిళ కాసాని లక్ష్మీ వలె ప్రజా పోరాటాలు సిద్ధం కావాలి..

**- కామ్రేడ్ కాసాని లక్ష్మి ఎనిమిదో వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు కున్సోత్ ధర్మ**


సుజాతనగర్ మండలం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4సుజాతనగర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కాసాని లక్ష్మీ 8వ వర్ధంతి సభ కాత్రాల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది ఈ సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ లేని రోజుల్లో 1980 ఆ ప్రాంతంలో మహిళలను కాసాని అయిలయ్య సహచర్యంలో కూలీలు పోరాటం సారా వ్యతిరేక పోరాటంలో మహిళలను సమీకరించి ఆనాటి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా పోరాడిందని కామ్రేడ్ కాసాని అయిలయ్య1980లో జరిగిన వ్యవసాయ కూలీల పోరాటంలో ఆనాటి ప్రభుత్వం కాసాని జైల్లో వేస్తే అమరజీవి కామ్రేడ్ కంగాల బుచ్చయ్య గారి సహకారంతో అమరజీవి కామ్రేడ్ కాసాని లక్ష్మీ కంగాల బుచ్చయ్య ఇద్దరు కలిసి ₹90 రూపాయలకు ఉన్న కూలిని 110 రూపాయలు పెంచే వరకు పోరాటం చేసి విజయం సాధించారని కాసాని లక్ష్మి ఎంపీటీసీగా సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ సర్పంచ్ గా ఆనాడు నోటువేయండి ఓటేయండి అనే నినాదంతో తమ జోలిలో 2 లక్షల రూపాయలు ప్రజలు జోలలో వేసి ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేసి 412 ఓట్లు మెజారిటీ తో గెలిపించుకున్నారని సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ అభివృద్ధిలో భాగస్వామ్యం అని కామ్రేడ్ కాసాని లక్ష్మఅభివృద్ధి అదేవిధంగా అనేక పరిశ్రమలు రావటానికి కృషి చేశారని కామ్రేడ్ కాసాని లక్ష్మీ మరణం ఈ ప్రాంతానికి తీరని లోటని కామ్రేడ్ లక్ష్మీ సర్పంచ్ గా ఉంటూనే 2017 మే 4న గుండెపోటుతో మరణించారని వారి




ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా కాసాని లక్ష్మీ ఆశయాలను లక్ష్యాలను ముందుకు తీసుకుపోయి వారికిచ్చే నిజమైన ఘనమైన నివాళులు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు రేపాకల శ్రీను పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కార్యదర్శి వర్గ సభ్యుడు గండమాల భాస్కరరావు బచ్చలకూర శ్రీను కొండె కృష్ణ గూని నాగచందర్ చప్పిడి వెంకటేశ్వర్లు నర్రా శివరామకృష్ణ నల్లగొపు పుల్లయ్య భూక్యా శంకర్ వీర్ల సత్యం బాలు వెంకటేశ్వర్లు జ్యోతిదిరా మద్దెబోయిన గోవర్ధన్ మురిపుటి నాగేష్ సోలం నాగరత్నసీనియర్ నాయకులు మైనేని వెంకటేశ్వర్లు చింతల శ్రీను కొరుబొయిన నాగేశ్వరావు చింతలపూడి కృష్ణ శాఖ కార్యదర్శి ఉగ్గం కోటేశ్వరరావు సట్టు నరసింహారావు చిమట వెంకటేష్ నల్లగొర్ల రమేష్ సిరిసిరి మురళి బాలు భద్రమ్మ కొండపల్లి సాయికుమార్ వీర్ల జయమ్మ తగరం రమేష్ కేసుపాక శ్రీను భూక్యా సుగుణ మురిపుటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే చేకూరి కాశయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి మే 4 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం నియోజకవర్గం,మాజీ శాసనసభ్యులు, ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దివంగత చేకూరి కాశయ్య, నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహానికి,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,నివాళులర్పించారు. ఆదివారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఏర్పాటు చేసిన చేకూరి విగ్రహానికి,కొత్వాల, పూలమాలవేసి నివాళు లర్పించారు. జిల్లా అభివృద్ధికి,చేకూరి, చేసిన సేవలను,కొత్వాల, కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య,పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్



అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు,

# అంధకారంలో అరణ్య రోదన !...




**- వీధిలైట్లు లేక విష సర్పాలతో సావాసం ?**
**- సర్పంచుల కాలం ముగియడంతో పడకేసిన అభివృద్ధి!**
**- కార్యదర్శులు ఉన్న నిధులు ఖాళీ !?**
**- అన్నపరెడ్డి పల్లి పట్టణంలో పనులంతా నత్త నడకే !**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 4 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్నపరెడ్డిపల్లి పట్టణంలో పంచాయతీ నిధులు లేకపోవడంతో వీధిలైట్లు వేసే పరిస్థితి లేక గత కొన్ని నెలలుగా అంధకారంలోనే ఉంటూ అరణ్య రోదన వినిపించిన పట్టించుకున్న నాథుడు లేడని తెలుస్తుంది వీధిలైట్లు లేక విష సర్పాలు సైతం జన ఆవాస ప్రదేశాలకు రావడంతో పట్టణంలో ప్రజలు బెంబేలు పెడుతున్నారు. గత కొంతకాలంగా సర్పంచుల కాలం ముగియడంతో అభివృద్ధి పనులు పడకేసేయని, పంచాయతీలకు కార్యదర్శులు ఉన్నప్పటికీ నిధులు లేక గ్రామాలు అంధకారంలో తలపిస్తున్నాయని అన్నపురెడ్డిపల్లి పట్టణంలో అరకోరి పనుల సైతం నత్తనడగా కొనసాగుతున్నాయని భారీ స్థాయిలో విమర్శలు లేకపోలేదు. పంచాయతీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయవలసిన నిధులు అందక పంచాయతీలో పనులు సైతం పడకేసినట్లు ఆయా గ్రామస్తులు మండిపడుతున్నారు.



### పంచాయతీ కార్యదర్శులు ఉన్న పనులంతా నత్త నడకే!..

అన్నపురెడ్డిపల్లి మండలానికి పది నుంచి 15 పంచాయితీలు ఉన్నప్పటికీ అటువంటి పంచాయితీల్లో అరకొరి కార్యదర్శులు ఉన్న నిధులు లేకపోవడంతో పారిశుద్ధం పనులు సైతం నత్తనడకే కొనసాగుతుందని ఆయా గ్రామస్తులు తీవ్రంగా విమర్శిస్తున్నారు గ్రామాలలో చీకటి పడితే చాలు వీధిలైట్లు లేక వెలగక అంధకారంలో ఉంటున్నామని విష సర్పాలు సైతం గ్రామాలలోకి చొచ్చుకొని వస్తున్నాయని ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో గ్రామాల ప్రజల వాపోతున్నారు.

### సర్పంచుల కాలం ముగియడంతో అభివృద్ధి నీల్ ?

తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలం సర్పంచి కాలం ముగియడంతో పంచాయతీలోని పనులు సైతం నడిపించే పరిస్థితి లేకుండా పోయిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులు నియమించినప్పటికీ నిధులు లేకపోవడంతో అధికార యంత్రాంగం సైతం అంటి అంటన్నట్లుగా ముట్టి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఇటువంటి పరిస్థితులలో ప్రజలు తమ సమస్యలను చెప్పుకునే పరిస్థితి లేకుండా పోతుందని కార్యాలయాలు చుట్టూ తిరగలేక అలసి తులసి విష సర్పాలతోనే కాలం గడిపేస్తున్నామని గ్రామస్తులు సైతం వాపోతున్నారు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి అన్నపురెడ్డిపల్లి పట్టణం మరియు వివిధ గ్రామాలలో ఉన్న సమస్యలపై దృష్టి సారించాలని తక్షణమే వీధిలైట్లు వెలిగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం



**- కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 04గ్రామాలలో భూ భారతి అవగాహన సదస్సులు ముగిసినందున ఈ నెల 5వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యదావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి ,వివిధ సమస్యల పై దరఖాస్తు లు ఇచ్చేందుకు రావొచ్చని తెలిపారు.

## పేద ప్రజలు కు ఉచిత వైద్య సేవలు



**- ఏనుగుల తిరుపతి**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 04 తెలంగాణ పత్రిక : మానవసేవే మాధవసేవగా భావించి సామాజిక దృక్పథంతో పేద,మధ్యతరగతి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు బిజెపి నాయకుడు ఓల్డ్ బోయిన్ పల్లి కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఏనుగుల తిరుపతి తెలిపారు.ఓల్డ్ బోయిన్ పల్లి లోని హరిజన బస్తీలో పేద ప్రజల నిమిత్తం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి పలు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా భాజపా నాయకుడు మాధవరం కాంతారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ బిపి,షుగర్,థైరాయిడ్ తో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారికి తగిన వైద్య చికిత్సలు కూడా అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని కాంతారావు తెలిపారు.అనంతరం ఏనుగుల తిరుపతి మాట్లాడుతూ మధ్యతరగతి బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు ఏనుగుల తిరుపతి తెలిపారు.సామాజిక సేవా కార్యక్రమలు చేస్తూ ప్రజల ఆరోగ్యాలు కాపాడడంలో తనకెంతో సంతృప్తి ఉంటుందని తిరుపతి అన్నారు.ఈ కార్యక్రమంలోజి.జగదీష్ బాబు,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్ ఎం డి సి. పరిశ్రమ పున ప్రారంభించాలని. కేంద్ర సహాయ మంత్రిని కలిసిన



**- బిజెపి.జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి.**

కొత్తగూడెం ఆర్ సి మే 4( తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.హైదరాబాద్ లో కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ గారిని బీజేపీ తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తో కలసి పాల్వంచ లో ఉన్న ఎన్ ఎం డి సి. ( ఎస్ ఐ ఐ ఎల్ ) ని తిరిగి పునరుద్ధరించి 5000 కి పైగా కార్మికులకు ప్రత్యక్ష పరోక్షంగా ఉపాధి కల్పించాలి అని వినతి పత్రం ఇవ్వటం జరిగింది.. ఈ దరఖాస్తులు చూసి కేంద్రమంత్రి వెంటనే ఎన్ఎండిసి. అధికారులకి ఫోన్ చేసి పునరుద్ధరణ కి సాధ్యసాధ్యాలని అడిగి తెలుసుకున్నారు తప్పకుండ పునరుద్ధరణ కి కృషి చేస్తాము అని చెప్పడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాకు ప్రాణవాయువు వంటిది ఎన్ఎండిసి ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడానికి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తప్పకుండ అభివృద్ధి చెందుతుందని ఆశా భావం వ్యక్త%శీ% జేశారు.

## కుల గణనను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంది: మంత్రి దామోదర రాజనర్సింహ...

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిన కులగననను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజేంద్ర సినిమా తెలిపారు. సంగారెడ్డి లోని డిసిసి సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. కాంగ్రెస్లో గ్రూపులు సహజమేనని అన్నారు. అందరూ ఏకతాటిపైకి తీసుకువస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్లో గ్రూపు విభేదాలు ఎప్పుడూ ఉంటాయని వాటిని అనుసరించుకొని ముందుకు నడుస్తామని ఆరోగ్య శాఖ మంత్రి తెలపడం గర్వకారణంగా ఉందని తెలిపారు. 10 ఏళ్ల పాలనలో ఏమి గాని పనులు ఒక ఏడాది నరులు పరిపాలన ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు. ప్రతి అంశాన్ని తీసుకుంటే గత పాలన కంటే కాంగ్రెస్ పాలన ముందంజలో ఉందని ఆయన సమాధానం తెలిపారు. ఎప్పుడు ఇలాంటి ప్రభుత్వము రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో ముందడుగులో నడుస్తుందని



## భారీగా పెరగనున్న హైదరాబాద్ మెట్రోఛార్జీలు



సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 04 తెలంగాణ పత్రిక : హైదరాబాద్ మెట్రో ఛార్జీలు త్వరలో పెరగనున్నాయి. దీంతో ప్రయాణికులకు షాక్ తగలనుంది. మెట్రో ఛార్జీలపై ఈ నెల 8వ తేదీన మెట్రో రైల్ బోర్డు మీటింగ్ జరగనుంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు రూ.60 హైయెస్ట్ గా ఉన్న మెట్రో ఛార్జీలు ఇకపై భారీగా పెంచేందుకు నిర్ణయించనున్నారు.త్వరలోనే పెంచనున్న ఛార్జీలు మే 10వ తేదీ నుంచి అమలులోకి రానున్నట్లు సమాచారం.

## దళిత యువకుడిని నగ్నంగా ఊరేగించిన వారిపై చర్యలు తీసుకోవాలి...

తెలంగాణ పత్రిక (కొమరం భీమ్ ఆసిఫా జిల్లా ప్రతినిధి): చేర్యాల మండలం వెచరేణి గ్రామంలో ఊపిరి అజయ్ కుమార్ అనే దళిత యువకుడిపై దాడి చేస్తూ నగ్నంగా ఊరేగించడం క్షమించరాని నేరమని, వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని భారతీయ బౌద్ధ మహా సభ, అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో సాటి మనుషులకు విలువ లేకుండా ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ హిందూ సంస్థలు మానవత్వాన్ని మర్చిపోయి ప్రవర్తించడం సరికాదని అన్నారు.మతిస్థిమితం లేని ఒక దళిత యువకుడు పొరపాటు చేస్తే మందలించడమో లేదా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని దాడి చేయడం, నగ్నంగా ఊరేగించడం సహించరాని నేరమని అలాంటి వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించి మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హిందుత్వపు ముసుగులో ఆర్ఎస్ఎస్ , బజరంగ్దళ్ గుండాలు దళితులపై విచక్షణ రహితంగా విరుచుకుపడడం చట్ట విరుద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే,, మండల అధ్యక్షులు జయరాం ఉప్రే,సమత సైనిక్ దల్ జిల్లా ఇన్చార్జ్ సందీప్ నాయకులు రోషన్, ప్రతాప్ ,అరుణ్ ఇంద్రజిత్, పోచాలు ,మాజిత్, జైపాల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## వధువుకు పుస్తే మట్టెలు అందజేత



**- కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల రామగౌడ్.**

దుబ్బాక ప్రతినిధి, మే04(తెలంగాణ పత్రిక):నిరుపేద ప్రజల కష్టసుఖాలలో ఆదుకుంటూ మానవత్వంతో ప్రజాసేవ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు పాలరామా గౌడ్. నిరుపేద నవ వధువుకు మానవత్వంతో పుస్తే మెట్టెలు అందజేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల రామా గౌడ్ అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పడిగే లక్ష్మి-రాములు దంపతుల కూతురు నవ్య వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆడపిల్ల పెళ్లిజేయడం తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా మారిందని, అలాంటి పరిస్థితులలో మంతూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పడిగే లక్ష్మి రాములు దంపతులు వారి కూతురు నవ్య వివాహం చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవాలని ఉద్దేశంతో పుస్తే మెట్టెలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్నం యాదగిరి, మాజీహొసర్పంచ్ బందారం మల్లేశం, నాయకులు జీడిపల్లి జనార్దన్ రెడ్డి, ఈరమైన యాదగిరి, చందు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపల్లి లో నూతన శ్రీ ఆంజనేయ ఆలయ పున: ప్రారంభం





తెలంగాణ పత్రిక చారకొండ మండలంలోని మర్రిపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి నూతన ఆలయ పున: ప్రారంభంలో భాగంగా ఆదివారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్టోత్సవ కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు ఆలయ నిర్వాకులు ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు. అనంతరం గుట్ట వెంకట్ రెడ్డి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేసిన గ్రామ ఆడపడుచులకు ప్రత్యేకంగా శాలువులతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## నీట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి మండలంలో ఏర్పాటు చేసిన నీటి పరీక్ష కేంద్రాలను ఎస్పీ పరతోష్ ఆదివారం పరిశీలించారు. జిల్లా కేంద్రమైనటువంటి సంగారెడ్డిలో మూడు చోట్ల సెంటర్లు పడడం మూలంగా కంది మండలం మూడ ఐఐటీలో జిల్లా ఎస్పీ తనిఖీ చేయడం జరిగినది. సంగారెడ్డి లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల. మరియు తారా డిగ్రీ కళాశాలతో పాటు కందిలోని ఐఐటీలో ఉన్న పరీక్ష కేంద్రాల్లోని ఏర్పాట్లను చూశారు. పరీక్ష కేంద్రాల వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట డిఎస్పి సత్తయ్య గౌడ్ పోలీస్ శాఖ సిబ్బంది ఉన్నారు.



## హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి పరామర్శ

హుస్నాబాద్ ప్రతినిధి మే 4 (తెలంగాణ పత్రిక) హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు తల్లి ఉప్పలవ్వ గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యతో చనిపోయారు.ఇట్టి విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి ఆదివారం రోజున బంక చందు నివాసానికి వెళ్లి ఉప్పలవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం చందు కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, ప్రగాఢ సంతాపం, సానుభూతిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



ఎడబోయిన తిరుపతి రెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పిడిశెట్టి రాజు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుంది

### అందరం ఒకటై మోడీ ప్రభుత్వం నుండి, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 4.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని. అక్కంపల్లి, పులిగిల్లా గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తల సమక్షంలో గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ, జై బాపు, జై భీమ్, జై సమీదాన్,కార్యక్రమం మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో, , మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి బత్తిని సహదేవు మార్కెట్ చైర్మన్ బీమ్లా నాయక్ , కాసుల వెంకన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్, , బోల్ల శ్రీనివాస్ సిలుముల సత్తిరెడ్డి పాల్గొని గ్రామంలో వీధులలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ర్యాలీ నిర్వహించిన తర్వాత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి మీడియా ద్వారా మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మనము కాపాడుకోవాలని కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ప్రభుత్వానికి అనుకూలంగా కొన్ని రాజ్యాంగ సవరణలు చేయాలని రాజ్యాంగ సంస్కరణలను, మార్చాలని ప్రయత్నిస్తుందని, దీనిని దేశ ప్రజలు వ్యతిరేకించాలని, బడుగు బలహీన వర్గాల వారు అందరూ కలిసికట్టుగా ఎదిరించాలని, మీడియా ద్వారా కోరినారు. ఈ కార్యక్రమంలో అక్కంపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు దేశిరెడ్డి వీరారెడ్డి యూత్ అధ్యక్షులు నిమ్మల కృష్ణ కేశబోయిన వెంకటేశం నిజమైన శంకరయ్య నిమ్మల వెంకటేశం బుంగమంట్ల మచ్చ గిరి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మరియు కనకపోయిన నరసింహా నిమ్మల ఆంజనేయులు సంతోష్ రెడ్డి కనక




బోయిన ప్రసాద్ బుంగమట్ల రామ్మూర్తి సారగాండ్ల పరమేష్ శ్యామల సారయ్య మరియు పులిగిల్ల గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు యూత్ సభ్యులు,గ్రామ శాఖ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట యువజన కాంగ్రెస్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

### - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.

హుజురాబాద్ మే 04 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరియు యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ పట్టణంలోని వివాహ వేడుకకి హాజరయ్యారు. అనంతరం యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆహ్వానం మేరకు వారి యువజన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ వారిని శాలువాతో సత్కరించి స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమంలోబీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమారస్వామి, యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు వొల్లాల రవి, యేబూషి అజయ్, నాయకులు పచ్చిమట్ల



భాను, వెంకటేష్, ఎండి.జావిద్, సల్మాన్, చిరంజీవి, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ వెహికల్‌ల తనిఖీలు...

నిర్మల్ జిల్లా- మామడ- మండల్ రిపోర్టర్- మే 4 ( తెలంగాణ పత్రిక)మామడ మండలంలో ఎస్పీ ఆదేశాల ప్రకారం మామడ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో సోన్ సర్కిల్ సిఐ గోవర్ధన్ రెడ్డి తోపాటు మామడ పోలీస్ సిబ్బంది తో కలిసి నాఖబందీ నిర్వహించడం జరిగింది నాకబంధీలో భాగంగా వాహనాల తనిఖి చేయడం జరిగింది.డ్రంకన్ అండ్ డ్రైవ్ చేసిన వ్యక్తుల పై కేసులు నమోదు చేయడం , మైనర్ డ్రైవింగ్ కేసులు , సరైన పత్రాలు లేని వారి వాహనాల పై స్పాట్ చలన్ నమోదు చేయడం జరిగింది. ఈ నాఖబందీ కార్యక్రమాన్ని ఎస్పీ నిర్మల్ గారు సందర్శించడం జరిగింది.



# శ్రీ శ్రీ శ్రీ దుర్గా భవాని జాతర మహోత్సవం మాజి మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు





జహీరాబాద్ ప్రతినిధి మే 4(తెలంగాణ పత్రిక జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం నాగిరెడ్డి పల్లి లో జరుగుతున్న శ్రీ దుర్గా భవాని మాత జాతర ఉత్సవాలకు మాజీ మంత్రులు హరీష్ రావు సబితా ఇంద్రారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాజి జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి తో కలిసి హాజరయ్యారుఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయతో రాష్ట్రం బాగుండాలని ఆకాంక్షించారు రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ లు గుండప్ప రామకృష్ణ రెడ్డి మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం పాక్స్ చైర్మన్ స్రవంతి అరవింద్ రెడ్డి ఆలయ కమిటీ గ్రామస్థుల తదితరులు పాల్గొన్నారు

# పేద మధ్యతరగతి పిల్లలకు 50% ఫీజు రాయితీ తో విద్యాబోధన

**- ప్రైవేటు ఇంగ్లీష్ విద్యను పేద విద్యార్థులకు అందించడమే సాహితీ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం.**
**- తల్లిదండ్రులు హంగులు ఆర్భాటాలు చూసి మోసపోకండి.**
**- గార్డియన్ స్కూల్ లో అడ్మిషన్లు ప్రారంభం...!**

హుజురాబాద్ మే 04 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట ప్రస్తుత పరిస్థితులలో ప్రవేటు పాఠశాలలు అధిక ఫీజుల దోపిడీ లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి క్రమంలో... జమ్మికుంట కొత్తపల్లిలోని సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ తో పేద మధ్యతరగతి పిల్లలకి నాణ్యమైన ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదవాడు ప్రైవేట్ పాఠశాలలో చదవాలనేటువంటి కోరికను



నెరవేర్చుటకు గార్డియన్ స్కూల్ నీ స్థాపించామని ఇట్టి సదవకాశాన్ని జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని అడ్మిషన్ల కోసం పాఠశాల కార్యాలయ ఫోన్ నెంబర్ ని (8121266344) సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అంకుష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఐలు ఆధ్వర్యంలో మంచిర్యాలలో మే 10 11 తేదీ లలో జరిగే రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరాలను జయప్రదం చేయాలి

### - ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి పిలుపు.

తెలంగాణ పత్రిక ఒలిగొండ మండలం మే 4. న్యాయవాదులు తమ వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు ఆధ్వర్యంలో మే 10 11 తేదీలలో మంచిర్యాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల కు హాజరై జయప్రదం చేయాలని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు. ముఖ్యమైనటువంటి అంశాలపై ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్, ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్, ప్లీడింగ్ అండ్ డ్రాఫ్టింగ్స్, నూతన చట్టాలపై అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందనీ ఆయన అన్నారు. నిరంతరం సమస్యల పరిష్కారం కోసమే పోరాటాలే కాకుండా వృత్తికి సంబంధించి అధ్యయనం అధ్యయనం సమాజం అధ్యయనం కూడా ముఖ్యమని ఆయన అన్నారు కావున జిల్లాలో ఉన్నటువంటి న్యాయవాదులు ఈ శిక్షణ తరగతులకు హాజరై



జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదువ సోమయ్య, అధ్యక్షులు బోల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడాక మోహన్, పాల్వంచ జగతయ్య, ఎండి నిహాల్, సహాయ కార్యదర్శులు సూదగాని శ్రీహరి, సీసా శ్రీనివాస్ చింతల రాజశేఖర్ రెడ్డి బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టు వెంట్రుకల వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు - పద్మ దేవేందర్ రెడ్డి

నార్సింగి మే 04 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం శంకాపూర్ గ్రామంలో తెలంగాణ పత్రిక విలేకరి జనగామ అనిల్ గౌడ్ ఆదివారం తన కూతురు ధన్వి శ్రీ గౌడ్ పుట్టు వెంట్రుకల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో సమర్పించి మొక్కు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా విలేకరు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొని పాపను దీవించారు.పాప ఆయూర్ ఆరోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ళు జీవించాలని ఎమ్మెల్యే దంపతులు దీవించారు.అనంతరం కుటుంబ సభ్యులు,బంధువులతో గ్రామ ప్రజలతో మమేకమై భోజనం చేసారు. ఈ కార్యక్రమం లో చిన్న శంకరంపేట మండల అధ్యక్షులు పట్లూరి రాజు తో పాటు మండల



బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా మైబూబి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలో పేదలకు చీరలు పంపిణీ

కోదాడ : మే 04 (తెలంగాణ పత్రిక ) చిలుకూరు మండలం జెర్రీపోతులగూడెం లోమౌలానా మైబూబి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ మధూనా బేగం వారి కుమార్తె పుట్టినరోజు సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ట్రస్టు తరపున ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న వారిని సంప్రదిస్తే ఎటువంటి వారికి అయిన సహాయ సహకారం అందిస్తామన్నారు. అలాగే ట్రస్ట్ తరఫున ఎన్నో సామాజిక సేవలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంబటి మోహన్ రావు, కాంపాటి వెంకటయ్య, నంద్యాల రాంరెడ్డి, మద్ది రాంరెడ్డి, నంద్యాల వీరారెడ్డి, మసీద్ కమిటీ అధ్యక్షులు గోరెసాబ్, రెమిడాల రాజు, రామిశెట్టి కోటయ్య, మహిళ మండల



అధ్యక్షురాలు విలాస్కవి, నిర్మల, మురళి, మహేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కాళభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**- హెూమాలు, కలషాభిషేకలతో వెల్లువిరిసిన ఆధ్మాత్మిక శోభ**
**- పూజల్లో పెద్ద ఎత్తున భక్తులు... పులకించిన భక్త జనసందోహం**


సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 04 తెలంగాణ పత్రిక : సికింద్రాబాద్ మెట్టుగూడ ప్రాంతం లో మూడు రోజులుగా ఆధ్యాత్మిక శోభతో వెల్లువిరుస్తుంది.భక్తుల కోలాహలం మద్య పచ్చని తోరణాలు,పంధీళ్లు,రకరకాల పూల అలంకరణల మద్య శ్రీ ఉమామహేశ్వర సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ కాళభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ నెల 2వ తేదిన వేద పండితుల మంత్రో చర్చరణల మద్య మొదలైన గణపతి హెూమం, వాస్తు పూజ 3వ తేది శనివారం మహాసుదర్శన సహిత లక్ష్మీహెూమం, శ్రీ కాళభైరవ స్వామి హెూమం, స్వామి వారి ఊరేగింపు తదుపరి రుద్రహెూమం, దుర్గా హెూమం,శ్రీ ఆంజనేయ హెూమం, నవగ్రహ హెూమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం సకల దేవతార్చన, శ్రీ కాళ భైరవ ప్రతిష్టతో పాటు శ్రీఆంజనేయ స్వామి పునఃప్రతిష్ట,నవగ్రహాల పునఃప్రతిష్ట కార్యక్రమాలు జరిగాయి.ఉదయం 7 గంటలకు యంత్ర ప్రతిష్టాపన,9 గంటలకు శ్రీ కాళభైరవ స్వామి విగ్రహ ప్రతిష్టాపన,శిఖర



కలషాభిషేకాలు, మహా పూర్ణాహుతి, శాంతి కల్యాణం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పునితులయ్యారు.అనంతరం ఆలయ నిర్వాహకులు అన్న ప్రసాద కార్యమ్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు, భక్తులు తగిన ఏర్పాట్లు చేశారు.

# ఇచ్చోడ మార్కెట్ యార్డ్ 6 రోజుల పాటు జొన్న కొనుగోళ్లు బంద్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 04 :-ఇచ్చోడ మార్కెట్ యార్డులో మార్కుఫెడ్ డీఎం ఆదేశాల మేరకు జొన్న కొనుగోళ్లు సోమవారం నాటికి ముగిశాయని మార్కెట్ యాడ్ జిల్లా మేనేజర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 05 నుంచి 11 వరకు మార్కెట్ యార్డులో ఎలాంటి కొనుగోళ్లు జరగవని స్పష్టం చేశారు. రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని జొన్న పంటను అమ్మకానికి తీసుకురావద్దని సూచించారు.



# కాగజ్నగర్ ఎక్స్ప్రెస్ రైలుకు ఆసిఫాబాద్ రోడ్డు రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇవ్వాలి



తెలంగాణ పత్రిక (కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):ఆసిఫాబాద్ రోడ్ రైల్వే స్టేషన్లో కాగజ్నగర్ ఎక్స్ప్రెస్ రైలుకు హాల్టింగ్ ఇవ్వాలని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మల్రాజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు .గోలేటిలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేపు అనగా మే 5వ తేదీన 363 నెంబర్ జాతీయ రహదారి మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ నుండి కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బార్డర్ వరకు నిర్మించిన దానిని రేపు ప్రారంభించి జాతికి అంకితం చేయడానికి వస్తున్న కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరి శ్రీ కిషన్ రెడ్డి శ్రీ బండి సంజయ్ గార్లు రాష్ట్ర మంత్రులు సీతక్క, పార్లమెంటు సభ్యులు గేడెం నగేష్ కి ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం పేరిట రెబ్బెనలోని ఆసిఫాబాద్ రోడ్డు రైల్వే స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర రాజధాని నుండి కాగజ్నగర్ కు వస్తున్న ఎక్స్ప్రెస్ రైలు ను హాల్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఎందుకంటే సికింద్రాబాద్ నుండి బయలుదేరి ఆసిఫాబాద్ వచ్చేవాళ్లు లేదా సింగరేణి ప్రాంతం అయిన గోలేటి మరియు రెబ్బెన మండల ప్రజలతోపాటు కొమురం భీం జిల్లా కేరిమేరి వాంకిడి నార్నూరు ప్రజలందరూ కూడా ఇట్టి రైల్వే స్టేషన్ లోనే దిగుతారు. అంతేకాకుండా ప్రతిరోజు ఎంతోమంది ప్రయాణికులు ప్రయాణం చేస్తారు మరియు ఈ ప్రాంతంలోని విద్యార్థులు వరంగల్ హైదరాబాదు లాంటి నగరాలలో చదువుతారు ప్రతి వారం హైదరాబాదు నుండి ఉద్యోగులు కూడా రాకపోకలు సాగిస్తారు కాబట్టి ఈ కాగజ్నగర్ ఎక్స్ప్రెస్ రైలును ఆసిఫాబాద్ రోడ్డు పేరిట ఉన్న రెబ్బెన రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. మరియు సింగరేణి ప్రాంత కార్మికుల మరియు ప్రజల రవాణా సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కొత్తగూడెం నుండి సిరిపూర్ వచ్చే సింగరేణి రైలును కూడా రెబ్బెన పట్టణంలోని ఆసిఫాబాద్ రోడ్ రైల్వే స్టేషన్ లో కొత్తగూడెం నుంచి కాగజ్నగర్ వస్తున్నప్పుడు ఆల్టింగును తీసివేశారు దానితోని ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు కావున సింగరేణి రైలు కూడా ఆసిఫాబాద్ రోడ్డులో నిలపాలని చెప్పి డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టీబీజీకేఎస్ ఏరియా కార్యదర్శి మారిన వెంకటేశ్వర్లు ఏరియా కమిటీ నాయకులు కాయిత స్వామి పాల్గొన్నారు.

# నేరడిగొండ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం..



నేరడిగొండ మండలం లోని జాతీయ రహదారిపై టోల్ ప్లాజ్ సమీపంలో బైక్ లారీని ఢీకొట్టడంతో ఓ వ్యక్తి శరీర భాగాలు నుజునుజ్జుయ్యాయి. ప్రమాదం జరిగిన స్థలానికి చర్వేగంతో ఎస్ ఐ పోలీస్ సిబ్బంది తో చేరుకుని ట్రాఫిక్ ని క్లియర్ చేసి ప్రమాదంలో మృతి చెందిన ఆసుపత్రికి పంపించడం జరిగింది తెలుపుతారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బీభత్సం సృష్టించిన గాలి దుమారం..





- నేలపై పరిచినట్టు రాలిన మామిడి కాయలు
- విరిగి పడ్డ చెట్లు
- అరగంట పాటు గాలితో పైకి లేచిన దుమ్ము
-వాహనాల రాకపోకలకు కలిగిన ఇబ్బంది
- కొన్ని చోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షం
- తడిసిన ధాన్యం

నంగునూరు,మే 04(తెలంగాణ పత్రిక)గాలి దుమారం, ఉరుములతో కూడిన వాన బీభత్సం సృష్టించింది. సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండలంలో ఆదివారం సాయంత్రం గాలి దుమారంతో మామిడి తోటలకు తీరని నష్టం వాటిల్లింది. తోటల్లో మామిడికాయలు పూర్తిగా రాలి పోయాయి. చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. కొన్ని గ్రామాలలో చెట్లు వేర్లతో లేచి పడ్డాయి. చెట్లు రహదారులపై పడడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. సుమారు అరగంట పాటు వీచిన గాలి దుమారంతో ఇండ్లపై పెంకులు, రేకులు లేచి పోయాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. సుమారు అరగంట పాటు వీచిన గాలి దుమారం వల్ల దుమ్ము పైకి లేవడంతో రహదారులపై వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. కూడిన సిద్దన్నపేటలో ఒక వేప చెట్టు వేర్లతో సహా, మరో చెట్టు కొమ్మలు విరిగి బద్ధిపడగ వైపు వెళ్ళే రహదారిపై పడడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. మామిడి తోటల్లో మామిడి కాయలు నేలపై పరిచినట్టు రాలి పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం వేస్తున్నారు. సిద్ధిపేట, చిన్నకోడూరు తదితర మండలాలలో ఉరుములు, ఈదురు గాడ్పులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ఆయా గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాశులు తడిసిపోయాయి. మామిడి తోటలో మామిడికాయలు రాలి తీవ్ర నష్టం వాటిల్లింది.

# బిజెపి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం



మఠంపల్లిబీ మే 04 (తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని మట్టపల్లి గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి సన్నిదిన ఆదివారం మఠంపల్లి మండల బిజెపి కార్యకర్తల సమావేశం మండల బి జె పి అధ్యక్షులు వెంకట శివ అధ్యక్షతన జరినది. ఈ సమావేశానికి మఠంపల్లి ప్రబారి గా నియమితులైనటువంటి బోలిశెట్టి కృష్ణయ్య ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు సమన్వయంతో మఠంపల్లి మండల కమిటీని నిర్ణయించి ప్రపోజల్ ను జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి కి పంపించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సాముల నరసింహారెడ్డి,గుండె పంగు కొండలు, భూక్య శివాజీ నాయక్ ,తుల్చియా నాయక్, నిమ్మల నాగమణి, నాగు నాయక్, జనార్దన్ ,తుంగం వీరయ్య, గోపాల్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మెదక్ జిల్లా ప్రతినిధి మే 04 (తెలంగాణ పత్రిక) మెదక్ పట్టణంలో గల వివేకానంద పబ్లిక్ స్కూల్ లో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం తేదీ 4 మే 2025 నాడు సుమారు 150 మంది పూర్వ విద్యార్థులతో సమావేశం లియోని రిసార్ట్స్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించినారు. ఈ సమావేశంలో వారికి విద్యాబుద్ధులు నేర్పించిన కేరళ రాష్ట్రం చెందిన వారి టీచర్లను సమావేశానికి అహ్వానించి వారిని ఘనంగా సన్మానించినారు.ఈ సందర్భంగా టీచర్లు తమ ఆనందాన్ని వ్యక్తం చేసినారు, విద్యార్థులు తమ పాఠశాల మధుర స్మృతులు గుర్తుచేసుకున్నారు.ఈ సమావేశంలో పూర్వ విద్యార్థి అరుణార్తి వెంకటరమణ మట్లాడుతు వివేకానంద పబ్లిక్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం అంటెనే 1990-2000 వరకు మెదక్ ఉమ్మడి జిల్లాలోనే పెరుగాంచి ఉందన్నరు ఆకాలములో చదివిన విద్యార్థులు దేశ విదేశాలలో మరియు మనదేశంలో కూడ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వాలలో పెద్ద పెద్ద అధికారులుగా స్థిరపడ్డారన్నారు అట్లానే కొ%శీ%దరు విద్యార్థులు వ్యాపార వాణిజ్య రంగాల్లో ఇంకా అనేక రంగాల్లో చాలా బాగా స్థిరపడ్డారు. పాఠశాల స్థాపించిన జగన్నాథం గౌడ్ క్రుషి మరియు కేరళ ఉపాధ్యాయుల వల్లనే సాధ్యమైందన్నారు ఈ సందర్భముగా వారికి విద్యార్థులందరి తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సతీష్ రావు, రాజలింగం, వెంకటరమణ, అరవింద లావణ్య, శివరామకృష్ణ, అరవింద్, శశిధర్ గౌడ్, శ్యాం ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ దుర్గా భవాని జాతర మహోత్సవంలో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

## మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా ఏ చంద్రశేఖర్



జహీరాబాద్ ప్రతినిధి మే 4(తెలంగాణ పత్రిక)జహీరాబాద్ నియోజకవర్గంకొహిర్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన మహిమాన్విత మన్య ప్రజల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ దుర్గా భవాని జాతర మహోత్సవంలో పాల్గొనడం జరిగింది అనంతరం ఆలయ అర్చకులు అతిథులను స్వాగతిస్తూ ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి మాజీ ఇండస్ట్రియల్ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ మండల అధ్యక్షులు రామలింగారెడ్డి హన్మంతరావు పాటిల్ శ్రీనివాస్ రెడ్డి మాజీ జడ్పీటీసి భాస్కర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మల్లన్న పాటిల్ కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి శుక్లవర్ధన్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు అంజయ్య సాయిలు దశరథ్ అరుణ్ గారు తదితరులు పాల్గొన్నారు

# జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## - అధికారులు రైతుల తరపున నిలవాలి



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 04 :- సోనాల మండల కేంద్రంలో నిర్వహించిన జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుకు రుమాలు కట్టి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ అధికారులు రైతుల తరపున నిలవాలని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ చైర్మన్ గంగారెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనరసింహ





జహీరాబాద్ ప్రతినిధి మే 4(తెలంగాణ పత్రిక) సంగారెడ్డి పట్టణంలోని రెడ్లస్ ఇన్ లో ఆదివారం సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సమర్థవంతంగా పాత్ర పోషించాలన్నారు సంస్థాగత ఎన్నికలు పార్టీలో నూతన ఉత్సాహాన్ని నింపాలని,ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని సూచించారు ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ గారు శాసనసభ్యులు సంజీవరెడ్డి గారు రామ్మోహన్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ అంజయ్య జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎ చంద్రశేఖర్ మెదక్ పార్లమెంటు ఇంచార్జ్ నీలం మధు నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్ శశికళ యాదవ రెడ్డి ధనలక్ష్మి మరియు సంగారెడ్డి జిల్లా అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు మాజీ యం పి పిలు మాజీ జెడ్పీటీసీ లు ప్రజాప్రతినిధులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# 20 న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

## - సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్



కామారెడ్డి, మే 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఈనెల 20వ తేదీన దేశవ్యాపితంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కే చంద్రశేఖర్ కార్మికులకు పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయం దగ్గర జరిగిన కామారెడ్డి పట్టణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్చారని 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులకు హక్కులు లేకుండా చేశారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న హక్కులన్నింటినీ హరించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని కనీసం సంఘం పెట్టుకునే హక్కు కూడా లేకుండా చేస్తున్నదని ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు మారుస్తూ చట్టం చేశారని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తుంటే బిజెపి ప్రభుత్వం రోజుకు 178 రూపాయలు గా నిర్ణయించిందని అన్నారు. ఎంపీ లు ఎమ్మెల్యేలకు లక్షల రూపాయల వేతనాలు ఇస్తూ కార్మికులకు మాత్రం ఉన్న వేతనాలను తగ్గిస్తున్నారని విమర్శించారు.ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంచుతూ మరోవైపు కార్మికుల నిజ వేతనాలను తగ్గిస్తుంటే కార్మికులు బతికేది ఎట్లా అని కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాల ఫెడరేషన్లు మే 20వ తేదీన జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. ఈ సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచాలని కార్మికులకు పిలుపునిచ్చారు.కామారెడ్డి జిల్లా లోని అన్నిరంగాల కార్మిక వర్గం 20వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్లు మినీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు సమ్మె కరపత్రాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రశాంతంగా యూజీ నీట్ పరీక్షలు...

## - జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 04 (తెలంగాణ పత్రిక):జిల్లాలో యూజీ నీట్ 2025 పరీక్షలు ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. మొత్తం 883 మంది అభ్యర్థులకు గాను 857 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 26 మంది గైర్హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అదనపు కలెక్టర్ నీట్ పరీక్ష జిల్లా నోడల్ అధికారి గరీమా అగ్రవాల్ లు వేరువేరుగా పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో నీట్ పరీక్షను జిల్లాలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. రెండు పరీక్ష కేంద్రాలలో సిద్దిపేట మరియు గజ్వేల్ ఆర్డీవోలను డ్యూటీ మెజిస్ట్రేట్లుగా నియమించి పర్యవేక్షించడం జరిగిందని అదేవిధంగా అడిషనల్ డిసిపి మరియు సిద్దిపేట ఏసీపి నేతృత్వంలో సెక్యూరిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష విజయవంతంగా ముగిసిందని పరీక్ష నిర్వహణలో పాల్గొన్న అధికారులకు అందరికీ ఈ సందర్బంగా కలెక్టర్ అభినందనలు తెలిపారు.

# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ లక్ష్యం





### -యువ నాయకులు,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి

తుర్కయాంజాల్ మున్సిపాలిటీ మే 04 (తెలంగాణ పత్రిక):- ప్రజాస్వామ్య రక్షణే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ లక్ష్యం అని యువ నాయకులు,ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు.ఆదివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని 10,11,12 వార్డుల్లో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్ ఆద్వర్యంలో జరిగిన జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని,ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని అన్నారు.నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని,అంబేద్కర్,గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు.గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివ కుమార్,గుండ్ల పల్లి ధన్ రాజ్ గౌడ్,రాష్ట్ర సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్ మంకాల దాసు,సామ భీమ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కోషిక ఐలయ్య,కాకుమాను సునీల్,మేతరీ అనురాధ దర్శన్,గుండా భాగ్యమ్మ ధన్ రాజ్,పుల్లగుజ్జం కీర్తన విజయానంద్ రెడ్డి,మర్రి మాధవి మహేందర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ బింగి దేవ దాస్ గౌడ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు కూతుబ్ అలీ,నాయకులు గుడ్ల తిరుమలేష్,గుడ్ల అర్జున్,ముత్యాల రాజశేఖర్,ఎన్ను భరత్ రెడ్డి,శ్రీకాంత్,మహిళా నాయకురాలు శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మాజీ జడ్పిటిసి

కామారెడ్డి, మే 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఆదివారం కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. భారీ ఈదురుగాలులతో కురిసిన వర్షానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మాజీ జెడ్పిటిసి తీగల తిర్మల్ గౌడ్ తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అండగా ఉంటారని ఎవరు అధైర్య పడవద్దు అని హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ని కోరారు.



# హైడ్రాకు త్వరలో కొత్త పోలీస్ స్టేషన్ :రంగనాథ్

### - 8 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే ప్రారంభం


సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 04 తెలంగాణ పత్రిక : హైడ్రా స్పెషల్ పోలీస్ స్టేషన్ ను ఈ నెల 8వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. రాణిగంజ్ లోని బుద్ధభవన్ ను ఆనుకుని ఉన్న భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్,ఫస్ట్ ఫ్లోర్ తో కలిపి రెండు అంతస్తుల్లో ఇది ఏర్పాటు కానుంది,ఈ నెల 8 వ తేదీ న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.సర్కారుఆస్తులను కాపాడే క్రమంలోఅక్కడక్కడ ఆస్తులు కబ్జాలకు,ఆక్రమణకు గురైనట్లునిర్ధారించిన తర్వాత హైడ్రా కూల్చివేతలు చేపట్టినా అందుకు బాధ్యులైన వారిపై అమీన పూర్, శేరిలింగంపల్లి తదితర పోలీస్ స్టేషన్లలో ఇప్పటి వరకు నమోదైన 48 కేసులు హైడ్రా పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసే అవకాశమున్నట్లు తెలిసింది. వీటిలో ముఖ్యంగా నార్నే సంస్థతో పాటు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తదితరులపై నమోదైన కేసులున్నాయి. ముఖ్యంగా హైడ్రాకు పోలీస్ స్టేషన్ లేకపోవటంతో కబ్జాలకు పాల్పడిన ఆక్రమణదారులపై హైడ్రా వివిధ పోలీస్



స్టేషన్లలో కేసులు నమోదు చేయించింది. పోలీస్ స్టేషన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఆక్రమణలు,కబ్జాలకు సంబంధించిన హైడ్రానే నేరుగా కేసులు నమోదు చేసి,నాంపల్లి కోర్టు కాంప్లెక్స్ లో హైడ్రాకు కేటాయిం చిన ప్రత్యేక కోర్టు ముందు నిందితులను హాజరు పర్చనున్నారు.

# అక్రమంగా పశువులను తరలిస్తున్న లారీ కంటైనర్ పట్టివేత

కోదాడ : మే 04 (తెలంగాణ పత్రిక )అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్ లోని హనుమాన్ జంక్షన్ పశువుల సంత నుంచి 101 పశువులను కొనుగోలు చేసి ఆ పశువులను టీజీ-12-టీ-4906 నెంబర్ గల కంటైనర్ వాహనములో ఎక్కించుకొని వాటిని తాళ్ళతో క్రూరముగా బంధించి వాటికి ఎలాంటి నీరు మేత లేకుండా పశువుల తరలిస్తూ అలాగే అధికారి ఉత్తర్వులు



లేకుండా హైదరాబాద్ లోని పశు వధ శాలకు తీసుకొని వెళ్తుండగా 04 తేదీ ఆదివారం అర్ధ రాత్రి 02, గంటలకు రామాపురం క్రాస్ రోడ్డు వద్ద పట్టుకోవడం జరిగిందన్నారు. కంటైనర్ డ్రైవర్ ఏర్రవళ్ళ సునీల్ తండ్రి మొగలయ్య నివాసం ఉప్పరపల్లి హైదరాబాద్ అను అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని కోదాడ రూరల్ ఎస్సై ఎం.అనిల్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

# పిడుగుపాటుతో రెండు ఎద్దుల మృతి...

చిన్నకోడూరు మే 04 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం కిష్టాపూర్ గ్రామంలో పిడుగుపాటుకు రెండు ఎద్దులు మృతి చెందాయి. ఈ ఘటన ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన ఉరుములతో వర్షం కురుస్తుంది. ఈ తరుణంలో కిష్టాపూర్ గ్రామానికి చెందిన బాలరాజు అనే రైతు యొక్క రెండు ఎద్దులు పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన ఎద్దుల వద్ద రైతుబరణ విలపించారు. నష్టపోయిన రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ధరణి రైతు సంఘం ఆధ్వర్యంలో విద్యార్థికి ఘన సత్కారం

నర్సంపేట మే 04 (తెలంగాణ పత్రిక) 2024 -2025 10వ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో నర్సంపేట డివిజన్ టాపర్ గా 585.. మార్కులు సాధించిన.. గుమ్మడివెల్లి మహతికి ధరణి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సోదరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.. అనంతరం రైతు సోదరులు మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో పోటీతత్వంగా ఉంటూ, చదువుతోపాటు,ఉద్యోగాలు, మగవారితో సమానంగా అన్ని రంగాలలో ఆడపిల్లలు ముందుంటున్న సందర్భంలో వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తపరుస్తూ ,రైతు కుటుంబాల ఆడపిల్లలకి,ధరణి రైతు సంఘం నర్సంపేట వారి నుండి ఉన్నత చదువులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధరణి రైతు సంఘం డైరెక్టర్ చిలువేరు వెంకటేశ్వర్లు, రేమిడి శ్రీనివాస్, చిలువేరు కుమార్ స్వామి, గందే శ్రీనివాస గుప్తా, ఉత్తమ రైతులు గంగాడి



రాజ మల్లారెడ్డి,మాజీ గ్రంధాలయం డైరెక్టర్ గంప రాజేశ్వర్, డాక్టర్ ఆంగోతు మోహన్, సంఘ సభ్యులు ముత్యాల స్వామి, తోట రమేష్, తౌటి వెంకట్ నారాయణ, తల్లిదండ్రులు గుమ్మడి వెల్లి నవీన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా ఎమ్మెల్యే 56 వ జన్మదిన వేడుకలు

### - చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు

తెలంగాణ పత్రిక,వేములపల్లి మే 4:ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఆమనగల్లు సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ- ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బత్తుల లక్ష్మారెడ్డి 56 వ జన్మదిన సందర్భంగా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి నందు సంఘ కాపరి ఎర్కచర్ల సమూయేలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం సంఘ పెద్దలు అందరూ కలిసి కేక్ కట్ చేసి, స్వీట్ బొంది సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోరే జననేతకు కుల మతాలకు అతీతంగా ప్రజాసేవే తన లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి మరెన్నో వేడుకలు జరుపుకోవాలని ప్రజలకు సేవలు చేసే విధంగా దేవుడు దీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చి పాస్టర్ యర్కచర్ల సమూయేలు,మెరుగు దావీదు,ఎర్కచర్ల ప్రేమ్



సాగర్, వల్లంపట్ల బిక్షం, వల్లంపట్ల శ్యామ్సన్,వల్లంపట్ల అబ్రహం, చిట్యాల బిక్షం,వల్లంపట్ల చిన్న ప్రవీణ్, యర్కచర్ల శ్యామ్సోను, వల్లంపట్ల ప్రేమ్ కుమార్,యర్కచర్ల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

### -మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ మే 04 (తెలంగాణ పత్రిక):- తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులకు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి కార్యదర్శి కొత్త కుర్మ శివ కుమార్ ఈ నెల 23 న తమ కుమారుడు యశ్వంత్ పెళ్లి సందర్భంగా నూతన బట్టలు పంపిణీ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# స్టేట్ టాపర్ని సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే:-4 నిజామాబాద్ ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ స్టేట్ బెస్ట్ మార్కులు 596/600 సాధించిన కాకతీయ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థిని ఎస్.క్రితిని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా విద్యార్థిని రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, జిల్లాకు,క్రితి ప్రతిష్టలు తీసుకొచ్చిందని కొనియాడారు. భవిష్యత్ లో ఇంకా ఉన్నత లక్ష్యాలు సాధించి ఇందూర్ జిల్లాకు గర్వకారణంగా నిలవాలని ఆశీర్వదించారుపరీక్షల్లో తక్కువ మార్కులు సాధించి, ఫైల్ అయినా విద్యార్థుల్లో మనో స్థైర్యము నింపాలని వారిని మానసిక ఆందోళనకు గురికాకుండా విజయం దిశగా అడుగులు వేసేలా ఉపాధ్యాయులు, తల్లి, తండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు.ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులతో పాటు తల్లితండ్రులపైన కూడా ఉందని గుర్తుచేశారు.ధన్ పాల్ లక్ష్మిభాయ్ అండ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తున్న వారిలో



ఈ సంవత్సరం పదోతరగతి మొదటి శ్రేణిలో పాసైన విద్యార్థులు ఉండటం సంతోషంగా ఉందన్నారు.పేద విద్యార్థుల చదువులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలియజేసారు.ఈ కార్యక్రంలో కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ డైరెక్టర్ సిహెచ్ రామోజీరావు కాకతీయ విద్యాసంస్థల ప్రిన్సిపల్ రణదీష్ ,డాక్టర్ రాఘవేంద్ర చిద్రవార్ , బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల పర్యవేక్షణకు గ్రామస్థాయి కమిటీలు...

### - ప్రతి నెలా మొదటి వారంలో తనిఖీలు
### - ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

నంగునూరు, మే 4(తెలంగాణ పత్రిక):మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) అమలులో పారదర్శకత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిఘా వ్యవస్థను ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. గ్రామ స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఉపాధి హామీ పథకాన్ని మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించేందుకు ఈ నిఘా కమిటీల ఏర్పాటు చేస్తోంది. కొత్త వ్యవస్థతో ఉపాధి హామీ పథకం బలోపేతం కావడంతో పాటు డిజిటల్ ట్రాకింగ్, వాస్తవ కాల నివేదన (రియల్ టైమ్ రిపోర్టింగ్) ద్వారా నిధుల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయిలో మాత్రమే నిఘా కమిటీలు ఉన్నాయి. తొలిసారిగా గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో గ్రామస్థాయి కమిటీలో ఐదుగురు చొప్పున ప్రభుత్వ సిబ్బంది సభ్యులుగా ఉంటారు. ఇతర గ్రామాల వారిని సభ్యులుగా నియమించనున్నారు. పనుల నిర్వహణ తీరు, కూలీల హాజరు, వారికి చెల్లింపులు తదితర వాటిపై ఈ కమిటీలు పర్యవేక్షణ చేస్తాయి. ఉపాధి హామీలో సోషల్ ఆడిట్(సామాజిక తనిఖీ)ల ప్రక్రియపై దృష్టి పెట్టిన ప్రభుత్వం ఇక



నుంచి ప్రతి నెల మొదటి వారంలో తనిఖీలు చేపడుతుంది. పనుల జాబితాను జిల్లా కేంద్రాల్లోని సోషల్ ఆడిట్ కమిటీలకు ఉపాధిహామీ సిబ్బంది సమర్పించాలి. దీని ఆధారంగా గ్రామస్థాయి నిఘా కమిటీలు తనిఖీలు నిర్వహిస్తాయి. పనుల వివరాలు, పనులు ఎలా జరుగుతున్నాయి. నిధుల వివరాలు ఈ జాబితాలో ఉండేలా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు దీనిపై దృష్టి సారించాల్సి ఉంటుంది. (సామాజిక తనిఖీ) సోషల్ ఆడిట్ లో గుర్తించిన అక్రమాలకు బాధ్యులైన వారి నుంచి నిధులు రికవరీ చేయడంతో పాటు అక్రమాల తీవ్రతను బట్టి చర్యలు తీసుకోనున్నది.

# రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తుర్కపల్లి, మే 4 (తెలంగాణ పత్రిక) ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల క్రితం అకాల వర్షాలతో ఇప్పటికే మండలంలో పంటలు దెబ్బతిని ఉన్న కొద్దిపాటి పంట తీసుకొచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోస్తే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారుల ముందు చూపు లేకుండా నిర్లక్ష్యంగా ధాన్యాన్ని కాంటా పెట్టక, అమ్మాలీలను పెట్టక, ధాన్యం కొనుగోలు చేయక రైతులను నిలువెత్తు ముంచుతునని అన్నారు. ఇకనైనా తక్షణమే కూలీలను సమకూర్చి ధాన్యమును కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ అనేక రకాల సంక్షేమ పథకాలు అందుబాటులోకి తెచ్చారని, అట్టి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయకుండా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. బిజెపి కుల గణన చేస్తాననడం దేశానికే ఆదర్శనీయమని అన్నారు.



రైతులకు కావలసిన అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను కేంద్రం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్, మేకల పాండు, రమేష్ నాయక్ ,కందుకూరి వేణు ,చాంద్ పాషా, భాస్కర్, గుండెబోయిన మల్లేష్, ఆకుల భాస్కర్, మల్లేష్, తాడికొండ నరసింహులు, ఏషా బోయిన నాగరాజు, నల్ల మహేష్, ప్రకాష్, భాను, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు ఫార్మర్ ఐడీ కార్డు..!
# నేటి నుంచే రిజిస్ట్రేషన్లు



**తెలంగాణ పత్రిక బ్యూరో,హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫార్మర్ ఐడీ విధానంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రేపటి నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభించనుంది.ప్రతి రైతుకు డిజిటల్ గుర్తింపు కార్డు జారీ చేస్తారు. 11 నంబర్ల ఐడీలో రైతు పేరు,ఆధార్,ఫోన్ నంబర్,పాస్‌బుక్ వివరాలు, భూమి రకం,సర్వే నంబర్లు, సాగు చేసిన పంట తదితర వివరాలు ఉంటాయి.కేంద్ర పథకాలపై కిసాన్ నిధి,ఫసల్ బీమా,సాయిల్ హెల్త్ కార్డుకు ఈ కార్డు తప్పనిసరి లేకపోతే ఆయా పథకాలు అందవు. ఇప్పటికే అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చిన ప్రభుత్వం రేపటి నుంచి రిజిస్ట్రేషన్ ?ప్రక్రియను ప్రారంభించనుంది.రైతుల భూమి వివరాలను వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తారు.యాప్‌లో వివరాలు ఎంటర్ చేసిన తర్వాత,రైతు మొబైల్‌కు ఓటీపీ వస్తుంది.ఈ ఓటీపీని యాప్‌లో నమోదు చేయగానే 11అంకెల ఫార్మర్ ఐడీ జనరేట్ అవుతుంది. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ కింద వ్యవసాయ రంగానికి డిజిటల్ గుర్తింపు కార్డుల కోసం కేంద్రం కృషి చేస్తోంది. ఇది వివిధ డిజిటల్ వ్యవసాయ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి ఒక గొడుగు పథకంగా రూపొందించబడింది. ఆధార్ కార్డు మాదిరిగానే ఉండే,ఈ రైతు కార్డు,రైతులకు విశ్వసనీయ డిజిటల్ గుర్తింపుగా ఉపయోగపడుతుంది.ఈ కార్డు,ఆధార్ కార్డుతో లింక్ అయి ఉంటుంది.అయితే, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలకు ఈ ఫార్మర్ ఐడీ అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది.

## విద్యుత్ వైర్ తెగిపడి గొల్లపల్లి లో భారీ ప్రమాదంలో..
# మొక్కజొన్న కంకి టాటా ఏసీ వాహనం దగ్ధం



గొల్లపల్లి మే 04(తెలంగాణ పత్రిక): గొల్లపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజు 11 కె.వి విద్యుత్ వైరు తెగిపడి మంటలు చెలరేగడంతో భారీ ప్రమాదం చోటు చేసుకుంది. గొల్లపల్లి నుండి వెనుగుమట్ల వెళ్లే 11 కేవీ విద్యుత్ వైరు మండల కేంద్రంలోని అర్చనపెల్లి పద్మ ఇంటి దగ్గర తేగి కింద పడడం తో ఒక్కసారిగా మంటలు చెలరేగడం తో టాటా ఏస్, స్కూటీ తో పాటు ఇంటి ఆవరణలో అరబోసిన 25 క్వింటాల మొక్కజొన్న పూర్తిగా కాలి పోయాయి. దీంతో స్థానికులు అప్రమత్తమై విద్యుత్ సరఫరాను ఆపివేసి మంటలను సకాలంలో ఆర్పి వేయడం తో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ ఘటన లో తమ కు సుమారు 8 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని విద్యుత్ అధికారి ఏఈ రాకేష్ కోరగా ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూస్తామని బాధితురాలు అర్చనపెల్లి పద్మకు హామీ ఇచ్చారు



# కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు

### నేడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో
### కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీలకు చెందిన 50 మంది నాయకులు.



వేములవాడ, మే,3, తెలంగాణ పత్రిక: వేములవాడ పట్టణంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు చెరవేయాలని ,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు.



# బిబిపేటలో రక్తదాన శిబిరం విజయవంతం

కామారెడ్డి ,మే 4,(తెలంగాణ పత్రికా జిల్లా ప్రతినిధి) వాసవి క్లబ్ బీబీపేట , కామారెడ్డి బ్లడ్ ఓనర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినాము, ఇట్టి రక్తదాన శిబిరంలో 105 మంది రక్తదానం చేసినారు, రక్తదానం చేసిన వారికి ఒక లీటర్ స్టీల్ వాటర్ బాటిల్ బహుమతిగా అందజేసినారు, అలాగే %ూఎ% ప్రసాద్ కంటి ఆసుపత్రి వారు నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరంలో 103 మందికి పరీక్షలు జరిపితే 15 మందికి ఆపరేషన్లు అవసరమని చెప్పినారు, ఇట్టి కార్యక్రమానికి అతిధులుగా టూరిజం శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గారు మరియు జైల శాఖ దుద్దెల శ్రీనివాస్ గారు వాసవి క్లబ్ అధ్యక్షులు తొడుపునూరి నాగభూషణం కార్యదర్శి ఉప్పల సాయినాథ్, మాజీ డిప్యూటీ గవర్నర్ విశ్వప్రసాద్, తాటిపల్లి రమేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బా యాదగిరి వాసవి క్లబ్ అంతర్జాతీయ కోఆర్డినేటర్ బాసెట్టి నాగేశ్వర్ తదితర వాసవి క్లబ్ మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు




# బిసి కమ్యూనిటీలోని
## ఆరు కులాల పేర్లు మారనున్నాయి..?



**మొదటి పేజీ తరువాయి**

**తెలంగాణ పత్రిక బ్యూరో,మే4:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ కమ్యూనిటీలో చాలా కులాలు ఉన్నాయి. అయితే ఈ కమ్యూనిటీ లోని ఆరు కులాల పేర్లు త్వరలో మారనున్నాయి. అయితే తమ కులాల పేర్లను దుర్వినియోగం చేస్తున్నారని, సినిమాలలో,రాజకీయాలలో తమ కులాల పేర్లను అభ్యంతర కరంగా వాడుతున్నారని గత కొన్నేళ్లుగా వీళ్ళు వాపోతున్నారు.తమ కులాల పేర్లు మార్చాలంటూ డిమాండ్ చేస్తున్నారు.చివరికీ ఈ విషయం తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్(బీసీ) కమిషన్ దృష్టికి వెళ్లింది.దీంతో కమిషన్ ఈ కమ్యూనిటీల పేర్లు మార్చేందుకు అంగీకారం తెలిపింది.తమ కులాల పేర్లు మార్చాలని అడుగుతున్న వాటిలో మొదటిది దొమ్మరఈకమ్యూనిటీ వాళ్లు తమ కులం పేరు మార్చమని కోరుతూనే ఉన్నారు.ఇక రెండవది పిట్చిగుంట్ల కమ్యూనిటీ.వీళ్లు కూడా తమ పేరు మార్చమాని అడుగుతున్నారు. మూడవది తమ్మాలి కమ్యూనిటీ.వీళ్లకి తమ కుల ధ్రువీకరణ పత్రంలో నాన్బ్రాహ్మిణ్, శూద్ర అనే పేర్లు ఉన్నాయి.అయితే పేర్లు వివక్షకు గురిచేసేలా ఉన్నాయని వారు ఆరోపిస్తున్నారు.అందుకే తమ కులం పేరును మార్చాలని కోరుతున్నారు. నాలుగవది బు డబుక్కల కమ్యూనిటి. వీళ్లు కూడా తమ పేరును మార్చుకోవాలని కోరుతున్నారు.బుడబుక్కల పేరు స్థానంలో క్షత్రియ,శివ క్షత్రియ,రామ జోష,ఈ మూడు పేర్లను పరిగణలోకి తీసుకున్నారు. వీటిలో ఏదో ఒక పేరు పెట్టనున్నట్లు తెలుస్తోంది.అయిదవది ఆర్య క్షత్రియ కమ్యూనిటి.వీళ్లు కూడా తమకులం పేరు మార్చ మని కోరుతున్నారు.
ఇక ఆరోవది వీరముష్టి కమ్యూనిటి.వీళ్లు తమ కులానికి వీరభద్రీయ అనే పేరు మార్చాలని ప్రతిపాదన చేశారు.ఈ కమ్యూనిటికి చెందిన విద్యార్థు లు, ప్రొఫెషనల్స్ బయట తమ కులం పేరు చెప్పుకోలేకపోతున్నా మని అంటున్నారు.అందుకే తమ కులం పేరు మార్చాలని కోరుతున్నారు.మొత్తంగా ఈ ఆరు కమ్యూనిటి పేర్లు త్వరలో మారనున్నాయి. అయితే ఈ కులాల పేర్లు ఫైనల్ చేసేముందుఎలాంటి అభ్యంతరం లేకుండా జరగాలని చూస్తున్నామని బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్ తెలిపారు.

# అంబరాన్నంటిన
# ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

### - మిర్యాలగూడ డివిజన్లో పండగ వాతావరణం నెలకొల్పింది
### - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో
### కనీవినీ ఎరగని రీతిలో మంగ్లీ టీమ్స్ చే కల్చరల్ ప్రోగ్రామ్స్
### - ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు...
### సేవా కార్యక్రమాలు స్వీట్, నిత్యవసర సరుకులు,పండ్ల పంపిణీ

**మొదటి పేజీ తరువాయి**

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 5:**
మిర్యాలగూడ పోరాటాల గడ్డమీద ఉద్భవించిన బి.ఎల్.ఆర్ అలుపెరుగని ఉద్యమ వీరుడు రైతులకోసం పాటుపడుతున్న శ్రామికుడు ..మనసున్న ఎమ్మెల్యే రైతు బంధువుడు, బత్తుల లక్ష్మారెడ్డి 56 జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలో మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ లో సౌత్ ఇండియన్ సింగర్ మంగ్లీ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ సౌండ్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సెప్ట్ సాంస్కృతిక కల్చరల్ ప్రోగ్రామ్స్ 20వేల మంది అభిమానులతో పుట్టిన రోజు వేడుకలు అంబరాన్నంటాయి.జన సందోహం నడుమ కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో ప్రజలు తమ అభిమాన నాయకుడికి తమదైన శైలిలో టి.వి.టి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో 200 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి బీదలకు 25 రైస్ బ్యాగ్,నిత్యవసర సరుకులు అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఆభిమానాన్ని చాటుకున్నారు.డివిజన్ పరిధిలోని పల్లె పల్లెనా పండుగ వాతావరణం నెలకొంది.కాంగ్రెసు పార్టీ శ్రేణులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కేక్ కట్ చేసి సంతోషం వ్యక్తం చేశారు. మిర్యాలగూడ డిఎస్పి కె .రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రోగ్రాం విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్,మిర్యాల గూడ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరికొప్పుల సైదులు, వేములపల్లి మండల మాజీ ఎంపీపీ పుట్టల కృపయ్యమాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్, ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, మేక మాణిక్యం, జోజి, రమేష్,మాజీ సర్పంచ్ కోల సైదులు, వీరేందర్, అనిల్,మిన్నయ్య, శాలెంరాజు, కరుణాకర్, సుందర్,సైదులు, యాకోబు, ఎల్.సైదులు,కొల పెద్ద సైదులు, కోటయ్య సతీష్,సురేష్, కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల జీవితాలతో
# చెలగాటమాడుతున్న ప్రభుత్వం

### - రూ.800 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకపోవడంతో మూతపడ్డ డిగ్రీ కళాశాలలు - హరీశ్ రావు, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే



సిద్దిపేట మే 4(తెలంగాణ పత్రిక):బడా కాంట్రాక్టర్లకు వేలకోట్ల బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా విద్యార్థుల ను సతాయిస్తోందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు విమర్శించారు. ఎక్స్ వేదికగా ఆదివారం ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరి, విద్యార్థుల పాలిట శాపంగా మారి విద్యార్థుల చదువును, జీవితాలను ప్రశ్నార్థకం చేస్తున్నదని విమర్శించారు.డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ. 800 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ఆరు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచడంలో పడిందన్నారు. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి రావడం ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని చెప్పారు. సకాలంలో పరీక్షలు నిర్వహించకపోవడంతో పీజీసెట్, లా సెట్, ఇతర పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారని తెలిపారు.ఏప్రిల్ నెలలో జరగాల్సిన డిగ్రీ పరీక్షలను కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికీ జరపక పోవడ ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అన్నారు. మరోవైపు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు డిగ్రీ పరీక్షలు నిర్వహించకుండా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయని తెలిపారు. కళాశాల యాజమాన్యాలు అప్పులు తెచ్చి బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. అద్దెలు, అప్పులు పెరిగిపోవడంతో ఈ ఏడాది డిగ్రీ అడ్మిషన్లను నిలిపి వేశారని చెప్పారు. కొన్నిచోట్ల కళాశాలలకు తాళం వేసి ఇప్పటికే సెలవులు ప్రకటించారని పేర్కొన్నారు. సీఎం, మంత్రులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రారంభించిన పథకాన్ని ఎలాంటి మార్పు లేకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేసి గొప్ప మనసు చాటుకున్నారని తెలిపారు. కరోనా వంటి ఆర్థిక సంక్షోభ కాలం సహా, ఏనాడు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు ఆపలేదన్నారు. ప్రతి ఏటా సగటున రూరెండు వేల కోట్ల చొప్పున, తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో మొత్తం రూ.19,000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేసామని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 17 నెలల్లో 17 పైసలను కూడా ఫీజు రియంబర్స్మెంట్ కింద విడుదల చేయలేదని పేర్కొన్నారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాథమ్యాలలో విద్య అనేది మిథ్య అని స్పష్టమవుతోందని తెలియజేశారు. యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల విద్య భరోసా కార్డు ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో పెట్టారని, దానికి అతి గతి లేదన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఇంకా మెరుగైన రీతిలో కొనసాగిస్తామని మేనిఫెస్టోలో చెప్పి, మరుగున పడేలా చేశారని విమర్శించారు. పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లిస్తామని నిండు అసెంబ్లీలో విద్యా శాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు గాలి మాటలే అయ్యాయి అన్నారు.రెండు నెలల్లో మొత్తం బకాయిలు క్లియర్ చేస్తామని, కళాశాల యాజమాన్యాలకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయని విమర్శించారు. మాటమీద నిలబడేది లేదు, ఇచ్చిన హామీలు నెర వేర్చేది లేదు. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరిదీ అదే దారి. అని విమర్శించారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వడం ఈ రేవంత్ అన్న బాధ్యత' అంటూ స్పీచులు దంచే సీఎం గారు ఈ నిర్లక్ష్యానికి ఎవరు బాధ్యులు? అని నిలదీశారు.విద్యార్థుల పరీక్ష ఫీజులు కూడా చెల్లించని దారుణమైన స్థితిలో మీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ 17 నెలల పాలనలో సంక్షేమ హాస్టళ్లు, డిగ్రీ కళాశాలలు, వైద్య కళాశాలలకు తాళాలు పడ్డాయని,ఇక గురుకుల విద్యాలయాల దీన గాథ చెప్పనలవి కాదన్నారు. ఇది ఏడాదిన్నర పాలనలో విద్యావ్యవస్థలో తెచ్చిన కాంగ్రెస్ మార్కు మార్పు పేర్కొన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, తక్షణం డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థుల జీవితాలు అంధకారం కాకుండా కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## నూతన పెట్రోల్ బంకు ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



ఎద్దపల్లి, ప్రతినిధి మే 04 ( తెలంగాణ పత్రిక ) ఓదెల మండలం కొలనూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మి నరసింహా పెట్రోల్ బంకు ను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యేచింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు అనంతరం యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెట్రోల్ బంక్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు





వెల్దుర్తి, మే 04, (తెలంగాణ పత్రిక): వెల్దుర్తి మండల కేంద్రంలో ఆదివారం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గౌడ సంఘం నాయకులు సన్మానించారు. ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల టాపర్ గా నిలిచిన రెండో ర్యాంకు సాధించిన చంద్ర వర్ధన్ గౌడ్(553), మూడో ర్యాంక్ జగ్గా శ్రీ చరణ్ గౌడ్(551), నాలుగో ర్యాంక్ హనుమాద్రి పావని(550) ,అంగడిపేట శివాని(530) అనే విద్యార్థులను ఘనంగా సన్మానించారు. శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్గముత్తా గౌడ్, డాక్టర్ వెంకట గౌడ్, శాకారం శ్రీనివాస్ గౌడ్, అంగడిపేట రమేష్ గౌడ్, బిక్షపతి గౌడ్, నరేందర్ గౌడ్ నగేష్ గౌడ్, అశోక్ గౌడ్, వీర గౌడ్, బిక్షపతి గౌడ్ చిన్న, చంద్రశేఖర్ గౌడ్, నరసింహులు గౌడ్, బి డి ఎల్ రాములు గౌడ్, అంగడిపేట అంజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జస్టీస్ శ్రీ మధుసూదన్ రావు



వేములవాడ, మే,4, తెలంగాణ పత్రిక:శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనార్థం వేములవాడకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు జస్టిస్ మధుసూదన్ రావు కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తదుపరి న్యాయమూర్తి శ్రీ లక్ష్మీ గణపతి దర్శనం, మరియు రాజన్న దర్శనం మరియు అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు అద్దాల మండపంలో ఆశీర్వచన ఏర్పాట్లు చేయగా, ఆలయ అర్చకులు మరియు వేద పండితులు జస్టిస్ మధుసూదన్ కి వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సహాయ కార్య నిర్వహణ అధి కారి బి శ్రీనివాస్, జస్టిస్ కి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వహణాధికారి జి అశోక్, ఆలయ పర్యవేక్షకులు జి శ్రీనివాస్ శర్మ, నునుగొండ రాజేందర్, పురాణం వంశి మోహన్, గొట్టం గిరిబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను సన్మానించిన పిల్లి నాగరాజు ముదిరాజ్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 4 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ బాగాయత్ లో గల కాల భైరవ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్బంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను శాలువాతో సత్కారించిన ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజ్ ముదిరాజ్ ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్

# చర్చల ప్రసక్తే లేదు...తుపాకీ వీడాల్సిందే

### - మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్ పాలకులు- కరీంనగర్ లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

### కొత్తపల్లిలో బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు




కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 4 "మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్. నిషేధిత సంస్థతో చర్చల ప్రసక్తే లేదు... వాళ్ల తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వాళ్ల ప్రవర్తన మార్చుకోవాల్సిందే."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మావోయిస్టు సమస్యను సామాజిక కోణంతో చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆపరేషన్ కగార్ ను ఆపాలంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. "తుపాకులు చేతపట్టి అమాయక ప్రజలను, గిరిజనులను కాల్చి చంపడాన్ని సామాజిక కోణంతో చూడాలనడం ఏం పద్ధతి. బాంబులు (క్లైమోర్ మైన్స్) అమర్చి పోలీసులను తునాతునలు చేసి చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలా? అసలు మావోయిస్టులపై నిషేధం విధించిందే కాంగ్రెస్ పాలకులు కదా? ఇప్పుడు సామాజిక కోణం, చర్చలంటూ సన్నాయి నొక్కులు నొక్కడమేంది? ఎంతో మంది ప్రజలను, గిరిజనులను, పోలీసులను కాల్చి చంపినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా?"అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మావోయిస్టులపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని సవాల్ విసిరారు. కరీంనగర్ లోని కొత్తపల్లిలో ఆదివారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు. ఆపరేషన్ కగార్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విడ్డూరం. నక్సల్స్ సమస్యను సామాజిక కోణంతో చూస్తున్నామని చెప్పడమేంది? ఇదెక్కడి పద్ధతి? మావోయిస్టుల చేతిలో తుపాకులున్నాయి. గిరిజనులను, అమాయకులను కాల్చి చంపుతున్నారు. బాంబులు పెట్టి పోలీసులను చంపుతున్నారు. ఇంత జరుగుతుంటే సామాజిక కోణంతో చూడాలని చెప్పడమేంది? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలే కదా మావోయిస్టులను నిషేధించింది. కానీ ఇప్పుడు మళ్లీ ఆ కాంగ్రెస్ నాయకులే నక్సల్స్ తో చర్చలు జరపాలని చెప్పడం వాళ్ల ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా? "అసలు ఇక్కడ మావోయిస్టులపై నిషేధం ఉంది కదా? నిషేధం విధించింది ఇక్కడి పాలకులే కదా. మరి మావోయిస్టులపై నిషేదం తొలగించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? సమాధానం చెప్పాలి. నిషేధం తొలగించకుండా, తుపాకీతో పట్టుకుని అమాయకులను కాల్చి చంపుతున్నోళ్లతోని చర్చలేంది? గిరిజనుల చేతిలో తుపాకులుండవ్ కదా? వాళ్లు ఎవరినీ చంపరు. వాళ్లు మనుషులను చంపడానికి బాంబులు పెట్టరు. అవన్నీ చేసేది మావోయిస్టులే. ఆ నిషేధిత సంస్థతో ప్రభుత్వం ఎట్లా చర్చలు జరుపుతుంది? కేసీఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వస్తడు. మళ్లా కనబడడు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి పోటీ పడి నక్సల్స్ గురించి మాట్లాడుతున్నరు. మహాముత్తారంలో ఎస్ఐ భార్య శ్రీమంతం చేసుకునే సమయంలో బాంబులు పెట్టి నక్సల్స్ ఆ ఎస్ఐని చంపేశారు. అప్పుడే కానిస్టేబుల్ ను చంపేశారు. దూరదర్శన్ జర్నలిస్టును చంపేశారు. బీజేపీ నాయకులు సామ జగన్మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, రామన్నగోపన్నలను చంపేశారు. అంతెందుకు మీ కాంగ్రెస్ నాయకులను ఎంతో మంది చంపేశారు. శ్రీపాదరావు వంటి అజాత శత్రువును కూడా నక్సల్స్ చంపేశారు. కేసీఆర్ టీడీపీలో ఉండగా ఆ పార్టీ నాయకులను ఎంతోమందిని చంపేశారు. అప్పుడెందుకు మీరు మాట్లాడలేదు. బాంబులు అమర్చి పోలీసులను తునాతునకలు చేసి నక్సల్స్ చంపుతుంటే రేవంత్ రెడ్డి, కేసీఆర్ సమర్థిస్తారా?... గిరిజనులను, అమాయక ప్రజలను ఇన్ ఫార్మర్ల పేరుతో కాల్చి చంపుతుంటే సమర్థిస్తారా? సమాధానం చెప్పాలి. మేం మాత్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదు. తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వారి వైఖరి మారాల్సిందే. వాళ్లతో చర్చలు జరిపే సందర్భమే రాదు. పాకిస్తాన్ పౌరులను తిరిగి పంపే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. దేశమంతా ఈ విషయంపై సీరియస్ గా చర్చలు తీసుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం సరికాదు. ఇప్పటికీ చాలా మంది పాస్ పోర్టు, వీసాల్లేకుండా ఇక్కడ నివసిస్తున్నట్లు సమాచార



ముంది. రోహింగ్యాలు చాలా మంది ఇక్కడే నివసిస్తున్నారు. రోహింగ్యాలపై వైఖరిని తెలియజేయాలి. దీనిని శాంతిభద్రతల సమస్యగా చూడాలే తప్ప మతం కోణంతో, రాజకీయ లబ్ది కోణంతో చూస్తే హైదరాబాద్ టెర్రరిస్టులకు అడ్డాగా మారే ప్రమాదముందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి వారం రోజులైంది. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని బుకాయిస్తూ వచ్చారు. మరి నివేదిక వచ్చి వారం దాటింది. చర్యలెందుకు తీసుకోవడం లేదు. ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. ప్రజలను మభ్యపెట్టడానికి డ్రామాలాడుతున్నయ్. అవినీతికి పాల్పడ్డ బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ కాపాడుతోంది. 6 గ్యారంటీల వైఫల్యాలపై మాట్లాడకుండా బీఆర్ఎస్ కాంగ్రెస్ ను కాపాడుతోంది. ఇప్పుడు ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతూ ప్రజా సమస్యలను, 6 గ్యారంటీలను దారి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నాయి. కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. ఎందుకంటే కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. 52 శాతం జనాభా ఉన్న బీసీలను 46 శాతంగా చూపారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేస్తున్నామని చెప్పి...అందులో నుండి 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కేటాయించారు. నిజానికి కాంగ్రెస్ బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తానంటోంది. అయినా ఇప్పటికే మోదీ ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోంది. ఇక కాంగ్రెస్ చేసిందేముంది? బీసీల జనాభాను తగ్గించి చూపారు. అందుకే కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు అని అన్నారు

## ఇందిరమ్మ స్థలాల లబ్ధిదారులు..ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులా. ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలి

కొడిమ్యాల మే 04తెలంగాణ పత్రిక.:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాల లబ్ధిదారులు అనర్హుల అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేదల సొంతింటి కల నెరవేరాలని 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జగిత్యాల జిల్లా కొడిమ్యాలలో మండల కేంద్రానికి చెందిన 193 మంది లబ్ధిదారులకి ఇంటి స్థలాలు కేటాయించి పట్టా పత్రాలు అందజేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ఇండ్ల కేటాయింపులో నిర్లక్ష్యం చేయడంతో లబ్ధిదారుల ఇంటి కల ఆగమ్యగొచరంగా మారింది.గత పది సంవత్సరాల నుండి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగిన అధికారులు పట్టించుకోలేదని, లబ్ధిదారులు చివరకు కోర్ట్ ద్వారా స్థలాలు పొందిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ కాలయాపన చేస్తున్నారని వాపోతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం లక్కీ డ్రా ద్వారా 92 మందికి ప్లాట్ల నెంబర్లు కేటాయించింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన బీసీ



కాలనీ ఇందిరమ్మ స్థలాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ బాధితులు వేడుకుంటున్నారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల స్థలాల లబ్ధిదారుల్లో ఒంటరి మహిళ, వితంతులు, గత కొన్ని యేండ్ల నుండి అద్దె (కిరాయి) ఇండల్లో నివసిస్తున్నవారు ఉండటం గమనార్హం..

## కాలభైరవ స్వామిని దర్శించుకున్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 4 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ బాగాయత్ లో గల కాల భైరవ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ సందర్బంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఆ కాల భైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపురం మండల బీ సి ఎఫ్ అధ్యక్షులు గా బోలోమోని ఆంజనేయులునియామకం

శ్రీరంగాపూర్ మండల్ తెలంగాణ పత్రిక ప్రతినిధి కె మద్దిలేటి మే 4 వెనుకబడిన కులాల సమాఖ్య (%దీజఖీ%) శ్రీరంగాపురం మండల అధ్యక్షులు గా మండల కేంద్రానికి చెందిన బోలామోని ఆంజనేయులు కు రాష్ట్ర అధ్యక్షులు నాగనామోని చెన్న రాములు నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్బంగా బోలామోని ఆంజనేయులు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతి రావు పూలే గారి వెట్టి చాకిరి, బానిసత్వ నిర్మూలన ఉద్యమ స్ఫూర్తి, బాబా సాహెబ్ అంబేద్కర్ గారి బీ సీ, ఎస్సి, ఎస్టీ, మరియు మైనారిటీ ల రాజ్యాధికార పోరాటమే మార్గం గా ఎంచుకుని దాదా సాహెబ్ కాన్షి రామ్ సార్ పని విధానం తో రాష్ట్రం లో సామాజిక, బహుజన రాజ్యాన్ని సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీ సి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భగవంతు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తిరుపతయ్య యాదవ్, బీ సి ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కురుమయ్య ముదిరాజ్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, పెబ్బేరు మండల అధ్యక్షులు కంచిరావు పల్లి



మన్యం ముదిరాజ్, కొత్త కోట మండల అధ్యక్షులు గంగాధర్, మైనారిటీ ఫెడరేన్ కొత్తకోట మండల అధ్యక్షులు ఖాదర్భాషా,మహిళా నాయకురాలు జనంపేట లీలావాతమ్మ, శ్రీరంగాపురం ఎస్సీ ఎఫ్ సభ్యులు సంపత్ కుమార్, వనపర్తి కృష్ణయ్య బీ సి ఎఫ్ మరియు ఎస్సి ఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

దుబ్బాక ప్రతినిధి, మే04 (తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గం తొగుట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు నెల 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆదివారం పాఠశాల స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తుకు కావాల్సినవి ఆధార్ కార్డు జిరాక్స్, 5వ తరగతి పూర్తయినట్లుగా బోనోఫైడ్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఇటీవలే దిగినవి 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సెలెక్ట్ అయిన వారి వివరాలను జూన్ నెల 5 నాడు పాఠశాలలో నోటీస్ బోర్డ్ లో వెయ్యడం జరుగుతుందని అన్నారు. వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ లు 7893163472, 7702379220.

## ఘనపంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మునగాల - ప్రతినిధి, మే 4, (తెలంగాణ పత్రిక) మునగాల మండలం ముకుందాపురం గ్రామ జెడ్పీ హెచ్ పాఠశాల 2004 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆనాటి విద్యార్థి సైదులు మృతిచెందగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆనాటి ఉపాధ్యాయులను పుష్ప గుచ్చాలు చల్లి సగర్వంగా ఆహ్వానించారు. ఆనాట్ జ్ఞాపకాలు విద్యార్థులుగా ఒక్కొకరు గుర్తుచేసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాటికి విద్యార్థులు నేటి విద్యాలయాల్లో కనిపించడం లేదన్నారు. ఉపాధ్యాదులంటే భయం, గౌరవం, ఉండేది ఈనాడు విద్యార్థులను చూసి ఉపాధ్యాయులు భయపడే పరిస్థితి ఉందన్నారు. మన పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎందరో ఉన్నత ఉద్యోగములో ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనాట్ జ్ఞాపకాలు గుర్తుచేసుకుని ఆనందించారు. జీవితంలో ఎవరికి కష్టం వచ్చినా ఒకరికొకరు అండగా నిలవనుకున్నారు. ఆనాటి రోజులే బాగుండేదని బాల్యంలో ఉన్న ఆనందం అనుభూతి నేటికి మరువలేనిదని అనుకున్నారు. కార్యక్రమంలో మాజీ హెడ్మాస్టర్ , నారాయణ రావు, అప్పారావు, చిలుకూరు హెడ్మాస్టర్ కరుణాకర్ రెడ్డి, అనంతరాములు, శ్రీనివాస్ రావు, సత్యనారాణ, ఫరీద్దీన్, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 4 ( తెలంగాణ పత్రిక ) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ భరత్ నగర్ కి చెందిన తలకొండ కుమార్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో దొంగిలించి డబ్బు మరియు కొన్ని వస్తువులు ఎత్తుకెళ్లారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే వారి ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పడం జరిగింది. ఏసీపీ , సి ఐ తో మాట్లాడి దొంగలను తొందరలోనే గుర్తించి కుటుంభానికి న్యాయం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, రాజు ,మనేమ్మా, లక్ష్మి నారాయణ పటేల్, ఆనంద్ చారి, యకయ్యా, రాజిరెడ్డి , ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆద్య డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 04:యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున ఆద్య డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోటకొండూర్ మండల పరిధిలో గల ప్రజలు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలి కోరారు.అనంతరం డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు కె శ్రీకర్,హరీష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎత్తొండ క్యాంపులో వాటర్ ప్లాంట్ ప్రారంభం... రామకృష్ణ మఠం హైదరాబాద్ వారి సౌజన్యంతో...



కోటగిరి తెలంగాణ పత్రిక మే 4. కోటగిరి మండలంలోని ఎత్తొండ క్యాంప్ (గౌతమ్ నగర్ కాలనీ)లో రామకృష్ణ మఠం హైదరాబాద్ వారి సౌజన్యంతో శ్రీ రేణుక ఎల్లమ్మ వాటర్ ప్లాంట్ నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఈ వాటర్ ప్లాంట్ ను మాజీ ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ ఎలమంచిలి శ్రీనివాసరావు ప్రారంభించారు ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాలనీవాసులు ఈ వాటర్ ప్లాంట్ పరిశుభ్రంగా ఉంచుకుంటూ శుద్ధి చేసిన వాటర్ ను ప్రతిరోజు తాగాలని సూచించారు. ఎండాకాలం ఎండలు అధికంగా ఉండటంతో చల్లని నీరును త్రాగి ఎండ తీవ్రత నుండి ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గోగినేని శ్రీనివాసరావు ఎత్తొండ క్యాంప్ భీముడు గౌతమ్ నగర్ కాలనీ సంజు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డె ఓబన్న ఆశయాలు సాధించాలి : ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 04 యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వడ్డె ఓబన్న విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు.ర్యాలీలో పాల్గొని ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర కుల సోదరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.వడ్డె ఓబన్న విగ్రహం ఆవిష్కరించడం చాలా సంతోషంగా వుందని ఓబన్న ఆశయాలు సాధించాలన్నారు.ఆలేరు నియోజకవర్గంలో నా గెలుపుకు వడ్డెర సోదరులు ఉయ్యాల వారి నర్సింహా రెడ్డి గారి కి ఎలా తోడుగా ఉన్నారో వడ్డెర సోదరులు కూడా అలా నాకు కృషి చేశారని అన్నారు.తొలితరం స్వాతంత్ర సమరయోధుడు ఓబన్న అన్నారు.రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి జీవితాంతం తోడుగా ఉండి అనేక పోరాటాలు చేశాడు వడ్డే ఓబన్న చేశాడని అన్నారు..బడుగు బలహీన వర్గాల నుండి ఎదిగిన పోరాటయోధుడు కొనియాడారు..అలాంటి మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన వడ్డే ఓబన్న జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు.వడ్డెర జాతికే కాకుండా యావత్ తెలుగు ప్రజలకు వడ్డె ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ

రాయికల్ మే 4(తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాలలో చక్కటి ప్రతిభ కనబరిచారు 544 మార్కులు సాధించిన ఏముండ్ల శైలజ 543 మార్కులు సాధించిన కండ్లపల్లి రక్షిత 539 మార్కులు సాధించిన పెద్ది మహితలను ఎంఈఓ రాఘవులు అభినందించారు. 19 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు రావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు వీరికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను సహకరించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు రావడం పట్ల ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను అభినందించారు .ఈ కార్యక్రమంలో పొన్నం రమేష్, మండ లోజు రవీందర్ ,చిప్ప మల్లేశం, గంగ జమున, సత్యనారాయణ, గంగాధర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# ఎన్నికల్లో హామీ ఇచ్చి అమలు చేసిన పథకాలను ప్రచారం నిర్వహించుకోవడంలో కాంగ్రెస్ విఫలమవుతుంది

## సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్...



కోటగిరి తెలంగాణ పత్రిక మే 4. కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలను అమలు చేస్తున్నప్పటికీ ప్రచారం చేసుకోవడంలో విఫలం చెందుతుందని అన్నారు గత ప్రభుత్వం సంబండవర్గాలకు ఎన్నో హామీలు ఇచ్చిందని దళితులకు ముఖ్యమంత్రి ఇస్తామని, ఇంటింటికి ఉద్యోగం, అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డు, రైతాంగానికి లక్ష రుణమాఫీ ఇంకా అనేకమైన హామీలు ఇచ్చి నెరవేర్చలేదని అన్నారు. రాష్ట్రంలో ఒక లక్ష 58 వేల కోట్లు అప్పుతెచ్చి బిఆర్ఎస్ తెచ్చిన అప్పులకు వడ్డీనే ఒక లక్ష 52 వేల కోట్లు చెల్లించిందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి రుణమాఫీ చేసినప్పటికీ ఇంకా రెండు లక్షలపై ఉన్నవారికి రెండు లక్షల రూపాయలు రుణం మాఫీ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు పట్టాదారే కాకుండా కష్టపడ్డ రైతులకు బోనస్ రూపంలో చెల్లించడం శుభపరిణామని అన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఏ.విటల్ గౌడ్, నాయకులు బర్ల.సునీల్ కుమార్, శివరాజ్, పండరి పాల్గొన్నారు

# దుబ్బాక ఐఓసి అంతా....గందరగోళం

### - అధికారులు మారిన..వారి పేర్లు మాత్రం మారడం లేదు. - ఐఓసీ ప్రారంభించిన కొద్ది రోజులకే పగుళ్లు వచ్చిన గోడలు.







దుబ్బాక ప్రతినిధి, మే04 (తెలంగాణ పత్రిక): గత ప్రభుత్వంలో సిద్దిపేట జిల్లా దుబ్బాకలో ఎస్డిఎఫ్ నిధులతో 2017-2018 సంవత్సరంలో సమీకృత కార్యాలయ భవన సముదాయం నిర్మించారు.అతి కొద్ది రోజులకే భవనం పగుళ్ళ తో వచ్చినది.అధికారులు మారిన స.హా చట్టం బోర్డులో మాత్రం వారి పేర్లు మారడం లేదు ఇట్టి విషయంపై తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం... సార్లు మారినా స.హా చట్టం బోర్డులో పేర్లు మారడంలేదు దుబ్బాకకు ఎంతో మంది తహశిల్దార్ లు, డిప్యూటీ తహశీల్దార్ లు వస్తున్నారు...బదిలీలపై వెళ్తున్నారు.కానీ గతంలో పని చేసిన తహశీల్దార్ వెంకట్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సందీప్ బదిలీపై వెళ్ళడంజరిగింది. అనంతరం

నూతన తహశీల్దార్ గా సంజీవ్ కుమార్ పదవి బాధ్యతలు చేపట్టారు. నూతన అధికారి వచ్చి దాదాపు 7 నెలలు గడిచినా కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండవలసిన సమాచార హక్కు చట్టం బోర్డులో మాత్రం అధికారుల పేర్లు మారినా పాపాన పోలేదు.కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన రైతులు, ప్రజలు అధికారులు అందుబాటులో లేని సమయంలో బదిలీపై వెళ్లిన అధికారులకు ఫోన్ వెళ్తుందని ప్రజలు ఎంతో సందేహపడుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండవలసిన అధికారుల పేర్లు, వారి ఫోన్ నంబర్స్ బహిరంగంగా బోర్డులో లేకపోవడం వెనకాల గల మతలబ్ ఏంటో...మారి...!? అధికారులు మారినా స.హా చట్టంలో పేర్లు మారకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇట్టి విషయంపై దుబ్బాక తెలంగాణ పత్రిక ప్రతినిధి తహశీల్దార్ కి సూచించినా ఆ..అధికారి మాత్రం మారలేకపోయింది.

విచ్చల విడిగా అక్రమ దందాలు

మండలంలో పలు చోట్ల అనేక రోజుల నుండి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక, మట్టి, తరలిస్తున్నా....మండల రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లే ఉన్నదని, జిల్లా సరిహద్దులలో అక్రమ రేషన్ బియ్యం దందా జోరుగా ఉన్నా ఇతర జిల్లాల అధికారులు వచ్చి ఇక్కడ పట్టుకున్నా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లు ఉన్నవని ప్రజలలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



ఎస్డీఎఫ్ నిధులతో ఐఓసీ నిర్మాణం

దుబ్బాక మండలంలో 2017-2018 సంవత్సరానికి గాను ఎస్డీఎఫ్ నిధులతో అంచనా విలువ 1700 లక్షలతో సమీకృత కార్యాలయ భవనం మంజూరు చేసి నిర్మించిన ప్రభుత్వం.గత ప్రభుత్వం హయాంలో 02.10.2023 న ప్రారంభం జరిగింది.

నాణ్యత లోపమే కారణమా..!?

దుబ్బాక సమీకృత కార్యాలయ భవనం అంతా బాగున్నదనుకుంటే పొరపాటే ప్రారంభించిన దాదాపు 2 సంవత్సరాలకే పగుళ్లు రావడంతో నిర్మించడంలో నాణ్యత లేనట్టే కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందని ప్రజలు అంటున్నారు.లక్షలు వెచ్చించి కట్టి అతి కొద్దిరోజులకే పగుళ్లు రావడంతో ప్రజలు గుస గుసలు అంటున్నారు.

అదనపు ఆర్ఐ ని నియమించాలి

గతంలో 3 రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు ఉండడంతో పని సులభంగా జరిగిందని ప్రజలు అంటున్నారు.నేడు ఒక్కరే ఆర్ఐ కావడంతో మండలంలో ఉన్న అన్ని గ్రామాల సమస్యలు తీరడం లేదనీ రైతులు ఆందోళనలో చెందుతున్నారు.

# ఐలు ఆధ్వర్యంలో ఈ నెల మే 10,11 తేదీ లలో జరిగే రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరాలను జయప్రదం చేయాలి..

## ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 04 న్యాయవాదులు తమ వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు ఆధ్వర్యంలో మే 10,11 తేదీలలో మంచిర్యాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల కు హాజరై జయప్రదం చేయాలని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు.ముఖ్యమైనటువంటి అంశాలపై ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్,ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్,ప్లీడింగ్ అండ్ డ్రాఫ్టింగ్స్,నూతన చట్టాలపై అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందనీ ఆయన అన్నారు.నిరంతరం సమస్యల పరిష్కారం కోసమే పోరాటాలే కా కుండా వృత్తికి సంబంధించి అధ్యయనం అధ్యయనం సమాజం అధ్యయనం కూడా ముఖ్యమని ఆయన అన్నారు.కావున జిల్లాలో ఉన్నటువంటి న్యాయవాదులు ఈ శిక్షణ తరగతులకు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదువ సోమయ్య, అధ్యక్షులు బోల్లెపల్లి కుమార్,ఉపాధ్యక్షులు తడాక మోహన్, పాల్వంచ జగతయ్య, ఎండి నిహాల్,సహాయ కార్యదర్శులు సూదగాని శ్రీహరి,సీసా శ్రీనివాస్ చింతల రాజశేఖర్ రెడ్డి బొడ్డు కిషన్ పాల్గొన్నారు.



## వడ్డె ఓబన్న ఆశయాలు సాధించాలి : ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 04: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వడ్డె ఓబన్న విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు.ర్యాలీలో పాల్గొని ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర కుల సోదరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.వడ్డె ఓబన్న విగ్రహం ఆవిష్కరించడం చాలా సంతోషంగా వుందని ఓబన్న ఆశయాలు సాధించాలన్నారు.ఆలేరు నియోజకవర్గంలో నా గెలుపుకు వడ్డెర సోదరులు ఉయ్యాల వారి నర్సింహా రెడ్డి గారి కి ఎలా తోడుగా ఉన్నారో వడ్డెర సోదరులు కూడా అలా నాకు కృషి చేశారని అన్నారు.తొలితరం స్వాతంత్ర సమరయోధుడు ఓబన్న అన్నారు.రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి జీవితాంతం తోడుగా ఉండి అనేక పోరాటాలు చేశాడు వడ్డే ఓబన్న చేశాడని అన్నారు..బడుగు బలహీన వర్గాల నుండి ఎదిగిన పోరాటయోధుడు కొనియాడారు..అలాంటి మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన వడ్డే ఓబన్న జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు.వడ్డెర జాతికే కాకుండా యావత్ తెలుగు ప్రజలకు వడ్డె ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమన్నారు.



## రాయికల్ ప్రగతి పాఠశాలలో వైభవంగా నవచండీయాగం



రాయికల్,మే 4(తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా ఘనంగా జరుగుతున్న నవచండీయాగం ఆదివారం ముగింపు వేళ అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ మహాయాగంలో బ్రహ్మశ్రీ జ్యోతిష్య జ్ఞాన రత్న రమేష్ శర్మ నేతృత్వంలో వేద పండితులు వేదమంత్రోచ్చారణలతో యాగాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యాగసమాగమాన్ని ఆధ్యాత్మికంగా ఆస్వాదించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు,యాగఫల హస్తదానం,పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సమర్పించిన పుష్పాలు, నైవేద్యాలతో దేవతామూర్తి దర్శనం భక్తులను భక్తిరసంలో మునిగిపోయేలా చేసింది. కార్యక్రమంలో భాగంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొనడం విశేషం. నవచండీయాగం ముగింపు సందర్భంగా బ్రహ్మశ్రీ రమేష్ శర్మ మాట్లాడుతూ, “ఇలాంటి యాగాలు సమాజానికి శాంతిని, సాంస్కృతిక విలువలను ప్రసారం చేస్తాయి” అని పేర్కొన్నారు.ఈ యాగంలో ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,అధ్యాపకులు, భక్తులు పాల్గొన్నారు.



## భగీరథుడి అడుగు జాడల్లో నడవాలి..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 4.ప్రతీ ఒక్కరూ భగీరథుడి అడుగు జాడల్లో నడవాలని సగర సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని శ్రీరాములపేట, కొత్తపల్లి, రెడ్డిపల్లి, వల్బాపూర్ గ్రామాల్లో సగరుల కులగురువైన భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భగీరథ మహర్షి చిత్రపటం వేసి పూలమాలలు వేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనసగరులు భగీరథ మహర్షి వలే కఠోర శ్రమ చేస్తున్నారని, ఇప్పుడిప్పుడే ప్రభుత్వం నుండి గుర్తింపు లభిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సగర భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఆత్మగౌరవ ట్రస్ట్ సంయుక్త కార్యదర్శి, జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి, మండల అధ్యక్షుడు గుంటి అశోక్, ఆయా గ్రామాల నాయకులు దేవునూరి రాజేందర్, కుర్మిండ్ల మల్లయ్య, దేవునూరి రఘు, గుంటి రాజయ్య, గుంటి తిరుపతి, బొడిపెల్లి శ్రీనివాస్, పొడపత్రపు సారయ్య, బొడిపెల్లి రవీందర్, గుంటి శ్రీనివాస్, కట్ట శ్రీనివాస్, కట్ట మల్లేష్, కుర్మిండ్ల స్వామి, ఏరుకొండ సమ్మయ్య, నలుబాల కుమారస్వామి, నలుబాల మధు, కుర్మ పున్నంచందర్ తో పాటు ఆయా గ్రామాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 249వ వారం బాబాసాహేబ్ కు ఘన నివాళి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 4 (తెలంగాణ పత్రిక ) ఉప్పల్ జైభీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి వారం ప్రపంచ మేదావికి మణిహారం కార్యక్రమంలో భాగంగా 249వ ఆదివారం ఉప్పల్లోని నాలెడ్జి పార్క్ లో గల బోదిసత్వ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంనకు బషీర్బాగ్ కు చెందిన వేణ్ను న పూల మాల వేశారు. ఈ సందర్భంగా జై భీమ్ అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ గత 249 వారాలుగా ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కోసాగిస్తున్నమని ఇదే విధంగా భవిష్యత్తులో కూడా కొనసాగించాలి, 250 వ వారం సందర్భంగా ఘనంగా ఒక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర బాలరాజు, కోశాధికారి రాపోలు రవి, ఉపాధ్యక్షులు ఏసూరి బలపోచయ్య, సోసియేషన్ నేత నాగోల్ రమేష్, సాయిప్రసాద్, వేణు , సలహాదారు జొన్నపల్లి క్రాంతి రాజు పాల్గొన్నారు.

## అనంతపెట్ లో ఘనంగా నిర్వహించిన పెద్దమ్మ బోనాలు



నిర్మల్, జిల్లా- మామడ -మండల్ రిపోర్టర్, మే,4( తెలంగాణ పత్రిక) మామడ మండలంలోని అనంతపెట్ గ్రామంలో ఆదివారం రోజున గ్రామదేవత పెద్దమ్మతల్లి కి ఘనంగా బోనాలు జరిగాయి ఈ గ్రామంలో మహిళలు ప్రతి ఇంటిలోనుండి బోనాలతో తమ పిల్లలతో కుటుంబ సభ్యులతో కలిసి ఊరోగింపుగా డప్పు వాయిద్యాలతో సభ్యులు సంతోష సంబరాలతో ఊరేగింపుగా బోనాల ఉత్సవాలతో ఊరిలో పండుగ వాతావరణం తలపించింది. ఆ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని బోనాలు సమర్పించారు ఇందులో గ్రామ పెద్దలు నాయకులు తిరుమల్ రవి నరేష్ దావా మల్లేష్ రాజు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన 7 కేంద్రాలను సందర్శించిన గట్టి బందోబస్ ఏర్పాటు





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 04 :-నీట్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. ఈ రోజు ఆదివారం జరుగుతున్న నీట్ పరీక్ష సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 7 కేంద్రాలను సందర్శించి బయోమెట్రిక్ విధానాన్ని, సీసీ కెమెరాలను పరిశీలించి అన్ని పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, మెడికల్ క్యాంప్, విద్యుత్ సౌకర్యం ఏర్పాట్ల పై ఆరా తీసి, నీట్ పరీక్ష కు సంబంధించి పరీక్షా కేంద్రాల లో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## ఆటో కార్మిక సేవాసమితి



మందమర్రి టౌన్ మే0 4 (తెలంగాణ పత్రిక) ఆటో కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో మందమర్రి లోని ఎమ్మెల్యే కాలనీకి చెందిన గత పది రోజుల కిందట జూపాక నరసయ్య అకాల మరణం చెందినాడు వారికి సంతానము ఇద్దరు పిల్లలు వారు కూడా సుమారు ఏడు సంవత్సరాల క్రితం అకాల మరణం చెందినారు వారి కుటుంబం జీవన ఉపాధి కోల్పోవడం జరిగింది వారికి ఆటో కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులు కుటుంబానికి అందజేశామని ఆటో కార్మిక సేవా సమితి,చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో లివైస్ చైర్మన్లు సూరం శ్రీనివాస్ భూకాల సంతోష్ గోవిందుల శంకర్ గంగి పెల్లి అంజి కోప్పుల సంజీవ్ కోశాధికారి గోశిక ప్రభాకర్ బొల్లు రవి డైరెక్టర్లు బత్తిని రాజేష్ దుర్గం రాయమల్లు దుర్గం రవి. ఎలగందుల శ్రీనివాస్ మరియు డొనేటర్లు నీరేటి శ్రీశైలం బబ్బూరి రవి సంసాని దొరబాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మునగాల మండలం ముకుందాపురం గ్రామ జెడ్పీ హెచ్ పాఠశాల 2004 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆనాటి విద్యార్థి సైదులు మృతిచెందగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆనాటి ఉపాధ్యాయులను పుష్ప గుచ్చాలు చల్లి సగర్వంగా ఆహ్వానించారు. ఆనాట్జ్ఞాపకాలు విద్యార్థులుగా ఒక్కొకరు గుర్తుచేసుకున్నారు. ఉపాద్యాయులు మాట్లాడుతూ ఆనాటికి విద్యార్థులు నేటి విద్యాలయాల్లో కనిపించడం లేదన్నారు. ఉపాధ్యాదులంటే భయం, గౌరవం, ఉండేది ఈనాడు విద్యార్థులను చూసి ఉపాధ్యాయులు భయపడే పరిస్థితి ఉందన్నారు. మన పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎందరో ఉన్నత ఉద్యోగములో ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనాట్జ్ఞాపకాలు గుర్తుచేసుకుని ఆనందించారు. జీవితంలో ఎవరికి కష్టం వచ్చినా ఒకరికొకరు అండగా నిలవనుకున్నారు.



### దివి నుండి భూమికి గంగను

# తీసుకొచ్చిన భగీరథ మహర్షి

**- బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు భగీరథ మహర్షి జయంతి లో పాల్గొన్న మండల అధ్యక్షులు ధర్మేంద్ర సాగర్**

శ్రీరంగాపురం మండల్ తెలంగాణ పత్రిక ప్రతినిధి కె మద్దిలేటి మే 4 మండల కేంద్రంలో భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన బిసి పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షులు ధర్మేంద్ర సాగర్ మాట్లాడుతూ, భగీరథ మహర్షి హిందూ పురాణాలలో ఒక గొప్ప రాజు మరియు ఋషిగా ప్రసిద్ధి చెందారు. ఆయన ఇక్ష్వాకు వంశానికి చెందినవారు. భగీరథుడు తన పట్టుదల మరియు కఠోర తపస్సుతో స్వర్గం నుండి గంగా నదిని భూమికి తీసుకువచ్చినందుకు బాగా పేరు పొందాడు. వారి ఆత్మలకు శాంతి కలగాలంటే గంగాజలం అవసరమని తెలుసుకున్నాడు. అయితే, గంగ స్వర్గంలో ప్రవహిస్తూ ఉండేది. అంశుమంతుని తర్వాత అతని కుమారుడు దిలీపుడు కూడా గంగను భూమికి తీసుకురావడానికి ప్రయత్నించాడు కానీ విఫలమయ్యాడు. దిలీపుని కుమారుడైన భగీరథుడు తన పూర్వీకులకు మోక్షం కలిగించాలని దృఢంగా నిశ్చయించుకున్నాడు. భగీరథుడు బ్రహ్మదేవుని గురించి ఘోరమైన తపస్సు చేశాడు. అతని తపస్సుకు మెచ్చిన బ్రహ్మదేవుడు గంగను భూమికి పంపడానికి అంగీకరించాడు. అయితే, గంగ యొక్క ఉగ్రమైన ప్రవాహాన్ని తట్టుకునే శక్తి భూమికి లేదని హెచ్చరించాడు. కాబట్టి, భగీరథుడు శివుడిని ప్రార్థించి, గంగను తన జటాజూటంలో బంధించమని కోరాడు. శివుడు అంగీకరించడంతో, గంగ మొదట శివుని జటాజూటంలో ప్రవేశించి, ఆపై భూమిపై ప్రవహించడం ప్రారంభించింది. భగీరథుడు గంగను ముందు నడిపిస్తూ వెళ్ళగా, ఆమె అతనిని అనుసరించింది. అందుకే గంగను భాగీరథి అని కూడా అంటారు. భగీరథుని పట్టుదల మరియు కృషి కారణంగానే గంగ భూమికి చేరి సగర పుత్రులకు మోక్షం లభించింది. భగీరథుని ప్రయత్నాన్ని "భగీరథ ప్రయత్నం" అనే పదబంధంతో సూచిస్తారు. చాలా కష్టమైన మరియు పట్టుదలతో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఉచితంగా విద్య వైద్యం అందాలనే కఠోర పోరాటాలు చేస్తున్నారు. వారి పోరాటానికి మనమంతా అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల ఉపాధ్యక్షులు కురుమూర్తి యాదవ్, గుంటి రవి సాగర్, ప్రధాన కార్యదర్శి ఆస్కాని రమేష్, సుమన్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

## శ్రీ విజయ నర్సింగ్ హోమ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





కొత్తగూడెం ఆర్ సి మే 4 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్లో,డాక్టర్ విజయలక్ష్మి,డాక్టర్ డి.శంకర్ రావు, ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన,శ్రీ విజయ నర్సింగ్ హోమ్, ను,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని డాక్టర్లతో పాటు ఆయన తండ్రి,దేవరకట్ల శేషగిరి,కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు డాక్టర్లతోపాటు కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, పాల్వంచ మాజీ జడ్పీటిసి లు ఎర్రంశెట్టి ముత్తయ్య, బరపాటి వాసుదేవరావు, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, మేడిద సంతోష్ గౌడ్, పులి సత్యనారాయణ, ఉండేటి శాంతి వర్ధన్,ధర్మసోత్ ఉపేందర్,సకినాల రాము, రేగళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు,

# రైతుల ఉసురు పోసుకుంటున్న ప్రభుత్వం

**- రైతు బీమా ప్రీమియం చెల్లించని ప్రభుత్వం - రాష్ట్రంలో మూడు నెలలుగా అందని రైతు బీమా - దిక్కు తోచని స్థితిలో చనిపోయిన రైతు కుటుంబాలు - ఎక్స్ వేదికగా హరీశ్ రావు మండిపాటు**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 04 (తెలంగాణ పత్రిక): ఏ కారణంతో అయినా, రైతు మరణిస్తే ఆ రైతు కుటుంబాన్ని ఆదుకునే ఉద్దేశ్యంతో బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేయడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఎక్స్ వేదికగా మండిపడ్డారు. ఫిబ్రవరి నెలలో చెల్లించాల్సిన రూ.775 కోట్ల రైతు బీమా ప్రీమియాన్ని మూడు నెలలుగా ప్రభుత్వం చెల్లించకపోవడం శోచనీయమన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, రైతు కుటుంబాలకు శాపంగా మారుతున్నదని ఆరోపించారు. రాష్ట్రంలో రైతు బీమా పథకం కొనసాగుతున్నదా? లేదా అటకెక్కించారా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టారు, యాసంగి పైసలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు..మార్చి 31 లోగా మొత్తం చెల్లిస్తామని చెప్పి మాట తప్పారని ఫైర్ అయ్యారు. మొత్తం మీద రైతు బంధు పథకాన్ని ప్రశ్నార్థకం చేసారని ఆరోపించారు. రుణమాఫీ హామీ విషయంలో బీ ఆర్ ఎస్ వెంట పడితే దేవుళ్ల మీద ఓట్లు వేయించుకుని మాట తప్పారని, సగం మందికి కూడా రుణమాఫీ చేయకుండా రైతుల ఉసురు పోసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు కుటుంబాలకు ధీమా ఇచ్చే రైతు బీమా పథకాన్ని లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఇంతకంటే అమానుషం ఏముంటుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా రైతు వ్యతిరేక ప్రభుత్వమేనన్నారు. పాలన గాలికి వదిలేసి గాలి మోటార్లలో చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి, మంత్రులకు రైతు కుటుంబాల కన్నీళ్లు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.వివిధ కారణాలతో గడిచిన మూడు నెలల్లో సుమారు వందకు పైగా రైతులు చనిపోయినట్లు తెలుస్తోందని తెలిపారు ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడంతో ఆయా కుటుంబాలకు రైతు బీమా సాయం అందకుండా పోయిందని ఆవేదన వెలిబుచ్చారు. ఒకవైపు కుటుంబ పెద్దను కోల్పోయి, మరోవైపు రైతు బీమా అందక తీవ్ర మానసిక వేదనను అనుభ విస్తున్నాయని బాధను వ్యక్తం చేశారు. చనిపోయిన రైతు కుటుంబాలకు ప్రభుత్వమే రూ.5లక్షలు చెల్లించి, ఎల్ఐసీకి పెండింగ్ లో ఉన్న ప్రీమియం తక్షణమే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పక్షాన డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి పాలన దేశానికి ఆదర్శం



కామారెడ్డి ,మే 4 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన దేశానికే ఆదర్శమని కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. దోమకొండ లో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్. మాజీ ఎంపీటీసీ సభ్యుడు నల్లపు శ్రీనివాస్. పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు. లు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పరి పాలనను కేంద్ర ప్రభుత్వం సైతం ఆదర్శంగా తీసుకుంటుందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టనున్న కుల గణన తొందరలో గా పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుల గణన పూర్తి చేయడం జరిగిందన్నారు. భారత్ చోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ సూచన మేరకు కుల గణన చేపట్టడం జరిగిందని వివరించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగనున చేపడతామని రాహుల్ గాంధీ లోకసభలో ప్రకటించిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు. ఆయన వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకున్న ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా కుల గణన చేపడుద్దామని ప్రకటించడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్ర నాయకుల ఒత్తిడి వలన దేశవ్యాప్తంగా కుల గణన కొనసాగుతుందని వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని తెలిపారు. తొందర్లోనే కుల గణన పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. వివేకల సమావేశంలో కోఆప్షన్ సభ్యుడు శమీ. కాంగ్రెస్ నాయకులు మల్లేష్ యాదవ్. బాలరాజ్. తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో భగీరథ మహర్షి జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 04భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఈ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం జరిగాయి. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు జ్యోతి ప్రజ్వలన చేసి,భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఆనాడు భగీరథుడు ఘోర తపస్సు ద్వారా అవిశ్రాంతంగా కృషి చేసి ఆకాశ గంగను ఆకాశం నుండి భూవి పైకి తెచ్చాడని పురాణ ఇతిహాసాలలో పేర్కొనబడిందని అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేడుకలలో వివిధ శాఖల అధికారులు,ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కవి సమ్మేళనానికి ఆహ్వానం...



నంగునూరు, మే 04(తెలంగాణ పత్రిక):ంతర్జాతీయ కవి సమ్మేళనానికి సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన ఇద్దరు కవులకు ఆహ్వానం అందింది. రచయిత, కవి దేవులపల్లి రమేశ్, ప్రముఖ కవి, సరస్వతీ సంసేవక బిరుదాంకితుడు వేముల శ్రీ వేమన శ్రీ చరణ్ సాయి దాస్ లు ఈ ఆహ్వానాన్ని అందుకున్నారు. హైదరాబాద్ లోఈ నెల 8వ తేదీన చిక్కడపల్లిలో త్యాగరాయ గాన సభలో జరిగే తెలుగు భాషకు పట్టాభిషేకం, తెలుగు భాషా చైతన్య సమితి 12వ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించే అంతర్జాతీయ కవి సమ్మేళనంలో వీరు పాల్గొంటారు. తెలుగు భాష అంతర్జాతీయ సదస్సులో పాల్గొనాల్సిందిగా వీరికి తెలుగు భాషా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పి.బడేసాబ్, సమన్వయకర్త డాక్టర్ వి. జయప్రకాష్, కవి సమ్మేళనం నిర్వాహకులు డా.రాధా కుసుమ ఆహ్వానం పంపారు. అంతర్జాతీయ స్థాయిలో అవకాశం రావడం చాలా సంతోషకరమని, తెలుగు భాష గొప్పతనం, గురించి కవితా గానం చేస్తున్నట్లు దేవులపల్లి రమేశ్ పేర్కొన్నారు. తెలుగు భాష అభివృద్ధి కొరకు కృషి చేస్తానని చెప్పారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి తెలుగు వ్యక్తిపై ఉందన్నారు. ఇప్పటి వరకు దాదాపు 20,000 పద్యాలను అనేక ప్రక్రియల్లో రాసిన నంగునూరుకు చెందిన ప్రముఖ కవి, సరస్వతీ సంసేవక బిరుదాంకితుడు వేముల శ్రీ వేమన శ్రీ చరణ్ సాయిదాసు ఈ అంతర్జాతీయ కవి సమ్మేళనంలో పాల్గొని ని తెలుగు భాషా గొప్పతనంపై కవిత గానం చేయనున్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



కుకునూరుపల్లి, మే 04,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం బొబ్బాయిపల్లి గ్రామంలో ఆదివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పర్యటించారు. గ్రామంలో లో ఓల్టేజ్ సమస్య అధికంగా ఉందని గతంలో ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా విద్యుత్ అధికారులతో మాట్లాడి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించారు. అనంతరం గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐలం శివ, ఇండ్ల కనకయ్య, రెడ్డమైన రవీందర్, కోల ఉపేందర్, తూం మహేందర్, సంతోష్ రెడ్డి, నర్సింహా చారి, కొప్పునూరి వీరేషం, మిట్టపల్లి ఋషి, కందూరి ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రెడ్డమైన రవీందర్, శివలింగు సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ఆర్టీసీ డిపో జేఏసీ చైర్మన్ గా సుధాకర్ రెడ్డి

హుస్నాబాద్ ప్రతినిధి మే 4 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ డిపో కార్మికులు ఆదివారం రోజున ఆర్టీసీ డిపో ఆవరణలో కార్మికులందరూ నూతన జాయింట్ యాక్షన్ కమిటీ జాక్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది కరీంనగర్ రీజియన్ ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించిన అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది ఈ కార్యవర్గంలో ఆర్టీసీ హుస్నాబాద్ డిపో జేఏసీ చైర్మన్ గా ఆర్. సుధాకర్ రెడ్డి, అడ్వైజర్ గా ఎం. పరమేశ్వర్, వైస్ చైర్మన్ గా జి .మల్లేశం ,కన్వీనర్ గా ఎస్ ఆర్ కృష్ణ, వి.ఆర్.ఎమ్ రెడ్డి, కో కన్వీనర్లుగా జి. శ్రీనివాస్, కే. శ్రీనివాస్, ఎ .ఎమ్.రెడ్డి, ఎం.అర్ రెడ్డి , ఎస్ కె కుమార్, బి. రాజయ్యాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంపీ రెడ్డి తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జాక్ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల సాధనకై దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.